

RNI NO. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్

తెలుగు దినపత్రిక

17వ వసంతంలోకి దిగ్విజయంగా..



**అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను...**
తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణ పత్రిక"కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : 9177006871 - 8919586239



కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 275 | ఎడిటర్ : బి. వెంకటేశం | మంగళవారం, జనవరి, 7, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-


## భారత్‌లో మూడు హెచ్ఎంపీవీ వైరస్ కేసులు

### భయపడాల్సిన పనిలేదన్న కేంద్ర ఆరోగ్యశాఖ...



(తెలంగాణ పత్రిక బ్యూరో) నవంబర్06: భారత్‌లో మూడు హ్యూమన్ మెటాన్యూమో వైరస్ (హెచ్ఎంపీవీ) కేసులు వెలుగు చూశాయి. కర్ణాటకలో సాధారణ పరీక్షల సమయంలో ఐసీఎంఆర్ రెండు హెచ్ఎంపీవీ కేసులను గుర్తించిందని ఎక్స్ వేదికగా కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది.గుజరాత్‌లో రెండు నెలల చిన్నారిలో ఈ వైరస్ లక్షణాలు కనబడినట్లు ఆ రాష్ట్ర ఆరోగ్య మంత్రి రుషికేశ్ పటేల్ తెలిపారు. రాజస్తాన్‌లోని డెంగర్‌పూర్ నుంచి సర్వార్‌కు వచ్చిన చిన్నారి ఈ వైరస్ బారిన పడినట్లు ఆయన వెల్ల డించారు. కర్ణాటకలో నమోదైన రెండు కేసుల్లోనూ పిల్లల్లోనే ఈ వైరస్ కనబడినట్లు కేంద్ర ఆరోగ్య శాఖ తెలిపింది. మూడు నెలల చిన్నారిలో వైరస్ లక్షణాలు కనిపించాయని, చికిత్స తర్వాత కోలుకున్న చిన్నారి ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయినట్లు పేర్కొంది.8 నెలల వయస్సున్న మరో చిన్నారిలోనూ హెచ్ఎంపీవీ వైరస్‌ను గుర్తించారు. బెంగళూరులోని ఒక ఆసుపత్రి లో ఆ చిన్నారి చికిత్స పొందుతున్నారు. చిన్నారి ఆరోగ్యం నిలకడగా ఉందని, వైద్యులు పర్యవేక్షిస్తున్నారని వెల్లడించింది.



## కనెక్టివిటీకి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాం: మోడీ

- చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని మోడీ
- ప్రారంభోత్సవ కార్యక్రమంలో వర్చువల్‌గా పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి
- కనెక్టివిటీకి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామన్న ప్రధాని మోడీ
- ఈ టెర్మినల్ ద్వారా సికింద్రాబాద్, కాచిగూడ స్టేషన్లపై ఒత్తిడి తగ్గుతుందన్న ప్రధాని

హైదరాబాద్, జనవరి,06, తెలంగాణ పత్రిక : ప్రధాని నరేంద్రమోదీ హైదరాబాద్‌లోని చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కూడా వర్చువల్‌గా పాల్గొన్నారు. కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. రూ.413 కోట్లతో అత్యాధునిక సాంకేతికత, సౌకర్యాలతో నిర్మించిన ఈ టెర్మినల్‌ను గత ఏడాది డిసెంబర్ 28న ప్రారంభించాల్సి ఉంది. కానీ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి కారణంగా వాయిదా పడింది.

టెర్మినల్ ప్రారంభోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ... కనెక్టివిటీకి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. మెట్రో నెట్ వర్క్ వెయ్యి కిలోమీటర్లకు పైగా విస్తరించినట్లు చెప్పారు. తెలంగాణ, జమ్ము కశ్మీర్, ఒడిశాలలో కొత్త కనెక్టివిటీకి ఏర్పాట్లు జరిగాయన్నారు. చర్లపల్లి టెర్మినల్ ద్వారా సికింద్రాబాద్, కాచిగూడ స్టేషన్లపై ఒత్తిడి తగ్గుతుందన్నారు. దేశవ్యాప్తంగా హైస్పీడ్ రైళ్ల కోసం డిమాండ్ పెరుగుతోందని తెలిపారు. వందేభారత్, అమృత్ భారత్, నమో భారత్ రైళ్లను అందుబాటులోకి తెచ్చినట్లు చెప్పారు. దశాబ్ద కాలంలో రైల్వే కొత్త రూపు సంతరించుకుందన్నారు. రైల్వేల ఆధునికీకరణ దేశం



ముఖచిత్రాన్ని మార్చిందని వ్యాఖ్యా నించారు. ఒక్కో అడుగు వేసుకుంటూ దేశంలో కొత్త పుంతలు తొక్కిస్తున్నామన్నారు. రైల్వే రంగంలో మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. ఆధునికీకరణతో పాటు ప్రయాణికులకు సౌకర్యాలు మెరుగు పరుస్తున్నామన్నారు. దేశంలోని అన్ని ప్రాంతాలకు కనెక్టివిటీ పెంచేలా కృషి చేస్తున్నట్లు చెప్పారు. వందే భారత్ రైళ్లలో స్లీపర్ వంటి సౌకర్యాలు కల్పించనున్నట్లు చెప్పారు.





## తెలంగాణలో కొత్త ఓటరు జాబితా


- సవరించిన ఓటరు జాబితాను విడుదల చేసిన ఎన్నికల సంఘం
- మొత్తం 3,35,27,925 మంది ఓటర్లు
- 1,66,41,489 మంది పురుష... 1,68,67,735 మంది మహిళా ఓటర్లు
- శేరిలింగంపల్లిలో అత్యధికంగా 7,65,982 మంది ఓటర్లు

న్యూఢిల్లీ,జనవరి,06: తెలంగాణలో సవరించిన ఓటరు జాబితాను రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. రాష్ట్రంలో మొత్తం 3,35,27,925 మంది ఓటర్లు ఉన్నారు. 1,66,41,489 మంది పురుష ఓటర్లు...1,68,67,735 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. ఈ జాబితా ప్రకారం 2,829 మందిథర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారు. ఇందులో18 నుంచి19 సంవత్సరాల వయస్సు ఉన్న ఓటర్లు 5,45,026 మంది.. 85 సంవత్సరాల పైబడిన వారు 2,22,091 మందిఉన్నారు. ఎన్నారై ఓటర్లు 3,591.. ప్రత్యేక ప్రతిభావంతులు 5,26,993 మంది ఉన్నారు. ఇక శేరిలింగంపల్లిలో అత్యధికంగా7,65,982 మంది ఓటర్లుఉండగా,భద్రాచలంలో 1,54,134 మంది ఓటర్లు ఉన్నారు.

## ఎన్నికల వరకే రాజకీయాలు చేస్తాం

### ఆ తర్వాత అభివృద్ధిపైనే దృష్టి..





ఆరాంఘర్-జూపార్కు ఫ్లైఓవర్ ప్రారంభోత్సవంలో సీయం రేవంత్

హైదరాబాద్,జనవరి,06,తెలంగాణపత్రిక : ఎన్నికల వరకే రాజకీయాలు చేస్తామని.. ఆ తర్వాత రాష్ట్ర అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం దాదాపు రూ. 800 కోట్లతో నిర్మించిన ఆరాంఘర్-జూపార్క్ మధ్య 4.08 కిలోమీటర్ల ఫ్లైఓవర్‌ను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం పాల్గొని ప్రసంగించారు. వారి తండ్రి బాటలోనే ఒవైసీ సోదరులు కూడా నగర అభివృద్ధికి కృషి చేస్తున్నారని అభినందించారు. ఎంఐఎంతో కలిసి నగర అభివృద్ధి కోసం పనిచేస్తున్నామని తెలిపారు. పాతబస్తీలో మెట్రో విస్తరించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.త్వరలోనే ఎంఐఎం ఎమ్మెల్యేలతో సమావేశమై నగర అభివృద్ధిపై చర్చించబోతున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌లో మెట్రో విస్తరణకు సహకరించాలని ఇప్పటికే ప్రధాని మోడని కోరినట్లు గుర్తిచేశారు. ఇందుకు సంబంధించిన అనుమతులు కూడా త్వరగా ఇవ్వాలని విజప్తి చేసినట్లు తెలిపారు. రీజినల్ రింగ్ రోడ్ పూర్తయితే తెలంగాణ రూపురేఖలు మారతాయని కీలక ప్రకటన చేశారు.

మందు పాతర పేల్చిన మావోయిస్టులు...

## 9 మంది జవాన్లు మృతి

### చత్తీస్ ఘడ్ లో మావోయిస్టుల ఘాతుకం

### జవాన్లు ప్రయాణిస్తున్న వాహనాన్ని పేల్చివేసిన మావోలు

### ప్రాణాలు కోల్పోయిన 10 మంది జవాన్లు

బీజాపూర్,జనవరి,06 : గత కొన్ని నెలలుగా భద్రతాబలగాల చేతిలో ఎదురుదెబ్బలు తింటున్న మావోయిస్టులు రెచ్చిపోయారు. ఛత్తీస్ గఢ్ లోని బీజాపూర్ జిల్లాలోఘాతుకానికి పాల్పడ్డారు. సుకుమా జిల్లాలోని అటవీ ప్రాంతంలో భద్రతాదళాలు ప్రయాణిస్తున్న వాహనాన్ని మందుపాతరతో పేల్చేశారు. ఈ ఘటనలో 9 మంది జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. పేలుడు సంభవించిన సమయంలో వాహనంలో 15 మంది జవాన్లు ఉన్నారు.



## విచారణకు హాజరుకాకుండానే..

### ఏసీబీ కార్యాలయం వద్ద నుంచి వెళ్లిపోయిన కేటీఆర్

- ఏసీబీ కార్యాలయంలోకి కేటీఆర్ లీగల్ టీమ్‌ను అనుమతించని పోలీసులు
- 40 నిమిషాల పాటు పోలీసులకు, కేటీఆర్‌కు వాగ్వాదం
- రాజమౌళి కంటే పోలీసులు మంచి కథలను రాస్తున్నారన్న కేటీఆర్
- ఏఎస్పీకి రాతపూర్వకంగా స్టేట్మెంట్ ఇచ్చాం : కేటీఆర్
- ఏసీబీ కార్యాలయం నుంచి తెలంగాణ భవన్ కు చేరుకున్న వైనం...



హైదరాబాద్,జనవరి,06,తెలంగాణ పత్రిక : ఏసీబీ కార్యాలయం వద్ద హైడ్రామా చోటుచేసుకుంది. ఫార్ములా ఈ-రేస్ కేసులో విచారణకుగాను ఏసీబీ కార్యాలయానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వచ్చారు. తనతో పాటు లీగల్ టీమ్‌ను కూడా తీసుకొచ్చారు. అయితే కేటీఆర్ ను మాత్రమే కార్యాలయంలోకి అనుమతిస్తామని... లీగట్ టీమ్ ను అనుమతించబోమని కేటీఆర్‌కు పోలీసులు స్పష్టం చేశారు. పోలీసులపై తనకు నమ్మకం లేదని... అందుకే లాయర్లను తనతో పాటు తీసుకెళ్తానని కేటీఆర్ చెప్పారు. అయినా పోలీసులు ఆయన లీగల్ టీమ్ ను అనుమతించేందుకు అంగీకరించలేదు. లాయర్లను అనుమతించాలని కోర్టు ఉత్తర్వుల్లో లేదని కేటీఆర్ కు పోలీసులు చెప్పారు. లాయర్లను అనుమతించకూడదనే నిబంధన ఎక్కడుందో చూపించాలని కేటీఆర్ అన్నారు. ఈ క్రమంలో పోలీసులకు, కేటీఆర్ టీమ్ కు వాగ్వాదం నడిచింది. ఈ క్రమంలో దాదాపు 40 నిమిషాల తర్వాత కేటీఆర్ ఏసీబీ కార్యాలయంలోకి వెళ్లకుండా... అక్కడి నుంచి వెళ్లిపోయారు.ఏఎస్పీకి తన స్టేట్మెంట్‌ను రాతపూర్వకంగా ఇచ్చానని కేటీఆర్ తెలిపారు.ఏసీబీ ఆఫీసులో ఇవ్వాల్సిన స్టేట్మెంట్ ను రోడ్డుపై ఇచ్చానని చెప్పారు. సినీ దర్శకుడు రాజమౌళి కంటే పోలీసులు మంచి కథలను రాస్తున్నారని ఎద్దేవా చేశారు.

అక్కడి నుంచి బయల్దేరిన కేటీఆర్ నేరుగా పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్ కు చేరుకున్నారు. కాసేపట్లో ఆయన మీడియాతో మాట్లాడే అవకాశంఉంది.మరోవైపు, కేటీఆర్ విచారణకు హాజరు కాకుండా వెళ్లిపోవడంతో... విచారణకు కేటీఆర్ గైర్హాజరు అయినట్టుగా పోలీసులు పరిగణిస్తారా? అనే సందేహం సర్వత్ర నెలకొంది.

## షేక్ హసీనాపై మరోసారి వారెంట్ జారీ

### షేక్ హసీనాతో పాటు 12 మంది పేర్లను చేర్చిన ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్ ఆఫ్ బంగ్లాదేశ్

### కోర్టు ఎదుట హాజరు కావడానికి ఫిబ్రవరి 12 వరకు గడువు

### గత అక్టోబర్‌లో మొదటిసారి నోటీసులు జారీ చేసిన కోర్టు



న్యూఢిల్లీ, జనవరి, 06 : బంగ్లాదేశ్‌లో పలువురి అదృశ్యం,హత్యలకు సంబంధించి ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనాపై బంగ్లాదేశ్‌కుకోర్టు ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్ (ఐసీటీ) మరో వారెంట్‌జారీ చేసింది. ఇందులో షేక్ హసీనాతో పాటు మరో పన్నెండు మంది పేర్లను చేర్చింది. కోర్టు ఎదుట హాజరు కావడానికి వారికి ఫిబ్రవరి 12వ తేదీ వరకు గడువు ఇచ్చింది. షేక్ హసీనా రక్షణ సలహాదారు, మేజర్ జనరల్ (రిటైర్డ్)తారిక్ అహ్మద్ సిద్దిఖీ, మాజీ ఐజీ బెనజీ ర్ అహ్మద్, మాజీ నేషనల్ టెలి కమ్యూనికేషన్స్ మానిటరింగ్ సెంటర్ డీజీ జియావుల్ అహ్సాన్ తదితరులు ఉన్నారు. షేక్ హసీనా బంగ్లాదేశ్ నుంచి పారిపోయి వచ్చిన తర్వాత ఆమెకు వారెంట్ జారీ కావడం ఇది రెండోసారి.

## హెచ్ఎంపివి వైరస్ అంటే ఏమిటి..?

(తెలంగాణ పత్రిక బ్యూరో) జనవరి 06: చైనాలో ఆందోళనకు కారణమైన హ్యూమన్ మెటాప్‌న్యూమోవైరస్ లేదా హెచ్ ఎంపివి కొత్తది కాదు. యుఎస్ సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ ప్రకారం 2001లో ఇది మొదటిసారిగా కనుగొన్నారు. అయితే, కొన్ని సెరోలాజిక్ ఆధారాలు 1958నుంచి ఈవైరస్ విస్తృతంగా వ్యాపించిందని నిపుణులు తెలిపారు.

**ఇది కరోనా వైరస్ కంటే భిన్నంగా ఉందా?**

కరోనావైరస్ లేదా కోవిడ్-19 ఒక అంటు వ్యాధి. ఇది ఎస్ఏఆర్ ఎస్-కోవి-2 వైరస్ వల్ల వస్తుంది. హెచ్ఎంపివి వైరస్, కరోనా వైరస్ కొన్ని మార్గాల్లో సారూప్యతలను కలిగి ఉన్నాయి.



ఈ వైరస్‌లు అన్ని వయసుల వారిలో శ్వాసకోశ వ్యాధులకు కారణమవుతుంటాయి. చిన్నపిల్లలు, వృద్ధులు, బలహీనమైన రోగనిరోధక వ్యవస్థ కలిగిన వ్యక్తులు ఎక్కువగా ప్రమాదంలో ఉంటారు. ప్రస్తుతం,హెచ్ఎంపి వివైరస్ వ్యాప్తిని నిరోధించడానికి టీకా లేదు. ప్రస్తుతం భారతదేశంలో ఎలాంటిఆం దోళన చెందాల్సిన అవసరం లేదనికేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది.

## ప్రశాంత్ కిశోర్ నిరాహారదీక్ష భగ్నం

- బీహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షల్లో అవకతవకలు జరిగినట్టు ఆరోపణలు
- పరీక్షలు మళ్లీ నిర్వహించాలంటూ.. ప్రశాంత్ కిశోర్ నిరాహారదీక్ష - తెల్లవారు జామున దీక్షను భగ్నం చేసిన పోలీసులు

న్యూఢిల్లీ, జనవరి, 06 : ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త, జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్ నిరాహారదీక్షను పోలీసులు భగ్నం చేశారు. ఈ తెల్లవారుజామున ఆయనను అదుపులోకి తీసుకుని ఆసుపత్రికి తరలించారు. కాసేపట్లో ఆయనను కోర్టు ముందు హాజరుపరచనున్నారు. బీహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రిలిమినరీ పరీక్షల్లో అవకతవకలు జరగాయనే ఆరోపణలు వెల్లువెత్తాయి.



## కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటుకి ఎనలేని కృషిచేసిన ఎమ్మెల్యే కూనంనేని చిత్రపటానికిపాలాభిషేకం చేసిన రామవరం "మాదిగ సంక్షేమ సంఘం"



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జనవరి 6 (తెలంగాణ పత్రిక):కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం మున్సిపాలిటీ ,పాల్వంచ మున్సిపాలిటీ, సుజాతనగర్ మండలంలోని ఏడు పంచాయతీల ను కలిపి కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ గా ఏర్పాటుకు ఎనలేని కృషి చేసిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని రామవరం మాదిగ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కొయ్యడ వెంకన్న, జిల్లా కార్యదర్శి సామర్ల సమ్మయ్య, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి బరిగల భూపేష్, జిల్లా నాయకులు మాతంగి లింగయ్య, కొత్తూరు మదనయ్య, ఇండిగపల్లి శంకర్, ఇల్లందుల పోచయ్య, పెరిక కిరణ్, ఎస్ నరసింహారావు, మాటేటి అంజయ్య,మద్దికుంట గణేష్, ఎస్ సారయ్య, నమిల్ల మధు,ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం వలిగొండ మాజీ జెడ్పీటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి నివాసంలో



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం జనవరి 6.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని, మండలంమాజీ జడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి. స్వగ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా ఒగ్గు వారిచే ఘనంగా నిర్వహించినారు,ఈ కళ్యాణోత్సవంలో మండల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,జిల్లా నాయకులు, పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించినారు,ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు శరత్ పవన్ రెడ్డి నిఖిత నివేద రెడ్డి మరియు మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి పట్టణ అధ్యక్షులు కనుకల కిష్టయ్య మార్కెట్ చైర్మన్ భీమ్లా నాయక్.నాయకులు పలుసం సతీష్ గౌడ్, సోలిపురం సంజీవరెడ్డి,రామిరెడ్డి ఆరోగ్యం,బత్తినిలింగయ్య, పులిపలుపుల రాములు గౌడ్, గరిసె రవి తుమ్మల శ్రీనివాస్,తుమ్మల సంతోష్ బాలరాజునరసింహ, చలిగాంజీ బిక్షపతి చిల్లర స్వామి పాల్గొన్నారు.

## తుంగతుర్తి పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన డిఎస్పీ రవి కుమార్



తుంగతుర్తి నియోజకవర్గం: ప్రతినిధి తెలంగాణ పత్రిక జనవరి 6.తుంగతుర్తి పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన డిఎస్పి రవికుమార్.తుంగతుర్తి మండల పరిధిలోని పోలీస్ స్టేషన్ నూతన పోలీస్ పెరేడ్ చూసి అభినందనలు తెలిపారు. సీఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో తుంగతుర్తి పోలీస్ స్టేషన్ సందర్శించి అన్ని కేసులను తనిఖీ చేశారు అదే విధంగా సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని వారికి సలహాలు సూచనలు ఇచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా మీరు నీ సర్కిల్ పరిధిలోని కేసులను ఎప్పటికప్పుడు పరిశీలించి కోర్టుకు పంపియాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి పట్టణ ఎస్సై. రుద్ర క్రాంతి కుమార్ పలువురు కానిస్టేబుల్ పాల్గొన్నారు.

## హసన్ పర్తి మండల ప్రజలకు పోలీసుల సూచన



హన్మకొండ జిల్లా ప్రతినిధి : జనవరి 6(తెలంగాణ పత్రిక)హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండల ప్రజలకు హసన్ పర్తి పోలీసులు సూచనలు చేశారు. పక్షులకు వాహన దారులకు మరియు రోడ్డుపై వెళుతున్న ప్రజలకు హాని కలిగించే ప్రభుత్వ నిషేధిత చైనా మాంజాను ఎవరైనా పతంగులు ఎగుర వేయుటకు వినియోగించిన లేదా అట్టి చైనా మాంజాను అమ్మిన అమ్మకపు దారులపై చట్టరీత్యా కఠినమైన చర్యలు తీసుకొనబడును.అట్టి అమ్మకపు దారులు లేదా వినియోగదారుల సమాచారం ఎవరికైనా తెలిసిన పోలీసు వారికి డయల్ 100 ద్వారా లేదా హసన్పర్తి పోలీస్ స్టేషన్ కి 8712685015 87126 85124 ఫోన్ ద్వారా సమాచారం అందించాలని హసన్ పర్తి సి ఐ వి. చేరాలు తెలిపారు.

# సివిల్ సప్లై,జిసిసి హమాలీ కార్మికుల సమ్మె దౌర్జన్యంగా నిర్మూలించడం కాదుపెంచిన హమాలీ చార్జీల జీవో విడుదల చేసి విరమింప చేయండి. ఏఐటీయూసి.

ఏటూరునాగారం జనవరి06 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో: సివిల్ సప్లై, జిసిసి హమాలీ కార్మికులకు పెంచిన హమాలీ చార్జీల జీవో విడుదల చేయాలని నేటికీ ఆరు రోజులు గా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల స్టాక్ పాయింట్ల వద్ద సమ్మెలో నిరవధిక నిరాహార ధీక్షలు చేస్తున్న , వారు ఈరోజు కలెక్టర్ కార్యాలయల వద్ద ధర్నా నిర్వహించి కలెక్టర్ కి వినతి పత్రాలు అందించే కార్యక్రమం లో బాగంగా ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి వినతిపత్రం అందచేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐటియుసి ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ గారు మాట్లాడుతూ సమ్మె విషయంలో ప్రభుత్వం కానీ జిల్లా అధికారులు కానీ పుట్టించు కోక పోవడం చాలా అన్యాయం అన్నారు రెండు సంవత్సరాలకు ఒకసారి పెంచవలసిన ఎగుమతి దిగుమతి చార్జీలను పెంచకుండా పోరాటాలు చేసాక01 -01-2024, నాడు గతంలో ఉన్న రూ,, 26/-, కు గాను 29/-,గా పెంచారు కానీ జీవో విడుదల చేయలేదు కనుక జీవో ను వెంటనే విడుదల చేయాలని నాటినుండి వారియర్స్ తో సహ హమాలీ చార్జీలు చెల్లించాలని డిమాండ్ చేశారు బోనస్,కుట్టుకూల్లు పెంచాలని మహిలా కార్మికులకు రూ 10 వేల కు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు సమస్యలు అన్నీ పరిష్కారం అయ్యే వరకు సమ్మె కొనసాగిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు తెలంగాణ రాష్ట్ర రైతు




సంఘం జిల్లా కన్వీనర్ యండి అంజథ్ పాష, సిపిఐ ములుగు మండల కార్యదర్శి ముత్యాల రాజు, ఇంజం కొమురయ్య, తెలంగాణ సివిల్ సప్లై జిసిసి హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కేతపాక సుమన్, ప్రధాన కార్యదర్శి ధానం భిక్షపతి, ఉపాధ్యక్షులు పోదెం రమేష్ హమాలీ కార్మికులు రొంటాల రమేష్,మొలుగూరి రాంబాబు, లెంకలపెల్లి రాజు,ఇనుముల భిక్షపతి, ఇనుముల రఘుపతి,యాటల పైడి,వెల్దండి కొమురయ్య,మాటేటి కుమార్, గాడిచర్ల బాబు,పాశికంటి శ్రీధర్,బొద్దుల రాజు,పడాల రామక్రిష్ణ,కుర్సం రాంబాబు, పసుపులేటి గిరిబాబు,కుర్సం వెంకటేశ్వర్లు,పోలం రవి,గగ్గూరు నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

## నిబంధనలు అతిక్రమించి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు.



ఏటూరునాగారం జనవరి06 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో: రోడ్డు భద్రత నియమాలు పాటించాలి. ఎవరూ కూడా నిబంధనలు అతిక్రమించి అతివేగంగా ప్రమాదకరమైన డ్రైవింగ్ చేస్తూ మద్యం సేవించి రాంగ్ రూట్లో వెళ్లి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని ఏటూరు నాగారం ఎస్సై తాజుద్దీన్ అన్నారు.ములుగు జిల్లా ఎస్పీ శబరీష్. ఏటూరు నాగారం ఎస్పీ శివం ఉపాధ్యాయ. ఆదేశాల మేరకు. సీఐ అనుముల శ్రీనివాస్ సూచనల మేరకు సోమవారం ఏటూరు నాగారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఆటో డ్రైవర్లు. టాటా ఏసీ డ్రైవర్లు. డీసీఎం డ్రైవర్లు. ట్రాక్టర్ డ్రైవర్లకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై తాజు ద్దీన్ మాట్లాడుతూ. రోడ్డు భద్రత నియమ నిబంధనలు పాటించకుండా మాదకద్రవ్యాలకు మద్యం కు బానిసై ప్రమాదకరంగా అతివేగంగా రాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదంలో చాలామంది మృత్యువాత పడుతు న్నట్లు గుర్తు చేశారు. భద్రత నియమాలు పాటించకుండా రోడ్డు ప్రమాదాలకు గురి అయితే తమ కుటుంబాలు పరిస్థితి ఏ విధంగా ఉంటుందో అర్థం చేసుకోవాలని ఆలాంటి పరిస్థితులు రాకుండా ఉండాలంటే రోడ్డు భద్రత నియమాలు పాటించడం ద్విచక్ర వాహనాలు నడుపుతున్నప్పుడు ఎలిమెంట్ ధరించడం ముఖ్యమని సూచించారు. రోడ్డు నియమ నిబంధనలు పాటించకుండా ఎవరైనా వివరించినట్లయితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి ఎస్ఐ . పోలీస్ సిబ్బంది తలలు పాల్గొన్నారు.

# దరఖాస్తులు సత్వరం పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ఏటూరునాగారం(ములుగు) జనవరి06 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో: ప్రజావాణి దరఖాస్తులను ఆలస్యం చేయకుండా సత్వరం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ సి .హెచ్. మహేందర్ జి తో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. దరఖాస్తులను పెండింగ్ లో ఉంచొద్దన్నారు. ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు. జిల్లా అధికారులు తప్పనిసరిగా ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణికి హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు. ఆయా శాఖలకు సంబంధించిన పూర్తి నివేదికలతో రావాలని పేర్కొన్నారు. ప్రజావాణిలో మొత్తం 49 వినతులు వచ్చాయి.



ఈ సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తుల రవి, సిపిఓ ప్రకాష్, డిసిఎస్ఓ షా ఫైజల్ హుసేని, డి ఎం డి సి ఎస్ ఓ రాంపతి, డి సి ఓ సర్దార్ సింగ్, ఎల్డి ఎం జయ ప్రకాష్, డి డబ్ల్యూ ఓ శిరీష, ఎలక్ట్రిసిటీ డి ఈ నాగేశ్వరరావు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కు కృతజ్ఞతలు

## : మాజీ సర్పంచ్ మాదాసు చంద్రశేఖర్



తుంగతుర్తి నియోజకవర్గ : ప్రతినిధి షేక్ జానీ. తెలంగాణ పత్రిక జనవరి 6. ఎంతో చారిత్రక ప్రాముఖ్యత కలిగిన అక్కినపల్లి రెవెన్యూ క్లస్టర్ గ్రామానికి 20 సంవత్సరాల క్రితం అప్పుడు ఉన్నటువంటి ప్రభుత్వం స్థా నిక గ్రామ రైతుల మరియు చుట్టుపక్కల గ్రామాల రైతుల అభివృద్ధిని అవసరాలు దృష్టిలో ఉంచుకొని అక్కినపల్లి గ్రామంలోని సొంత భవనంతో కూడిన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాన్ని ఏర్పాటు చేయడమైనది. అనివార్య కారణాల వలన మధ్యలో ఇట్టి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాన్ని నార్కట్పల్లి మండలానికి తరలించి అక్కడ సహకార సంఘంలో విలీనం చేసినారు. తిరిగి ప్రజా ప్రభుత్వం ఏర్పడి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని అక్కినపల్లి గ్రామంలో సొంత భవనంలో పున : ప్రారంభించడానికి ఎంతో సంతోషం వ్యక్తం చేస్తూ వ్యవసాయ ప్రాథమిక సహకార పరపతి సంఘాన్ని పునః ప్రారంభానికి విశేష కృషిచేసిన జిల్లా గౌరవ మంత్రివర్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి స్థానిక గౌరవ శాసనసభ్యులు శ్రీ వేముల వీరేశం కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపునైనది. కృతజ్ఞతలు తెలిపిన వారు శ్రీ గాయం శ్యాంసుందర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు మరియు మాజీ సర్పంచ్ మాదాసు చంద్రశేఖర్ మాజీ వార్డు సభ్యులు గ్రామ ప్రముఖులు, గ్రామ రైతులు ,చుట్టుపక్కల గ్రామాల రైతులు ఉన్నారు.

# మెగా జాబ్ మేళా సద్వినియోగం చేసుకోవాలి

## పీఎస్ఆర్ గార్డెన్స్ లో ఏర్పాట్లను పరిశీలించిన ... జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



ఏటూరునాగారం(ములుగు) తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో: జిల్లా గ్రామీణాభివృద్ధి – ఈజీ ఎం ఎం హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళా నేపథ్యంలో సోమవారం పీఎస్ఆర్ గార్డెన్స్ చల్వాయిలో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పర్శిలించి, అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రసిద్ధిగాంచిన 50 ప్రత్యేకమైన డైరెక్ట్ ప్లేస్మెంట్ ఇచ్చే కంపెనీలకు, ప్రత్యేకమైన స్టాల్స్ ను ఏర్పాటు చేసి, మరియు 30 శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పించే స్టాల్స్ ను ఏర్పాటు చేస్తున్నామని తెలుపుతూ జాబ్ మేళాకు వచ్చే యువతకు ప్రత్యేకమైన ఏర్పాట్లు చేస్తూ, వచ్చిన యువతకు అన్ని సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. నేడు నిర్వహించనున్న మెగా జాబ్ మేళాకు నిరుద్యోగ యువతీ యువకులు హాజరై వివిధ కంపెనీ లలో ఉద్యోగం పొందే విధంగా, మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఏ సంపత్ రావు, డిపిఎం ఏ సతీష్ , ఏ పీఎం డి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు



తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక జనవరి 06 తంగళ్ళపల్లి మండల కేంద్రంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జలగం ప్రవీణ్ (టోని) ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి పార్టీకార్యాలయం ముందర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లును రాష్ట్రప్రజలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్రంలో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చి తెలంగాణ రాష్ట్ర ప్రజలు కు చెరగనిముద్ర వేసుకుంటున్నారని మరియు సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ రాష్ట్రాన్ని ముందంజలో తీసుకు వెళుతున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇట్టి పాలాభిషేకం కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, డైరెక్టర్లు తిరుపతిరెడ్డి, పరశురాం,కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగాల భూపతి, సుద్దాల శ్రీనివాస్, రాజేశ్వరరావు, రెడ్డి పరశురాములు, పొన్నాల లక్ష్మణ్, చుక్క శేఖర్, తంగళ్ళపల్లి మాజీ ఉపసర్పంచ్ పెద్దూరి తిరుపతి, ముక్క వాసు, మైనార్టీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమీద్, మహిళ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు లింగం రాణి, మహిళా కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటి కోసం తహసిల్దార్ కు వినతి పత్రం

### మల్లారెడ్డిపేటకు చెందిన 400 ఎకరాల ఆయకట్టు రైతులు



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 6 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన రైతులు సోమవారం రోజున తాహసిల్దార్ కు వినతిపత్రం అందించారు అనంతరం రైతులు మాట్లాడుతూ 7వ నెంబర్ కాలవ ఆయకట్టుకు ఉన్న సుమారు 400 ఎకరాలు కలదు దీనికి సరిపడా నీళ్లు మాకు ఇవ్వడం లేదని మేము ఇంకా నారు పోసుకోలేమని దున్ను కోవడానికి సరిపడా నీళ్లు కూడా లేక మేము ఎన్నిసార్లు నీళ్లు ఇవ్వమని అడిగిన ఇంతే వస్తాయి అంటున్నారు ఆ నీళ్లు మల్లరెడ్డిపేట శివారు వరకు రావడం లేదు కావున తహసిల్దార్ చొరవ తీసుకొని మాకు నీరు వచ్చేలా చూసి మా రైతులను ఆదుకోవాలని కోరుకుంటున్నాం అన్నారు ఈ వినతి పత్రం ఇచ్చేవారిలో దాదాపు 100కు పైగా రైతులు పాల్గొన్నారు

## బూరుగడ్డ ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులుగా కాస్తాల నాగరాజు



తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జి జనవరి 06 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ మండలం బూరుగడ్డ గ్రామంలోని ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని మండల అధ్యక్షులు మేరిగా మట్టపల్లి ఆధ్వర్యంలో ఎన్నిక చేయడం జరిగింది ఈ కమిటీకి ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాసు గోపి మాదిగ హుజూర్నగర్ టౌన్ ఎమ్మార్పీఎస్ నాయకులు క్రాంతి మాదిగ విచ్చేసి బూరుగడ్డ గ్రామ ఫుల్ ఫిల్ కమిటీ నీ ఎన్నుకోవడం జరిగింది గ్రామ కమిటీ అధ్యక్షులుగా కస్తాల నాగరాజు మాదిగ ఉపాధ్యక్షులు నెమ్మది మహేష్ మాదిగ ప్రధాన కార్యదర్శిగా చింత సైదులు మాదిగ కోషేధికారిగా కస్తాల వేణు మాదిగ ప్రచార కార్యదర్శి సూర్య మాదిగ చిత్రం కమిటీ వెన్నుకోవడం జరిగింది. గ్రామ శాఖ అధ్యక్షులు మాట్లాడుతూ మాదిగ జాతి కృషి కోసం నిరంతరం పనిచేస్తానని నా ఎన్నికకు సహకరించిన జిల్లా మండల గ్రామ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## సాయి కిరణ్ కుటుంబానికి కాపేడు స్వచ్ఛంద సంస్థ ఆర్థిక సహాయం



వాజేడు టతెలంగాణ పత్రిక ఊ జనవరి 6 ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలో బొల్లారం గ్రామంలో డిసెంబర్ 31 వ తారీకు కంతి సాయికిరణ్ చనిపోయిన విషయం తెలుసుకొని ఆ కుటుంబానికి కాపేడు స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ లుద్దు రాజు ఆదేశాల మేరకు కాపేడు స్వచ్ఛంద సంస్థ వాజేడు మండల కోఆర్డినేటర్ గొంది కామేష్, చేతుల మీదుగా చనిపోయిన యువకుడు సాయికిరణ్ తల్లి కి 25 కేజీల బియ్యం ఆర్థిక సహాయం చేయడం జరిగింది.స్వచ్ఛంద సంస్థ యనిమేటర్ సిహెచ్ భాస్కర్, అలాగే గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.


# సంపాదకీయం

## కాలుష్య రాజధాని

దేశ రాజధాని ఢిల్లీ నగరం కాలుష్య రాజధానిగా కూడా మారుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ఢిల్లీతో పాటు, జాతీయ రాజధాని ప్రాంతం (నేషనల్ క్యాపిటల్ రీజియన్-ఎన్.సి.ఆర్) అంతా వాయు కాలుష్యం అత్యంత ప్రమాదకర రీతిలో పెరుగుతో ంది. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ (ఏ.క్యు.ఐ) వరుసగా మూడు రోజుల పాటు 500 మార్కును దాటడం ప్రమాద తీవ్రతకు నిదర్శనం. నిపుణులు ఆరోగ్య అత్యవసర పరిస్థితిగా దీనిని అభివర్ణిస్తున్నారు. కొద్ది రోజుల నుండే దేశ రాజధానిలో విద్యాసంస్థలు మూతపడ్డాయి. జెఎన్‌యు ఆన్‌లైన్ బాట పట్టింది. అనేక ప్రైవేటు సంస్థలు ఇప్పటికే వర్క్ ఫ్రం హోం విధానాన్ని అమలు చేస్తుండగా, తాజాగా ఢిల్లీ ప్రభుత్వం సైతం 50 శాతం ఉద్యోగులను ఇంటి నుండే పని చేయాలని ఆదేశించింది. బుధవారం ఉదయం తొమ్మిది గంటల లోపే ఢిల్లీ ప్రభుత్వం ఈ ప్రకటన విడుదల చేయడం గమనార్హం. పెద్ద సంఖ్యలో ప్రజానీకం రోగాల బారిన పడటం, రోడ్లన్నీ పొగతో నిండి ఊపిరాడని పరిస్థితి నెలకొనడంతో అత్యవసర పనులుంటేనే ప్రజలు రోడ్ల మీదకు రావాలని ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. ఇళ్ల దగ్గర కూడా కిటికీలు మూసి ఉంచాలని, నాణ్యమైన ఎయిర్ ప్యూరిఫయర్లు వాడుకోవాలని సూచించింది. వీటన్నిం టిని పాటించడం ఎందరికి సాధ్యమవుతుందన్న సంగతి అటుంచితే పరిస్థితి తీవ్రతకు నిదర్శనాలుగా భావించవచ్చు. ఈ స్థాయి విపత్తును కూడా రాజకీ యం చేయడానికి ప్రయత్నిస్తుండటం, ఆప్ సర్కారుకు సహాయ నిరాకరణ చేస్తుండటం మోడీ ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనం. వర్షాలు కురిస్తే కాలు ష్యం అదుపులోకి వచ్చే అవకాశం ఉండటంతో మేఘ మథనానికి అనుమతి ఇవ్వాలని ఆప్ ప్రభుత్వం చేసిన విజ్ఞప్తికి మోడీ ప్రభుత్వం స్పందించకపోవడం దుర్మార్గం! రెండు సంవత్సరాల క్రితం ఇటువంటి పరిస్థితే నెలకొన్నప్పుడు వాయు కాలుష్యాన్ని రాజకీయ పోరుగా మార్చవద్దని సర్వోన్నత న్యాయ స్థానం సూచించింది. అయినా కేంద్ర ప్రభుత్వ వైఖరి లో మార్పు రాకపోవడం బాధాకరం. వాయు కాలు ష్యంతో ఢిల్లీ ప్రజానీకం రెండు దశాబ్దాలకు పైగా పోరాటం చేస్తున్నారు. సుప్రీంకోర్టు కూడా అనేకసార్లు జోక్యం చేసుకుంది. అత్యున్నత న్యాయస్థానం జోక్య ంతో పంజాబ్, హర్యానాతో పాటు ఢిల్లీ పరిసరాల్లో ఉన్న అనేక రాష్ట్రాల్లో పంట వ్యర్థాలను తగలబెట్టే సంఘటనలు గత రెండు సంవత్సరాల్లో కొంత మేర తగ్గినట్లు చెబుతున్నారు. అయినా కాలుష్యం తగ్గకపోగా, మరింతగా పెరుగుతోంది. దీంతో ఇతర కారణాలనూ అధికార యంత్రాంగం అన్వేషిస్తోంది. ఉదాహరణకు ఈ నెల 12వ తేది ఒక్కరోజే ఢిల్లీ నగరంలో 50 వేలకు పైగా పెళ్లిళ్లు జరిగినట్లు, ఆ సందర్భంగా పెద్ద ఎత్తున బాణాసంచాను కాల్చినట్లు అధికారులు గుర్తించారు. వ్యక్తిగత వాహనాల విని యోగం సాధ్యమైనంత మేర తగ్గించాలని, ప్రజా ర వాణా వ్యవస్థను గణనీయంగా పెంచాలన్న సుప్రీం కోర్టు ఆదేశాలు పూర్తి స్థాయిలో అమలు కాలేదు. సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ (సి.ఎస్.ఇ) అక్టోబర్‌లో చేసిన అధ్యయనం ప్రకారం ఢిల్లీ స్థానిక వాయు కాలుష్యంలో రవాణా రంగ వాటా సగానికి పైగా ఉందని తేలింది. 2021లో విడుదలైన ఒక నివేదిక ప్రకారం జాతీయ రాజధాని ప్రాంతంలో కాలుష్యానికి పరిశ్రమలు, భవన నిర్మాణ రంగం కూడా ప్రధాన కారణాలే! 30 శాతం ఢిల్లీ నగరంలో నగర పాలక సంస్థ సేవలు అందకపోవడంతో స్థానిక ప్రజలు చెత్తను ఎక్కడపడితే అక్కడ తగలబెడుతున్నా రు. ఈ పరిస్థితులే ఢిల్లీని కాలుష్య రాజధానిగా మా రుస్తున్నాయి. చికాగో విశ్వవిద్యాలయానికి చెందిన ఎనర్జీ పాలసీ ఇన్‌స్టిట్యూట్ రెండు సంవత్సరాల క్రితం రూపొందించిన నివేదికలో కాలుష్య స్థాయి ఇదే మాదిరి కొనసాగితే ఢిల్లీ ప్రజానీకం తమ జీవిత కాలంలో 11.9 సంవత్సరాలు కోల్పోతారంటూ హె చ్చరించింది. అయినా కేంద్ర ప్రభుత్వ వైఖరిలో ఎటు వంటి మార్పులు రాలేదు. సమిష్టి చర్యల ద్వారానే కాలుష్య నియంత్రణ సాధ్యమవుతుందన్న అంశాన్ని కేంద్రం గుర్తించాలి. ఢిల్లీ ప్రభుత్వం తీసుకునే చర్యల కు అవసరమైన సహాయ సహకారాలు పూర్తి స్థాయిలో అందచేయాలి. ఎక్కడికక్కడ ప్రజలను చైతన్యవంతం చేయాలి. ఈదిశలో కదలకపోతే, భవిష్యత్తులో చేయ డానికి ఏమీ మిగలని పరిస్థితి ఏర్పడుతుంది.

# రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

## మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్



కేసముద్రం ప్రతినిధి, జనవరి 6( తెలంగాణ పత్రిక):సోమవారం కేసముద్రంమండల కేంద్రంలో లాల్ బహదూర్ జాతీయ వ్యవసాయ మార్కెట్ ఎదురుగా బి ఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ నజీర్ అహ్మద్ అధ్యక్షతన నిరసన కార్యక్రమం జరిగింది. కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా సంక్షేమ పథకం పైతీసుకున్న నిర్ణయం తెలంగాణ రాష్ట్ర రైతులకు నయవంచన భావించి నిరసన కార్యక్రమం చేయడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహబూబాబాద్ మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్,హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఆరు గ్యారంటీలని అన్ని సంక్షేమ పథకాలు సక్రమంగా ప్రజలకు అందజేస్తామని నమ్మబలికి అధికారం చేపట్టారని అధికారం చేపట్టిన తరువాత కాంగ్రెస్ పార్టీ వారిచ్చిన హామీలను మరిచిపోయి తాత్సర్యం చేస్తూ ప్రజలకు నయవంచన చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ వాళ్లు ఇష్టం అనుకున్న రైతు భరోసా రూ. 15,వేల రూపాయలకు రూ.12, వేల రూపాయలే నిర్ణయించారని కళ్యాణ లక్ష్మి సంక్షేమ పథకంలో తులం బంగారం ఇస్తామని చెప్పిన వాళ్లే ఈరోజు వరకు ఎవరికి ఇవ్వలేదని దుయ్యబట్టారు. అన్ని సంక్షేమ పథకాల పెన్షన్లు పెంచుతామని చెప్పారని ఇప్పటివరకు ఏ సంక్షేమ పెన్షన్ కూడా పెంచలేదని,కౌలు రైతులకు, వ్యవసాయ కూలీలకు రూ 15, వేల రూపాయలు ఇస్తానని హామీ ఇచ్చి మోసం మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.రైతులు చనిపోతే వారికి రైతు భీమా గత ప్రభుత్వంలో ఐదు లక్షల రూపాయలు వచ్చేటి ఈ ప్రభుత్వంలో చనిపోయిన రైతులకు ఇంతవరకు ఎలాంటి భీమా వర్తింప చేయలేదని భవిష్యత్తులో ప్రజలు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారని దీనికి తగిన బుద్ధి ప్రజలే చెప్తారని అన్నారు. బి.ఆర్.ఎస్ పార్టీ తరపునుండి మహబూబాబాద్ నియోజకవర్గంలో ని ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చిన వెంట ఉండి వారి ఆపదను తీర్చడానికి వెంట ఉంటానని అన్నారు.టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కూడా ధైర్యంగా ప్రజల కోసం ప్రజలకు ఏ ఇబ్బంది వచ్చినా వారి వెంట ఉండి ధైర్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.రేపు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరూ ఐక్యత చాటి టిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులను గెలిపించుకోవాలని కోరారు, ఈ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు రైతులను ప్రజలను యువతను వెంటబెట్టుకొని వారికి ఇస్తానన్న సంక్షేమ పథకాలు ప్రభుత్వం అమలు చేసే వరకు పోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఓలం చంద్రమోహన్ పిఎసిఎస్ చైర్మన్ దికొండ వెంకన్న మండల పార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ నజీర్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి కముటం శ్రీనివాస్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు సట్ల వెంకన్న, కొమ్ము రాహుల్ మాజీ మార్కెట్ డైరెక్టర్ హరీష్ నాయక్, టౌన్ పార్టీ అధ్యక్షులు గుగులోత్ వీరు నాయక్, మండల కమిటీ అధికార ప్రతినిధి మోడం రవీందర్ గౌడ్ మండల్ నాయకులు గణపురం రమేష్ దుబ్బాక ఎంకన్న తారా సింగ్ అన్నపాక వెంకన్న ఊకంటి యాకుబ్ రెడ్డి, లింగాల పిచ్చయ్య, గుంజపడుగు కొమ్మెల్, రామ్ సింగ్, అజ్మీర రాజు, కున్సోత్ రమేష్ వెంకన్న వ్యాగియ, బుర్ర కుమారస్వామి ,సాయి కముటం స్వామి పందుల సంజీవ రామ్మూర్తి చిరగాని యాక సాయిలు గద్దం యాగమూర్తి యాకరాజ్యం సంకు శ్రీనివాస్ రెడ్డి తరాల విజయ్, రామ్ సింగ్, ధారావత్ భీమ్లా నాయక్, తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు మండల పార్టీ నాయకులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులతో సమీక్షించిన జిల్లా ఉప వైద్యాధికారి



ఏటూరునాగారం(ములుగు) జనవరి06 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో:జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆదేశానుసారము ఈరోజు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ మీటింగ్ హాల్లో, జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పర్యవేక్షకులకు జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై , సమీక్ష సమావేశాన్ని జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ .విపిన్ కుమార్ నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పర్యవేక్షకుల ఉద్దేశించి మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తల విధి నిర్వహణ, నిర్దేశించిన ప్రణాళికలు షెడ్యూల్ ప్రకారం చేసేటట్లు చూసే బాధ్యత పర్యవేక్షకుల దేనిని, ఒక వేళ లోపాలు ఉన్నట్లయితే ,వాటిపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో శిక్షణను ఇచ్చి నైపుణ్యాన్ని పెంపొందిస్తే, నైపుణ్యంతో కూడిన ఆరోగ్య సేవలు ప్రజలకు అందజేస్తారని, పర్యవేక్షకులకు తెలిపారు.అసంక్రమిక వ్యాధులు హైపర్ టెన్షన్, మధుమేహ మీనింగ్ పరీక్షలు మరియు సికిల్ సెల్ స్క్రీనింగ్ ఈ మాసం చివర్లో ,కంప్లీట్ చేయాలని పర్యవేక్షకులు సూచించారు.వ్యాధి నిరోధక టీకాలు షెడ్యూల్ ప్రకారము నియమ నిబంధనలతో పిల్లలకు వ్యాక్సినేషన్ చేయాలని, చేసిన పనిని పోర్టల్ లో నమోదు చేసేటట్లు ఆరోగ్య కార్యకర్తలను కార్యోన్ముఖులను చేయాలని పర్యవేక్షకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్. పవన్ కుమార్ ,డాక్టర్. రణధీర్ ,ఇంచార్జ్ డెమో సంపత్ ,ఏ ఎం ఓ దుర్గారావు, పూర్ణ సంపత్ రావు, డి పి హెచ్ ఎన్ శకుంతల, ఇంచార్జ్ ఎస్ ఓ స్వరూప రాణి, హెల్త్ ఎడ్యుకేటర్ అరుణ ,ఎం సి హెచ్ కోఆర్డినేటర్ సురేష్ బాబు ,డిడిఎం ప్రవీణ్ మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పర్యవేక్షకులు పాల్గొన్నారు.

# ఆత్మీయ అభినందన సభ సక్సెస్ ఫుల్

## వనమాకు పలువురు అభినందనలు



తెలంగాణ పత్రిక ఖమ్మం వైరా (జనవరి 6) వనమా విశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో నాయుడు సత్యనారాయణకి అభినందనల సభ వెల్లువ వైరా ప్రజానీకంతో నాకున్న స్నేహ సంబంధం వెలకట్టలేనిదని నా వెంటే ఉ ంటూ ఇంత ఉన్నతికి స్థాయికి తోడ్పాటు అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు అని తెలంగాణ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ పేర్కొన్నారు. వైరా మిత్రమండలి ఆధ్వర్యంలో మిత్ర మండలి అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు అధ్యక్షతన నాయుడు సత్యనారాయణకు ఆత్మీయ సన్మాన సభ కార్యక్రమం నిర్వహించారు. నాయుడు సత్యనారాయణకు వైరాలో అభినందన సభ కార్యక్రమం సందర్భంగా వైరా అయ్యప్ప స్వామి దేవాలయం వద్ద నుండి డప్పు వాయిద్యాలతో కోలాటాల నడుమ పెద్ద ఎత్తున ఆయనకు స్వాగతం పలికారు అంతేకాకుండా నాయుడు సత్యనారాయణ, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్ కు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నాయుడు,సత్యనారాయణ, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి . మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని పేర్కొన్నారు.. వైరా అయ్యప్ప స్వామి టెంపుల్ వద్ద నుండి వైరా రింగ్ రోడ్ సెంటర్ వద్దకు వరకు అక్కడి నుంచి వాసవి కన్యక పరమేశ్వరి కళ్యాణ మండపం వరకు డప్పు వాయిద్యాలు నడుమ పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో నాయుడు సత్యనారాయణ, రాందాస్ నాయక్, పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ రాష్ట్ర మార్క్ ఫెడ్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ లు వైరా ప్రజానీకానికి అభివాదం చేశారు.. పార్టీలకతీతంగా వైరా మిత్ర మండలి ఆధ్వర్యంలో వనమా విశ్వేశ్వరరావు నిర్వహించిన ఈ ఆత్మీయ సభకు పలు పార్టీల నుండి ప్రముఖులు హాజరయ్యారు . ఇంతటి కార్యక్రమాన్ని చేపట్టి విజయవంతం చేసిన వనమా విశ్వేశ్వరరావును పలువురు అభినందించారు. అనంతరం నాయుడు6 వరుణ్ కు వైరా మిత్ర మండలి ఆధ్వర్యంలో ఘనంగా శా లువా తో సత్కరించారు . ఈ కార్యక్రమంలో వైరా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకట నర్సిరెడ్డి, వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, నూకల శ్రీనివాసరావు నూకల ప్రసాద్ రావు వడిసేపల్లి చక్రవర్తి కట్ట కృష్ణార్జున రావు, ముల్లపాటి సీతారాములు, బొంతు రాంబాబు,తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి, రైతు భరోసా పై అన్ని అబద్ధాలే చెప్తున్నారు

## టిఆర్ఎస్ మండల అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి.



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం జనవరి 6 యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో. రాస్తారోక ధర్నా నిర్వహించినారు,మీడియాతో మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వము,రైతు భరోసా పై అన్ని అబద్ధాలే మాట్లాడుతుందని, గ్రామాల్లో కాంగ్రెస్ నేతలను నిలదీయాలని, టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటీఆర్ నిర్ణయం మేరకు ధర్నా నిర్వహించినామని, కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో రైతులకు రైతు భరోసా15000 రూపాయలు ఇస్తా అని మాట ఇచ్చి ఓట్లు దండుకొని గెలిచిన తర్వాత ఇప్పుడు మాట తప్పి 12000 రూపాయలు రైతు భరోసా ఇస్తా అనడం చాలా విడ్డూరంగా ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు వంగాల వెంకన్న గౌడ్,మొగుళ్ళ శ్రీనివా స్ గౌడ్, డేగల పాండు, మండల నాయకులు మమతా నరేందర్ రెడ్డి, మద్దెల మంజుల నాగరాజు. కొమిరెల్లి సంజీవరెడ్డి, సురకంటి వెంకటరెడ్డి, పట్టణ అధ్యక్షులు అప్రోజ్, కొమురెల్లి బాలకృష్ణారెడ్డి, రమేష్ బొడిగెలింగస్వామి,గంగదారి అశయ్య, రామ్ చందర్ టిఆర్ఎస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్ర కోశాధికారి జాన్ విల్సన్ ఆధ్వర్యంలో మాదిగ ఉద్యోగస్తుల సంఘం కమిటీ ఎన్నిక

తుంగతుర్తి నియోజకవర్గం: ప్రతినిధి తెలంగాణ పత్రిక జనవరి 6. తుంగతుర్తి మండల కేంద్రంలో సోమవారం రోజున వెంపటి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల నందు ఎంఆర్ఎఫ్ మండల అధ్యక్షులుగా చింతకుంట్ల అంబేద్కర్ మాదిగ ఉద్యోగస్తుల సంఘం తుంగతుర్తి మండల కమిటీని రాష్ట్ర కోశాధికారి జాన్ విల్సన్ ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా చింతకుంట్ల అంబేద్కర్,ప్రధాన కార్యదర్శిగా మిట్టగడుపుల రమేష్ , కోశాధికారిగా గద్దం యాదగిరి, ఉపాధ్యక్షులుగా రేణుక, కార్యదర్శులుగా గణేష్ లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పురుషోత్తం,జిల్లా కోశాధికారి బాలయ్య,జిల్లా అధికార ప్రతినిధి రవిందర్,డివిజన్ అధ్యక్షులు వీరమల్లు, ప్రధాన కార్యదర్శి సోమయ్య, నాయకులు పాల్వాయి గురవయ్య,నవీన్, ప్రసాద్. తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మరిగమ్మ మోతి మాతా జాతర మహోత్సవ ఆహ్వాన పత్రికను అందజేసిన మాణిక్ రావు

## ఆలయ కమిటీ సభ్యులు బంజారా నాయకులు



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (జనవరి 6)ఈరోజు శ్రీ మరిగమ్మ మోతిమాతా దేవాలయ కమిటీ వారు ఉప్పర్పల్లి తండాలో జంగారెడ్డి శ్రీ మరిగమ్మ మోతిమాతఈ నెల తేదీ 1213 లో జరిగే జాతర మహోత్సవమునకు గౌరవ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు సిద్దిపేట శాసనసభ్యులు శ్రీ తన్నీరు హరీష్ రావు గారిని గౌరవ శాసనసభ్యులు శ్రీ కొనింటి మాణిక్ రావు -మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డితో కలిసి హైదరాబాద్ లోని వారి నివాసంలో ఆలయ కమిటీ చైర్మన్ కేతు సింగ్ రాథోడ్ మరియు కమిటీ సభ్యులు బంజారా నాయకులు తదితరులతో మర్యాదపూర్వకంగా కలిసి మోతిమాత జాతర కు తప్పక రావలసిందిగా ఆహ్వాన పత్రికను అందజేయడం జరిగిందిమోతి మాత వైస్ ప్రెసిడెంట్ నారాయణ రూఖ్డన్ మాజీ సర్పంచ్ లు గోపాల్ బానోత్ రామ్ శెట్టి లింబాజి బంజారానాయకులు శంకర్ నాయక్,చంద్రశేఖర్, దేవిదాస్ జాదవ్ లక్ష్మణస్వామి చందర్, తదితరులు పాల్గొన్నారు

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే మాణిక్ రావు



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి(జనవరి 6) జహీరాబాద్ మండలానికి చెందిన ఇద్దరు లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి విడుదల అయిన 82000 .00(ఎనభై రెండు వేలు)విలువ గల చెక్కులను శాసనసభ్యులు కోనింటి మాణిక్ రావు జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయ పిఎసిఎస్ చైర్మన్ మచెందర్ కలిసి అందజేయడం జరిగింది ఖాసీం పూర్ గ్రామానికి చెందిన నర్సింహా రెడ్డి 60,000 /- 2.హుగ్గెల్లి గ్రామానికి చెందిన ఈరన్న 22,000/ - ఈ సందర్భంగా ఎమ్మెల్యే%c% మండల పార్టీ అధ్యక్షులు నాయకులకు లబ్దిదారులు ధన్యవాదాలు తెలిపారు.... కార్యక్రమంలో మండల బిసి సెల్ అధ్యక్షులు అమిత్ కుమార్ మాజీ ఎంపీటీసీ రాములు, మల్చేల్మా గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు ఆనందం,పిజి శంకర్, ఖాసీం తదితరులు

# నిరుపేద యువతికి బండి సదానందం యాదవ్ చేయూత..



మందమర్రి టౌన్ జనవరి 6 (తెలంగాణ పత్రిక)మందమర్రి లోని స్థానిక పాత బస్టాండ్ ఏరియా అంగడిబజార్ లో నివాసం ఉంటున్న పాత్రికేయు డు పల్లె సమ్మయ్య కూతురు నూతన వస్త్రలంకరణ కార్యక్రమం సంబంధించి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు అఖిల భారత యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు బండి సదానందం యాదవ్ -లక్ష్మి దంపతుల చేతుల మీదుగా 21000 ఇరవై ఒక వేయి రూపాయలు ఖర్చుల ఇవ్వడం జరిగింది.బండి సదానందం మాట్లాడుతూ స్థానిక విలేఖరి పేదవాడు సమ్మన్న మా కూతురు కార్యక్రమానికి సహాయం కావాలని కోరడం జరిగింది. చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి తో పాల్గొని తేజస్విని ఆశీర్వదించడం జరిగింది.ఎమ్మెల్యేఆశీస్సులతో పేదలకినియోజక వర్గప్ర జలకి అండ బాటులో ఉంటూ నా వంతు సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు.

# నర్సింగ్ సిబ్బంది సేవలు మరువ లేనివి: జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జనవరి 6 (తెలంగాణ పత్రిక):కొత్తగూడెం : నర్సింగ్ వృత్తి ఎంతో పవిత్రమైనదని, నర్సింగ్ సిబ్బంది సేవలు మరువలే నివని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అన్నారు. ఐ.ఎం.ఏ హాల్ నందు ఇటీవల ఉద్యోగోన్నతి పొందిన నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్ -1, గ్రేడ్-2 మరియు హెడ్ నర్సుల అభినందన సభలో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రసంగించారు. ఎంతో ఒత్తిడితో రోగులకు అందుబాటులో ఉంటూ రోగులకు సేవ చేస్తూ, రోగికి వైద్యునికి మధ్య అనుసంధానంగా వైద్య సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్న నర్సింగ్ సిబ్బంది సేవలను ఆయన కొనియాడారు. ఎన్ని వత్తిళ్లు ఉన్నా కూడా రోగికి వైద్యం అందించడమే లక్ష్యంగా సేవలు అందిస్తున్న నర్సులను ఆయన ప్రశంసించారు. వృత్తిలో భాగంగా ఎటువంటి సమస్యలు ఉన్న తానున్నానని వారికి భరోసా కల్పించారు. డిసిహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు, జిల్లాలోని టివివిపి ఆసుపత్రుల సూపరిం టెండెంట్లు డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ రాంప్రసాద్, డాక్టర్ రాధా రుక్మిణి, డాక్టర్ సునీల్ మజ్జేకర్, డాక్టర్ హర్షవర్ధన్, జి.జి.హెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ రాధా మోహన్ మరియు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ' సుక్య'కన్నుమూత

(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి/ నెల్లికుదురు:చికిత్స పొందుతూ వ్యక్తి కన్నుమూసిన సంఘటన ఇనుగుర్తి మండలంలో చోటుచేసుకుంది. నెల్లికుదురు ఎస్సై చిర్ర రమేష్ బాబు తెలిపిన వివరాల ప్రకారం ఇనుగుర్తి మండలం పెద్దతండకు చెందిన లావుడియా సుక్య(44)మద్యానికి బానిసయి ఏ పని చేయకుండా ఉంటున్నాడు. దీంతో సుక్య భార్య బుజ్జి మందలించింది. క్షణికావేశానికి గురై సుక్య సోమవారం ఉదయం గుర్తు తెలియని పురుగుల మందు తాగి వాంతులు చేసుకుంటుండగా మహబూబాబాద్ లోని ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ అదే రోజు మధ్యాహ్నం కన్నుమూశాడు. ఈ మేరకు సుక్య కుమారుడు రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

## సంగం నుండి నూతనకల్ వరకు బీటి రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



తుంగతుర్తి నియోజకవర్గ: ప్రతినిధి. తెలంగాణ పత్రిక జనవరి 6.సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల పరిధిలో సంగెం గ్రామంలో సంగెం నుండి నూతనకల్ వరకు సి.ఆర్.ఆర్. నిధులతో చేపట్టు అంచనా విలువ 12 కోట్ల రూపాయలతో బీటీ రోడ్డు శంకు స్థాపన కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తుంగతుర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ మందుల సామేలు

## రామప్ప పర్యటక ప్రాంత అభివృద్ధి ప్రసాద్, సాస్కి ప్రాజెక్టుల

# పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

### పర్యాటక సాంస్కృతిక శాఖ సెక్రెటరీ స్మితా సబర్వాల్



ఏటూరునాగారం (ములుగు) జనవరి06 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో: రామప్ప పర్యటక ప్రాంత అభివృద్ధి ప్రసాద్, సాస్కి ప్రాజెక్టుల పనులను త్వరితగతిన పూర్తి చేయాలనీ పర్యాటక సాంస్కృతిక శాఖ సెక్రెటరీ స్మితా సబర్వాల్ అన్నారు. సోమవారం ములుగు జిల్లా పర్యటన లో భాగంగా వెంకటపూర్ మండలం పాలంపేటలోని ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన యునెస్కో వరల్డ్ హెరిటేజ్ సైట్ రామప్ప దేవాలయాన్ని పర్యాటక సాంస్కృతిక యువజనుల ఆర్కియాలజీ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ స్మితా సబర్వాల్ చేరుకోగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పూల మొక్కను అందచేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రామప్ప దేవాలయం పరిధిలో జరగుతున్న ప్రసాద్, సాస్కి ప్రాజెక్టుల పనుల గురించి కలెక్టర్ వివరించారు. రామప్ప దేవాలయానికి విచ్చేసిన పర్యాటక సాంస్కృతిక శాఖ సెక్రెటరీ స్మితా సబర్వాల్‌కు దేవాలయ వేద పండితులు సంప్రదాయాల వాయిద్యాల నడుమ పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. పర్యాటక సాంస్కృతిక శాఖ సెక్రెటరీ రుద్రేశ్వరుడినీ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు ఆలయ మండపంలో ను పట్టు వస్త్రాలతో సత్కరించి ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలను అందించారు. అనం తరం ప్రసాద్ స్కీం ద్వారా నిర్మిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్ పార్కింగ్ మరియు ఇంటర్ప్రిటేషన్ సెంటర్ పనులను పర్యవేక్షించి, రామప్ప హరిత



కాటేజ్ లను సందర్శించారు. ఈ సందర్భంగా పర్యాటక సాంస్కృతిక శాఖ సెక్రెటరీ స్మితా సబర్వాల్ మాట్లాడుతూ యునెస్కో వరల్డ్ హెరిటేజ్ రామప్ప టెంపుల్ ఏరియా డెవలప్మెంట్ లో భాగంగా గత సంవత్సరం 60 కోట్లు ప్రసాద్ స్కీమ్ లో మంజూరైన పనులు, ఈ సంవత్సరం సాస్కి స్కీం ద్వారా 73 కోట్ల నిధులు మంజూరైన సందర్భంలో రామప్ప పరిసర ప్రాంతాల్లో పర్యాటకులకు ఏ విధమైన ఫెసిలిటీస్ ఉంటే ఎక్కువ పర్యాటకులను ఆకట్టుకునే విధంగా ఏర్పాట్లు ఉండాలని సలహాలు సూచనలు చేశారు. కాంట్రాక్టర్స్ పిలిచి బాగా చేస్తున్నారనీ, టైం లో పూర్తిచేసి అందుబాటులోకి తేవాలని సూచించారు. రామప్ప టెంపుల్ లో సౌండ్ అండ్ లైట్ షో గురించి ఆర్కె లాజికల్ సర్వే ఆఫ్ ఇండియా అధికారులతో చర్చించి ఏ విధంగా లైట్ అండ్ సౌండ్ షో ఏర్పాటు చేయాలో, ఏప్పటివరకు చేస్తారనే విషయాలను చర్చించారు. అదేవిధంగా టెంపుల్ లోని కళ్యాణ మండపం పనులను పరిశీలించారు. తొందరగా కళ్యాణ మండపం పనులు పూర్తి చేసి పర్యాటకులకు అందుబాటులో ఉండే విధంగా ఉండాలని కోరారు. వచ్చిన పర్యాటకులకు ఇక్కడ ఒక ఖాళీ ప్లేస్ ఉన్నదని భావం రాకుండా తొందరగా ఆ కళ్యాణ మండపాన్ని పునరుద్ధరించాలని ఏఎస్ఐ అధికారులను సూచించారు. టెంపుల్ పరిసరాలలో ల్యాండ్ గురించి టూరిజం కి ఏ విధమైన లాండ్స్ ఇచ్చారు. ఎన్ని ఎకరాలు ఇచ్చారు. ఏ విధమైన డెవలప్మెంట్ చేయబోతున్నారు అనే వాటి గురించి కలెక్టర్ తో చర్చించారు. ఈ సందర్భంగా రామప్ప టెంపుల్ కి వచ్చిన పర్యాటకులతో స్మితా సబర్వాల్ పర్యాటకులను అడిగి మీరు దేనికి వచ్చారు వచ్చి ఏం నేర్చుకున్నారు ఇక్కడ ఎంతసేపు ఉంటున్నారు ఇక్కడ నుంచి ఏక్కడికి వెళ్తారు. ఇక్కడ ఇంకా ఏమైన వసతులు అవసరం ఉన్నాయా అని పర్యాటకులను అడిగి తెలుసుకున్నారు. తద్వారా పర్యాటకుల ఆలోచన మేరకు ఏ విధంగా ఇక్కడ పర్యాటకులకు ఏర్పాట్లు, సౌకర్యాలు చేయాలో టూరిజం ఎండి, కలెక్టర్ సూచనలు చేశారు. అక్కడి నుండి రామప్ప టెంపుల్‌కి వెళ్లే దారిలో తూర్పు ద్వారానికి వెళుతున్న క్రమంలో ఉన్న రోడ్డుని వెడల్పు చేయాలని సంబంధిత అధికారులను సూచించారు.రామప్ప విశిష్టతను హెరిటేజ్ని ప్రతిబింబించే విధంగా ఎంట్రెన్స్ గేటు మరియు సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని టూరిజం ఎండి కి సూచించారు. ఈ కార్యక్రమంలో పర్యాటక అభివృద్ధి సంస్థ తెలంగాణ మేనేజింగ్ డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వం



హెరిటేజ్ డిపార్ట్మెంట్ డైరెక్టర్ లక్ష్మీ పర్యాటక అభివృద్ధి సంస్థ ఇంజనీర్స్ జనరల్ మేనేజర్ మరియు ప్రాజెక్టు కన్సల్టెంట్స్ సత్యనారాయణమూర్తి క్షేత్ర కన్సల్టెన్సీ, కేంద్ర పురావస్తు శాఖ అధికారులు డాక్టర్ హెచ్ ఆర్ దేశాయ్, డిప్యూటీ సూపరింటెండింగ్ ఆర్కియాలజిస్ట్, డాక్టర్ రోహిణి పాండే, అసిస్టెంట్ సూపరింటెండింగ్ ఆర్కియాలజిస్ట్, ఎం నవీన్ కుమార్ వరంగల్ సబ్ సర్కిల్ ఇంచార్జి, డైరెక్టర్ హెరిటేజ్ తెలంగాణ, రాములు నాయక్, డిప్యూటీ డైరెక్టర్ మల్లు నాయక్, అసిస్టెంట్ డైరెక్టర్ వరంగల్ నర్సింగ్, అసిస్టెంట్ డైరెక్టర్ఆర్డీఓ వెంకటేష్ , పర్యాటక అభివృద్ధి సంస్థ ఇంజనీర్స్ డి ఈ ధనరాజ్, పర్యాటక శాఖ తరపున డాక్టర్ కుసుమ సూర్య కిరణ్ అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్, రెవిన్యూ, పంచాయితి రాజ్, ఇర్రిగేషన్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన దర్బార్ లో సమర్పించిన దరఖాస్తులకు సత్వరమే పరిష్కరించాలి. ప్రాజెక్ట్ ఆఫీసర్ ఐటీడీఏ

ఏటూర్ నాగారం జనవరి06 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో: ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్ లో గిరిజనుల నుండి వచ్చిన వినతులను స్వయంగా స్వీకరించి సమస్యలను త్వరితగతిన పరిష్కారం చూపాలని సంబంధిత సెక్టార్ అధికారులకుప్రాజెక్ట్ అధికారి. చిత్ర మిశ్ర ఐ.ఏ.ఎస్. ఐటిడిఏ ఏటూరునాగారం ఆదేశించినారు. ఈ గిరిజన దర్బార్ లో వివిధ మండలాల నుండి వచ్చిన గిరిజనులు (24) దరఖాస్తులను. చిత్ర మిశ్ర.ఐ.టి.డి.ఏ, ఏటూర్ నాగారం కి స్వయంగాగిరిజనులు సమర్పించడం జరిగింది. 1.భూపతి పురం గ్రామం. తాడ్వాయి మండల.ములుగు జిల్లా కి చెందిన మాల్కం, దేవయ్య,మాల్కం, కమల,పోడెం, దేవయ్య,మరియు ఇతరులు (3) పొలం లో ని బోరు వేయుట గూర్చి దరకాస్తు చేసినారు. 2.భూపతి పురం గ్రామం.తాడ్వాయి మండల ములుగు జిల్లా కి చెందిన షామల అర్జున్ మరియు ఇతరులు (6)చేతి పంపు బోరింగ్ వేయుట గూర్చి గూర్చి దరకాస్తు చేసినారు. 3.భూపతి పురం గ్రామం.తాడ్వాయి మండలం ములుగు జిల్లా కి చెందిన వై.ప్రవలీక మరియు ఇతరులు (15) కుట్టు మిషన్ ద్మంజూరు కొరకు దరకాస్తు చేసినారు. 4.భూపతి పురం గ్రామం.తాడ్వాయి మండలం ములుగు జిల్లా కి చెందిన సిద్దబోయిన కిరణ్ మరియు ఇతరులు (7) కరెంట్ పోల్స్ మరియు కరెంట్ ట్రంఫర్మార్ ఇప్పించుట గూర్చి దరకాస్తు చేసినారు. 5.చింతల మోరి గ్రామం.(చిన్నబోయిన పల్లి) ఏటూర్ నాగారం మండలం ములుగు జిల్లా కి చెందిన ఎమ్.ఇరుమయ్య గిరిజన వాస్తవ్యాలు చింతల మోరి గ్రామానికి కరెంట్ సరఫరా చేయుట గూర్చి మరియు చేతి పంపు మంజూరి చేయుట గూర్చి దరకాస్తు చేసినారు. 6.పేరూరు గ్రామం వాజేడు మండలం ములుగు జిల్లా కి చెందినా తోర్రేం సంతోష్ మరియు ఇతరులు (25) కాలేజి కి వెళ్ళడానికి పేరూరు నుండి వాజేడు వరకు బస్సు సౌకర్యం కల్పించుట గూర్చి మరియు పేరూరు గ్రామం లోని వైద్య సిబ్బందికి క్వార్టర్స్ మరియు వైద్య పరికరాలు మంజూరు చేయుట గూర్చి, 7. పేరూరులో పశు వైద్య శాల లేదు మరియు డాక్టర్ లేరు, 8.పేరూరు గ్రామం లో రోడ్లు మరియు డ్రైనేజీలు లేక వర్షాకాలం లో నీరు పోవటానికి ఇబ్బంది పడుతున్నారు, 9.గ్రంధాలయం, కమిటి హాల్, ఆశ్రమ పాటశాల లోని గోడ పడిపోయినది దాని వలన పశువులు కుక్కలు వస్తునాయి కావున ప్రహరి గోడ మంజూరు చేయుట గూర్చి దరకాస్తు చేసినారు. 10.చింతల మోరి గ్రామం(చిన్నబోయిన పల్లి) ఏటూర్ నాగారం మండలం,ములుగు జిల్లా కి చెందినా ఎమ్.ఇరుమయ్య గ చింతల మోరి గ్రామం లో అంగన్ వాడి సెంటర్ ఏర్పాటు చేయుట గూర్చి దరకాస్తు చేసినారు. 11.ఐలా పుర గ్రామం.ఏటూర్ నాగారం మండలం ములుగు జిల్లా కి చెందిన ఎమ్.లక్షమయ్య మరియు



ఇతరులు (03) ఐలాపూర్ శ్రీ సమ్మక్క సారలమం కార్ట్ ట్రాక్ రోడ్ల ను పనులు చేయుట గూర్చి దరకాస్తు చేసినారు. ఈ కార్యక్రమంలో పోచం డిడిటీడబ్ల్యూ, .ఎమ్.సురేష్ బాబు ఎస్వో ఐ.టి.డి.ఏ ఏటూర్ నాగారం వై.కిషోర్ డిటి ఆర్ ఓ ఎఫ్ ఆర్ ఐ.టి.డి.ఏ ఏటూర్ నాగారం ఎమ్.కొండల్ రావు ఐ.టి.డి.ఏ ఏటూర్ నాగారం ప్రభాకర్ ఏఈ ఐ.టి.డి.ఏ ఏటూర్ నాగారం. ఆర్.మహేందర్ ప్రోగ్రాం మేనేజర్ ఎన్ హెచ్ ఎమ్ ఐ.టి.డి.ఏ ఏటూర్ నాగారం . మరియు సంబందిత అధికారులు గ్రీవెన్స్ సెల్ లో పాల్గొన్నారు.

## అంగన్వాడి భవన నిర్మాణం శంకుస్థాపన చేసిన స్థానిక ఎమ్మెల్యే



తుంగతుర్తి నియోజకవర్గ: ప్రతినిధి తెలంగాణ పత్రిక జనవరి 6. సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల పరిధిలో అన్నారం గ్రామంలో అంగన్వాడి కేంద్రంలోని చిన్నారులతో ఎమ్మెల్యే మందుల సామేలు సోమవారం సరదాగా గడిపారు. ఈ మేరకు ఎమ్మెల్యే చిన్నారుల పౌష్టికాహారంతో పాటు చదువు ఏ విధంగా అందుతుందో వివరాలను అడిగి తెలుసుకున్నారు. చిన్నారులను తన పేరు ఏంటని అడగ్గా వారు మందుల సామేలు అని చెప్పడంతో ఎమ్మెల్యే చిరునవ్వులు చిందించారు. అనంతరం ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ నిధులతో చేపట్టు అంగన్వాడి భవన నిర్మాణం అంచనా విలువ 12 లక్షల రూపాయలతో శంకుస్థాపన కార్యక్రమనికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన తుంగతుర్తి శాసనసభ్యులుగౌరవ శ్రీ మందుల సామేలు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అంగన్వాడి కార్యకర్తలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ ప్రమాణాల బ్యూరోతో ఎన్ఐటీ వరంగల్ అవగాహన ఒప్పందం

### - ఆన్‌లైన్‌లో పాల్గొన్న కేంద్ర వినియోగదారుల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి

వరంగల్ జిల్లా ప్రతినిధి : జనవరి 6 (తెలంగాణ పత్రిక):భారతీయ ప్రమా ణాల రూపకల్పన, పరిశోధనలో సాంకేతిక విద్యార్థులను భాగం చేసేందుకు బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్) తో ఎన్ఐటీ వరంగల్ అవగాహన ఒప్పందం చేసుకుంది. సోమవారం బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ 78వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా ఆన్‌లైన్ వేధికగా పాల్గొన్న కేంద్ర వినియోగదారుల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి, వినియోగదారుల మంత్రిత్వ శాఖ కార్యదర్శి నిధి ఖారే, బీఐఎస్ డీజీ ప్రమోద్ కుమార్ తివారీ సమక్షంలో బీఐఎస్ హైదరాబాద్ శాఖ డైరెక్టర్ పీవీ శ్రీకాంత్, ఎన్ఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ విద్యాధర్ సుభూధి ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా బీఐఎస్ డైరెక్టర్ పీవీ శ్రీకాంత్ మాట్లాడతూ.. 78 ఏళ్లుగా భారతీయ ప్రమాణాల రూపకల్పనలో బీఐఎస్ విశేష సేవలందిస్తుందని.. ఐఎస్ఐ మార్కు, బంగారు ఆభరణాలకు హాల్మార్కు, ఎలక్ట్రానిక్ ఉత్పత్తులకు రిజిస్ట్రేషన్ మార్కుల ద్వారా వినియోగదారులకు భరోసానిస్తోందన్నారు. ప్రమాణాల గురించి విద్యార్థులకు విస్తృత అవగాహన కల్పించేందుకు, సాంకేతిక పరిశోధనల్లో భాగం




చేసేందుకు దేశవ్యాప్తంగా ప్రఖ్యాత విశ్వవిద్యాలతో బీఐఎస్ ఒప్పందం చేసుకుంటుందన్నారు. ఈ ఒప్పందంలో భాగంగా ఎన్ఐటీ విద్యార్థులకు ప్రమాణాల రూపకల్పనతో పాటు సాంకేతిక కమిటీల్లో సభ్యులుగా చేరేందుకూ అవకాశం కల్పిస్తామన్నారు. కళాశాల కేంద్రంగా పరిశోధనలు చేసేందుకూ సహకరించనున్నట్లు తెలిపారు. ప్రొఫెసర్లు శ్రీనివాసాచార్య, రతీష్ కుమార్, వేణు వినోద్, శిరీష్, శ్రీనివాసరావు, బీఐఎస్ జాయింట్ డైరెక్టర్ రాకేశ్ తన్నీరు, ఎస్పీఓ అభిసాయి ఇట్ట తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేసిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు



తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక జనవరి 06 తంగళ్ళపల్లి మండల కేంద్రంలో స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ ముందర బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గజబింకార్ రాజన్న ఆధ్వర్యంలో కార్యకర్తలతో కలిసి స్థానిక ఎమ్మార్వోకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను హామీలతో నిండా ముంచుతున్నదని గతంలో కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి పూర్తిగా న్యాయం చేయకపోవడంతో పాటు రాష్ట్ర రైతులను నిండా ముంచిందని అందుకే రైతులకు వారు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చి ఇచ్చిన వాగ్దానాలు వెంటనే పూర్తి చేసి రాష్ట్ర రైతులకు ఇచ్చిన హామీలు వెంటనే నిర్వహించాలని ఈ సందర్భంగా తెలియజేస్తూ స్థానిక ఎమ్మార్వోకు మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడంజరిగింది. ఇట్టి కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పడిగల మానస రాజు, మాజీ సర్పంచులు ఘనప శివజ్యోతి,మాట్ల మధు, సిలివేరి చిరంజీవి, క్యారం జగత్, బండి జగన్, భాస్కర్ మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, మైనార్టీ మండల నాయకులు అబుబాకర్, పార్టీ సీనియర్ నాయకులు, జిల్లా నాయకులు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అశ్వారావుపేటను అభివృద్ధి చేయడమే నా లక్షం

# పలు కార్యక్రమలకు శంకుస్థాపన

### అభివృద్ధి పదం లోకి నడిపిస్తా....జారే



దమ్మపేట జనవరి 6 (తెలంగాణ పత్రిక)అశ్వారావుపేట మండలంలో మద్దికొండ,నారంవారిగూడెంకాలనీ, అల్లిగూడెం, అశ్వారావుపేట గ్రామపంచాయతీలలో 40 లక్షల వ్యయంతో నిర్మించిన నాలుగు నూతన గ్రామపంచాయతీ భవనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు. అల్లిగూడెం గ్రామపంచాయతీ నిర్మాణానికి స్థలాన్ని దానం చేసిన మొడియం నరసింహులు కుటుంబాన్ని ప్రత్యేకంగా అభినందించారు. మద్దికొండ,కొత్తనారంవారిగూడెం గ్రామాలలో ప్రభుత్వం మంజూరు చేసిన సీసీ రోడ్లనిర్మాణానికి భూమి పూజచేసారు. మొద్దులగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నూతన ప్రహరీగోడ నిర్మాణానికి శంకుస్థాపన చేసి పాఠశాల విద్యార్థులకు లైబ్రరీ బుక్స్ అందించారు. గ్రామస్తులు గతంలో రచ్చబండ కార్యక్రమంలో కొత్తగా కరెంట్ లైన్ కావాలని తెలుపగా నిధులు మంజూరు చేశామన్నారు. వారం రోజుల్లో అవసరం అయిన చోట విద్యుత్ లైన్లు ఏర్పాటు చేస్తామని హమి నిచ్చారు. పాతనారం వారి గూడెం గ్రామంలో శిధిలావస్థలో ఉన్న అంగన్వాడీ భవనం పరిశీలించి త్వరలో నూతన భవనం నిర్మిస్తామని హామీ ఇచ్చారు. అనం తరం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి వసతులు పరిశీలించారు. అల్లిగూడెం గ్రామంలో కరెంట్ స్తంబాలు రోడ్డు మధ్యన ఉండటంతో వెంటనే పక్కకు మార్చి గ్రామస్థులకు ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు కృష్ణప్రసాద్ , ఎమ్.పి.డి.వొ ప్రవీణ్ కుమార్ , ఆర్.డబ్ల్యు. ఎస్ ఎ.ఇ సతీష్ కుమార్ , ఆర్.ఐ.లు కృష్ణ , పద్మావతి , పంచాయతీ సెక్రటరీలు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మా రాంబాబు , జూపల్లి రమేష్, జేష్ఠ సత్యనారాయణ చౌదరి, మొగళ్లపు చెన్నకేశవరావు, జూపల్లి ప్రమోద్ , సి.ఐ కరుణాకర్ , ఎస్.ఐ . రాజు , ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# కిట్స్ వరంగల్ - "సస్టైనబుల్ ఎలక్ట్రిక్ మొబిలిటీలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ప్రారంభించింది'

వరంగల్ జిల్లా ప్రతినిధి : జనవరి 6(తెలంగాణ పత్రిక)కిట్స్ వరంగల్ –ప్రతిష్ఠాత్మకమైనహొసస్టైనబుల్ ఎలక్ట్రిక్ మొబిలిటీలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ప్రారంభిం చిందని ప్రిన్సిపాల్‌హొప్రొ..కె. అశోక రెడ్డిహొసగర్వంగా తెలిపారు.కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ & సైన్స్ వరంగల్(కిట్స్‌డబ్ల్యు)కి చెందినసెంటర్ ఫర్ ఇన్నోవేషన్, ఇంక్యుబేషన్, అండ్ రీసెర్చ్ ఇన్ ఎంటర్ ప్రెన్యూర్‌షిప్ (సెంటర్ ఫర్–ఐ స్క్వేర్ ఆర్‌ఈ) ద్వారా, ఫౌండర్స్ ల్యాబ్ మరియు అడాప్ట్ మోటర్స్ సహకారంతో, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ "సస్టైనబుల్ ఎలక్ట్రిక్ మొబిలిటీలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్"ని06 జనవరి 2025 నసగర్వంగా ప్రారంభించిందిఅని ప్రిన్సిపాల్‌ప్రొ..కె. అశోక రెడ్డిహొతెలిపారు.హొభవిష్యత్ తరాల ఆవిష్కర్తలకు పెద్ద కలలునిక మరియు స్టార్‌లను చేరుకోవడానికి ఒక ప్రేరణగా కూడా ఉపయోగపడుతుంది.హొసెంటర్ ఫర్–ఐ స్క్వేర్ ఆర్‌ఈ మరియు దాని సహకారులతో పాటు, విద్యా మరియు పరిశ్రమల మధ్య అంతరాన్ని తగ్గించే ప్రయత్నాలను కొనసాగిస్తుంది. విద్యార్థులు స్థిరమైన మరియు వినూత్న పరిష్కారాల పురోగతికి సహకరించడానికి సిద్ధంగా ఉన్నారని నిర్ధారిస్తుందిహొఅని సగర్వంగా తెలిపారు. .ప్రారంభోత్సవానికి అడాప్ట్ మోటార్స్ మేనేజింగ్ డైరెక్టర్ భరత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.హొకిట్స్ వరంగల్ "ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్ రెడ్డి మరియు ఫౌండర్స్ ల్యాబ్ సీఈఓ శకుంతల కాసరగడ ఈ చొరవలో తమ విలువైన ఉనికిని మరియు మద్దతునిచ్చినందుకు మా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాముఈ సందర్భంగా ముఖ్య అతిథి,హొఅడాప్ట్ మోటార్స్ మేనేజింగ్ డైరెక్టర్ భరత్‌హొమాట్లాడుతూసస్టైనబుల్ ఎలక్ట్రిక్ మొబిలిటీలో సి ఓ ఈ అనేది పరిశ్రమ–సంబంధిత నైపుణ్యాలతో విద్యార్థులను సన్నద్ధం చేయడం



మరియు ఎలక్ట్రిక్ మొబిలిటీ యొక్క వేగంగా అభివృద్ధి చెందుతున్న డొమైన్‌లో ఆవిష్కరణలను పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకున్న ఒక మార్గదర్శక చొరవ. ఈ కేంద్రం ప్రయోగాత్మక శిక్షణను, పరిశ్రమ ప్రమాణాలను బహిర్గతం చేస్తుంది. మరియు పరిశోధన మరియు అభివృద్ధికి అవకాశాలను అందిస్తుంది, విద్యార్థులు స్థిరమైన సాంకేతిక రంగంలో రాణించేలా చేస్తుంది. ఈ కార్యక్రమంలో కిట్స్ వరంగల్సెంటర్ ఫర్‌హొఐస్క్వేర్ ఆర్ఈహెడ్ %ఽ%హొప్రొఫెసర్,హొ డాక్టర్ రాజ నరేందర్ రెడ్డి,హొమెకానికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ పి.శ్రీకాంత్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ప్రొఫెసర్,హొడాక్టర్ వెంకటేష్‌హొ,హొవివిధ విభాగాల విభాగాధిపతులు, డీన్ లు, కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్,&పి ఆర్ ఓ డాక్టర్ డి. ప్రభాకరా చారి, అధ్యాపకులు,మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## యువత క్రీడల పట్ల ఆకర్షితులైతే

# చెడు వ్యసనాలు దూరం

### రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జనవరి 6 (తెలంగాణ పత్రిక) పాల్వంచ : యువత క్రీడల పట్ల ఆసక్తి చూపాలని, తద్వారా చెడువ్యసనాలకు దూరం కావాలని రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.సోమవారం పాత పాల్వంచలో సాయినగర్ కాలనీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను కొత్వాల ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ నేటి యువత చెడు వ్యసనాలకులోనై, తమ జీవితాలను పాడు చేసుకుంటున్నారని, వారు క్రీడల పట్ల ఆకర్షితులైతే చెడు వ్యసనాలు దూరం అవుతాయని అన్నారు. క్రీడలు యువతకు ఎంతో స్ఫూర్తినిస్తాయని, ఆరోగ్యవంతమైన క్రీడలు నేటి యువతకు ఎంతో అవసరం అని కొత్వాల అన్నారు. కొత్వాలను సన్మానించిన టోర్నీ నిర్వాహకులు క్రికెట్ పోటీలు ప్రారంభించడానికి పాత పాల్వంచ సాయినగర్ వచ్చిన కొత్వాల కు



మహిళలు, క్రీడాకారులు, ప్రజలు ఘనస్వాగతం పలికారు. టోర్నీ నిర్వాహకులు కొత్వాలను శాలువా, బొకేతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సాయినగర్ యూత్, టోర్నీ నిర్వాహకులు గంగపురి శశి, కాకాటి సంపత్, కంచర్ల ప్రవీణ్, కంచర్ల అనిల్, గంగపురి సతీష్, చర్ల నాగరాజు, పాల్వంచ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, ఉడతేటి శాంతివర్ధన్, జగన్నాథం అజిత్, కందగట్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టరేట్ ముందు

# ధర్నా చేసిన సివిల్ సప్లై హమాలీస్

### ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి నారాటి ప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జనవరి 6 (తెలంగాణ పత్రిక) కొత్తగూడెం : రాష్ట్ర వ్యాపిత కలెక్టర్ కార్యాలయం ధర్నా లో భాగంగా ఈ రోజు నిర్మల్ జిల్లా సివిల్ సప్లై హమాలీస్ జిల్లా నలుమూలల నుండి పెద్ద సంఖ్య లో కలెక్టర్ కార్యాలయం చేరి ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా కు ముఖ్య అతిథిగా నరాటి ప్రసాద్ ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పాల్గొని మాట్లాడుతూ గత 04 నెలలుగా సివిల్ సప్లై కమీషనర్ గారికి తో గత ఒప్పందం కాలం పూర్తి అయిందని డిమాండ్ లు వారి కి ఇవ్వడం జరిగింది.వీటి పై చర్చలు జరిగింది ఒప్పందం కూడా కుదిరింది. ఈ ఒప్పందం ఆధారంగా వారం లోగ జి ఓ విడుదల చేస్తామని కమీషనర్ హామీని నిలబెట్టుకో లేక పోయారని అన్నారు. తర్వాత కూడా కమీషనర్ కలి సినప్పటికి వారు నిర్లక్ష్యం చేయడం తో డిసెంబర్ 18 న కమీషనర్ కార్యాలయం వద్ద ధర్నా చేసి సమ్మె నోటీసు ఇచ్చినామని అన్నారు.అప్పుడు కూడా 31 డిసెంబర్ లోగా జి ఓ విడుదల చేస్తామని హామీ ఇచ్చి నిలబెట్టు కో లేని సందర్భం లో 1.1.2025 నుండి సమ్మెకు వెళ్ళమని, దీనికి అంతటికి కమీషనర్ దే కారణం అని అన్నారు. కావున వెంటనే పెంచిన హమాలీ రెట్ల జి ఓ ను వెంటనే విడుదల చేసి, బకాయిలు చెల్లించాలని, ఒప్పుకున్నా డిమాండ్స్ పెంచిన



బోనస్, కుట్టుకులి, మహిళా కార్మికుల పెంచిన జీతం, ఐ డి కార్డులు ఇవ్వాలని తదితర ఒప్పుకున్నా డిమాండ్ లకు ఆర్డర్ ఇవ్వాలని అన్నారు. రెక్కలు మీద ఆధారపడి జీవిస్తున్న జిసిసి,సివిల్ సప్లయ్ హమాలీ లకు ఇచ్చే నగదు లేని స్థితి లో ప్రభుత్వం ఉందా అని విమర్శించారు. ఈ కార్యక్రమం లో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గెద్దడ నగేష్ ,సరానందం , రమణయ్య , దుర్గయ్య , సిఐటియు రాష్ట్ర నాయకులు వంగూరి రాములు , బ్రహ్మాచారి , తదితరులు పాల్గొన్నారు ,

## ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి

# స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించాలి

**- విస్తృత స్థాయి సమావేశంలో కార్యకర్తలకు ఎమ్మెల్యే దిశా నిర్దేశం- 300 మంది కార్యకర్తలకు పది లక్షల రూపాయలతో ప్రమాద భీమా- 22 మందికి రూ. 22,02,252 లక్షల కల్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ- రూ.20 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



చొప్పదండి , తెలంగాణ పత్రిక, జనవరి 06 చొప్పదండి మండల కేంద్రం లో కాంగ్రెస్ శ్రేణులతో కలసి బైక్ ర్యాలీ నిర్వహించి,ఎస్ ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్లో మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరంలోనే ఎన్నో ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామన్నారు. నాయకులందరూ కలికట్టుగా పనిచేసి ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. కష్టపడిన కార్యకర్తలకు భరోసా కల్పించే క్రమంలో 300 మందికి పైగా కార్యకర్తలకు 10 లక్షల రూపాయల ప్రమాద భీమా సౌకర్యం కల్పించి భీమా పత్రాలను వారికి అందచేశారు. తదుపరి 22 మంది లబ్ధిదారులకు రూ.22,02,552/– విలువ గల కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. పట్టణంలో తక్షణ సహాయ చర్యల కింద మంజూరైన 20 లక్షల రూపాయల నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఇందిరా మహిళా శక్తి పథకం కింద మంజూరు కాబడ్డ 4 లక్షల రూపాయల విలువగల డ్రై క్లీనింగ్ షాపును మహిళలతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఇటీవల మృతి చెందిన పలువురి కుటుంబ సభ్యులను స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పరామర్శించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ భూమి రెడ్డి,పురం రాజేశం, కౌన్సిలర్ లు,పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిధులు మంజూరు కాకుండానే పనులు ప్రారంభం !

## ప్రధాన రహదారిపై గుంతలతో వాహనదారులు ఇక్కట్లు ?

- అంతా మా ఇష్టమే అంటూ వ్యవహరించడమే ప్రధాన కారణం
- జిల్లాస్థాయి అధికారుల అనుమతులు లేకుండానే పనులు ప్రారంభం
- కాంట్రాక్టుల కోసమే పని చేస్తున్న ఆర్ అండ్ బి డిఈ





భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జనవరి 6 (తెలంగాణ పత్రిక) రాష్ట్రంలోనే ప్రభుత్వం మారడంతో కొందరు బడా బాబులు తక్కువ సమయంలోనే ప్రభుత్వ పనులను కాంట్రాక్టు తీసుకుని కోటీశ్వరుడు అవ్వాలని సదా ఉద్దేశంతో అధికారులతో కుమ్మక్కై నిధులు మంజూరు కానీ పనులను సైతం ప్రారంభించి వాహనదారుల ప్రాణం మీద తీసుకొస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గంలోని అన్నపరెడ్డిపల్లి మండల పరిధిలోని అన్నపరెడ్డిపల్లి నుండి కొత్తగూడెం వెళ్లే మార్గం మధ్యలో ఉన్న అబ్బుగూడెం సమీపంలో ఉన్న ఆర్ అండ్ బి ప్రధాన రహదారి సుమారు రెండు కిలోమీటర్ల పరిధి రోడ్ల మరమ్మతుల కోసం అధికారులు ఎలాంటి నిధులు లేకుండానే పనులు ప్రారంభించడం జరిగింది. ఇటువంటి పనులను చేయించాలని కొందరు కాంట్రాక్టర్లు ఏదో రకంగా నిధులను మంజూరు చేయించాలని ప్రస్తుతం ఉన్న రహదారిని జెసిబి యంత్రాలతో ధ్వంసం చేయించి గుంతల గుంతలుగా తయారు చేయించారు దీంతో పలు వాహనదారులు అనేక ఇబ్బందులకు గురి అవుతున్న నిధులు కావడం లేదని ఆర్ అండ్ బి డిఈ పలుమార్లు జిల్లా స్థాయి అధికారుల వద్దకు వెళ్లి అడిగిన ప్రయోజనం కనిపించడం లేదని తేటతెల్లమవుతుంది నిజానికి కొందరు కాంట్రాక్టర్లు అధికారులతో కుమ్మక్కై ప్రస్తుతం ఉన్న రోడ్డును ఏదో రకంగా లక్షల రూపాయల నిధులను వినియోగించాలని కంకణం కట్టుకొని అశ్వరావుపేట డివిజనల్ ఇంజనీరింగ్ అయినా అధికారిపై ఒత్తిడి తీసుకురావడంతో ప్రయోజనం లేకుండా పోతుందని కొందరు ఆయా శాఖ సంబంధించిన అధికారులే తెలుపుతున్నారు నిజానికి ప్రభుత్వ పనులు గుర్తించి వాటికి నిధులు



మంజూరు చేసిన పిమ్మట పనులను కొనసాగించాలి కానీ కాంట్రాక్టులు కక్కుర్తి అధికారుల ముడుపులకు దాసోహంతో వాహనదారులకు శాపంగా మారిందని తెలుస్తుంది ఏది ఏమైనా అశ్వరావుపేట నియోజకవర్గం లోని వివిధ రకాల శాఖలకు సంబంధించిన అధికార యంత్రాంగం నిధులపై నిర్లక్ష్యం వహించడం వల్ల ప్రజల ప్రాణాలు మీదకు వస్తుందని పట్టించుకోని నాథుడు లేక గుంతల రోడ్లలో పలువురు ప్రమాదాలకు గురై హాస్పిటల్ లో చేరిన సందర్భాలు లేకపోలేదని ఇప్పటికైనా అధికార యంత్రాంగం స్పందించి ఇలాంటి అధికారులను విధుల నుంచి తొలగించే విధంగా చర్యలు చేపట్టాలని అశ్వరావుపేట నియోజకవర్గ ప్రజలు కోరుకుంటున్నారు ఇట్టి విషయంపై ఆర్ అండ్ బి డి ఈ శ్రీనివాసరావుని చరవాణి ద్వారా వివరణ కోరగా స్పందన కొరవైంది

## ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం, తెలంగాణ భవన్ నందు ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీ తాత మధుసూదన్ పదవీకాలం మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా యూత్ నాయకుల ఆధ్వర్యంలో వేడుకలు

తెలంగాణ పత్రిక ప్రతినిధి, /ఖమ్మంఅధినేత కెసిఆర్ నాయకత్వంలో విజయవంతంగా ఎమ్మెల్సీగా, జిల్లా పార్టీ అధ్యక్షుడిగా మూడు సంవత్సరాల పదవి కాలం పూర్తి చేసుకున్న తాతా మధుసూదన్ కి అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య గారు మరియు నాయకులు, కార్యకర్తలు...ఖమ్మం జిల్లా యువజన నాయకులు బలుసు మురళీకృష్ణ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమంలో ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పాల్గొని కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా తాతా మధుసూదన్ మాట్లాడుతూ తనపై ఇంతగా ఆధార అభిమానాలు చాటుతున్న ప్రతి ఒక్కరికి వారు మెదటిగా కృతజ్ఞతలు తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వాదంతో ఉమ్మడి జిల్లా శాసనమండలి సభ్యుడిగా మరియు జిల్లా పార్టీ అధ్యక్షుడిగా నియమించబడి పార్టీ బలోపేతం కోసం పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. అధికారం ఉన్నా లేకున్నా కెసిఆర్ మార్గదర్శనంలో ప్రజలకు సేవలు అందిస్తూ, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అనునిత్యం అందుబాటులో జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేయడమే తన తన లక్ష్యమని వారు తెలిపారు. ఈ కార్యక్ర



మంలో ముదిగొండ ఎంపీపీ సామినేని హరిప్రసాద్, మండల పార్టీ అధ్యక్షులు భాషబోయిన వీరన్న, ఉన్నం బ్రహ్మయ్య, తాళ్లూరి జీవన్ కుమార్, లీగల్ సెల్ విభాగం తిరుమల రావు, తెలంగాణ ఉద్యమకారులు పగడాల నరేందర్, కోడిరెక్క ఉమా శంకర్, నెమలికొండ వంశీ, పార్టీ నాయకులు ముత్యాల వెంకటప్పారావు, బంక మల్లయ్య, శంకర్, బిక్షమయ్య, సద్దాం షేక్, చావా శ్రీనివాస్, మద్దెల విజయ్, యూత్ నాయకులు షారుక్, పొట్ల నితీష్, విద్యార్థి విభాగం మునాఫ్,

# ఇసుక రీచ్ ద్వారా ప్రజలు నిర్మాణాలకు ఇసుకను సద్వినియోగం చేసుకోగలరు.శ్రీనివాస్ రావు

నూతనకల్ జనవరి 6 (తెలంగాణ పత్రిక) నూతనకల్ తహసీల్దార్ శ్రీనివాస్ రావు,మాట్లాడుతూ శ్రీయుత జిల్లా కలెక్టర్ ఆదేసారం నూతనకల్ మండలంలోని బిక్కుమల్ల గ్రామంలో ఉన్న ఇసుక రీచ్ నుండి నమోదు చేసుకున్న ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలించుటకు ఆమోదము లభించినది.కావున మండలంలోని స్థానిక నిర్మాణాలకు మరియు ప్రభుత్వ అవసరాలకు ఇసుక అవసరం ఉన్న వారందరూ మన ఇసుక వాహనము వెబ్సైట్ ద్వారా లాగిన్ అయి కావలసిన ట్రిప్పులను నమోదు చేసుకొని ఆన్లైన్ ద్వారా నిర్ణీత రుసుము చెల్లించి ఇసుకను పొందగలరు.మరియు సరి యైన అనుమతి లేకుండా అక్రమ రవాణా చేసిన ట్రాక్టర్లను చట్టాల్లో ప్రకారం కఠినమైన చర్య తీసుకుని సంబంధిత వాహనమును సీజ్ కూడా చేయబడునని ఇసుకను అక్రమంగా ఎటువంటి అనుమతులు లేకుండా రవాణా చేసే వారందరినీ హెచ్చరించనైనది.ఇసుక ట్రిప్పులను




నమోదు చేసుకొనుటకు ఈ దిగువ చూపిన మన ఇసుక వాహనము వెబ్ సైట్ లింకు ద్వారా నమోదు చేసుకొని పొందగలరని కోరడం జరిగింది. %https://tgmiv.cgg.gov.in/home

## గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు

# దరఖాస్తుల ఆహ్వానం - ప్రిన్సిపాల్ డాక్టర్ శారద



దుబ్బాక ప్రతినిధి, జనవరి06(తెలంగాణ పత్రిక):దుబ్బాక మండల పరిధిలోని రామక్కపేటలో ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థలో 5వ తరగతిలో ప్రవేశాలకు కొరకు దరఖాస్తు చేసుకోవాలని సోమవారం ప్రిన్సిపాల్ డాక్టర్ శారద. ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ బోనఫైడ్, కులం, ఆదాయం, నివాసం, ఆధార్ కార్డు, ఫోటోలతో మీ సేవలో 100 రూపాయల రుసుము చెల్లించి01.02.2025లోపు దరఖాస్తు చేసుకోవాలి నారు. టిజిఎస్ డబ్ల్యూఆర్ఈఐఎస్, ఎంజేపీటీబీసీ, సిడబ్ల్యూఆర్ఈఐఎస్, టిటిడబ్ల్యూఆర్ఈఐఎస్, టిఆర్ఈఐఎస్, సంస్థల కొరకు ఉమ్మడి ప్రవేశ పరీక్ష 23.2.2025 న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించబడునని అన్నారు. %https://tgcet.cgg.gov.in

## హైదరాబాద్‌కు సమానంగా

# వరంగల్‌ను అభివృద్ధి చేస్తాం

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి




వరంగల్ జిల్లా ప్రతినిధి : జనవరి 6(తెలంగాణ పత్రిక):సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు కొండ సురేఖ, రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాశ్ రెడ్డి, యశస్విని రెడ్డి, గండ్ర సత్యనారాయణ, దొంతి మాధవరెడ్డి, కె ఆర్ నాగరాజ్, హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమ్, హనుమకొండ వరంగల్ జిల్లా కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, కుడా చైర్మన్ ఇనగల వెంకటరామిరెడ్డి జిడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకడేలతో కలిసి హనుమకొండ వరంగల్ జిల్లాలలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే పురోగతి, భద్రకాళి చెరువు పూడికతీత అభివృద్ధి తదితర అంశాలపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కులంకషంగా సమర్థ నిర్వహణకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం ఏర్పడిన తర్వాత వరంగల్ పట్టణం వరంగల్ ప్రాముఖ్యతను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తించి హైదరాబాద్ తర్వాత హైదరాబాద్ కి సమానంగా పాత వరంగల్ పట్టణాన్ని అభివృద్ధి చేయా లన్న ముఖ్యమంత్రి ఆలోచనని, దానికి అనుగుణంగా మొదటి సంవత్సరం పూర్తి కాకముందే సీఎం రెండు పర్యాయాలు వరంగల్ పట్టణా నికి వచ్చారని మొదటిసారి పర్యటన సందర్భంగా చేయాల్సిన




అభివృద్ధి పై స్థానిక ప్రజా ప్రతినిధులతో చర్చించి అభిప్రాయాలను తీసుకొని ఎయిర్పోర్ట్, వరంగల్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఇన్నర్, అవుటర్ రింగ్ రోడ్, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రిగా తనకు బాధ్యతలు అప్పగించారని. రెండో పర్యాయం వచ్చినప్పుడు అనేక అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారని, 6 వేల కు పైగా వరదలాగా నిధులు మంజూరు చేశారని అన్నారు. 2041 మాస్టర్ ప్లాన్ మంజూరు చేయడం జరిగిందన్నారు భద్రకాళి చెరువు పూడికతీత, వివిధ అభివృద్ధి, మౌలిక వసతులు కల్పన టెండర్లు పిలిచామని అన్నారు. హైదరాబాదులో లాగా వరంగల్ లో కూడా కొన్ని ఎలక్ట్రికల్ బస్సులు ఈరోజు లాంచనంగా ప్రారంభించుకున్నామని, సంక్రాంతిలోపు రెండో విడతలో మరికొన్ని ఎలక్ట్రికల్ బస్సులు ఇవ్వబోతున్నట్లు తెలిపారు. దేశంలో టిజి ఆర్టీసీని మోడల్ గా తీర్చిదిద్దే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఆ శాఖను మంత్రి పొన్నం ప్రభాకర్ ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు. గృహ నిర్మాణశాఖ సంబంధించి 2004 నుండి 2014 వరకు 25 లక్షల ఇల్లు కట్టించిన ఘనత ఇందిరమ్మ ప్రభుత్వాన్నిదని అన్నారు. గత ప్రభుత్వం గత 10 ఏళ్లలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఇస్తామని కలలు కలలుగానే ఉంచిందన్నారు. ఇళ్ల నిర్మాణం చేసి మొండిగా వదిలేసిందన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం లో ఈ సంవత్సరం రాష్ట్ర వ్యాప్తంగా 4.5 లక్షల ఇళ్ళు, ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున మంజూరు చేస్తూ, 4 సంవత్సరాల లో 80 లక్షల ఇళ్ల నిర్మించే లక్ష్యంగా ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న పేదోడి కల నెరవేర్చాలని దృఢ సంకల్పం తో రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకెళ్తున్నదని అన్నారు. జనవరి 31 లోగా అత్యంత పారదర్శకంగా అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లను అందిస్తామన్నారు. దరఖాస్తు చేసుకున్న ఏ ఒక్క పేదవాడు కూడా అభద్రతకు లోను కావద్దని, రాజకీయాలకతీతంగా నీరుపేదలకు అందిస్తామన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు దరకాస్తూ చేసుకొని అర్హులైన వారు సంబంధిత ఎం పి డి ఓ కార్యాలయంలో ఆఫ్ లైన్లో దరకాస్తూ చేసుకో వాలని, అధికారులు యాప్ లో నమోదు చేస్తారని అన్నారు. గత ప్రభుత్వం మొండి గొడలతో వదిలేసిన 1.5 లక్షల ఇళ్ల పూర్తి చేస్తామన్నారు. ప్రజా పాలనలో రాష్ట్ర వ్యాప్తంగా 80 లక్షల మంది ఇందిరమ్మ ఇళ్ల కొరకు దరఖాస్తు చేసుకోగా, ఇంటింటికి సర్వే నిర్వహించి ఇప్పటికే 65 లక్షల మంది వివరాలు ఆప్ ద్వారా సేకరించామని తెలిపారు. గతంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్‌లను అర్హులకు కేటాయించి తలుపులు, మరమ్మతులకు అయిన ఖర్చు చెల్లిస్తామన్నారు. దేశంలోనే ఎక్కడ లేని విదంగా25 లక్షల 65 వేల మంది రైతులకు రూ 22 వేల కోట్ల 2 లక్షల లోపు రుణమాఫీ చేశామని అన్నారు. రైతు భరోసా విషయంలో రాష్ట్ర వ్యాప్తంగా కమిటీ పర్యటించి రైతుల నుండి అభిప్రాయాలు సేకరించామని తెలిపారు. భారత రాజ్యాంగం ఏర్పడి 75 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న జనవరి 26వ తేదీ నుండి వ్యవసాయ యోగ్యత గల భూమికి ప్రతి సంవత్సరం ఎకరాకు రైతు భరో సా క్రింద 12 వేల రూపాయలు అందిస్తామన్నారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని విధంగా భూమిలేని పేద వ్యవసాయ కూలీలకు రూ 12 వేలు చెల్లిస్తామని అన్నారు. వరి పండించే రైతులకు భరోసా కల్పించే విషయంలో సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ప్రభుత్వం ఇస్తుందన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల లో కేవలం 108 వేల రేషన్ కార్డులు మంజూరు చేసి కొన్ని తొలగించిందని అన్నారు. జనవరి 26 నుండి కొత్త రేషన్ కార్డుల కొరకు దరకాస్తూ లు స్వీకరిస్తామని తెలిపారు.

## కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే



బెల్లంపల్లి జనవరి 6 తెలంగాణ పత్రిక: బెల్లంపల్లి మున్సిపాలిటీలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక సర్వే కొనసాగుతోంది. ఇందులో భాగంగా సోమవారం మున్సిపల్ 21వ వార్డులో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి ఇంటికి వెళ్లి వివరాలు నమోదు చేశారు. సర్వేకు వచ్చే వార్డు ఆఫీసర్, కమిటీ సభ్యులకు ప్రజలు సహకరించాలని ఇందిరమ్మ కమిటీ సభ్యులు, యూత్ కాంగ్రెస్ మాజీ పట్టణ అధ్యక్షుడు ఎలుకల ఆకాష్ తెలిపారుమున్సిపల్ సిబ్బంది గణేష్ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చెయ్యాలి...



వెంకటాపురం( తెలంగాణ పత్రిక) జనవరి 6: కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన రైతు భరోసా హామీని వెంటనే అమలు చేయాలని, ఎకరాకు రూ. 15వేలు చెల్లించాలని మండల అధ్యక్షుడు గంప రాంబాబు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పార్టీ ఆద్వర్యంలో సోమవారం నాడు మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. భారీ ర్యాలీగా మండల తాసిల్దార్ కార్యాలయానికి వెళ్లి డిప్యూటీ తాసిల్దార్ మహేందర్ కు రైతుల తరపున మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వెంకటాపురం మండల అధ్యక్షుడు గంప రాంబాబు మాట్లాడుతూ. ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వానాకాలం ముగిసి యాసంగి కాలం వచ్చినా ఇప్పటి వరకు రైతులకు రైతు భరోసా చెల్లించలేదని పేర్కొన్నా రు. అంతేకాకుండా ఎకరాకు 15 వేల రూపాయలు ఇస్తామని మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ,ఇప్పుడు గత కేసిఆర్ పాలనలో ఇచ్చిన అవే 12వేలు ఇవ్వటం ఏమిటని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతులకు ఎకరాకు రూ. 15వేలు రైతు భరోసా చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో విఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించడం జరిగింది. కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన రైతు భరోసా హామీని వెంటనే అమలు చేయాలని, ఎకరాకు రూ. 15వేలు చెల్లించకుండా కాలయాపన చేస్తున్నారని,వెంకటాపురం మండల అధ్యక్షుడు గంప రాంబాబు ఎద్దేవాచేశారు. బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం నాడు మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. భారీ ర్యాలీగా మండల తాసిల్దార్ కార్యాలయానికి వెళ్లి డిప్యూటీ తాసిల్దార్ మహేందర్ కు రైతుల తరపున మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వెంకటాపురం మండల అధ్యక్షుడు గంప రాంబాబు మాట్లాడుతూ. ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వానాకాలం ముగిసి యాసంగి కాలం వచ్చినా ఇప్పటి వరకు రైతన్నకు రైతు భరోసా చెల్లించలేదని పేర్కొన్నా రు. అంతేకాకుండా ఎకరాకు 15 వేల రూపాయలు ఇస్తామని మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ,ఇప్పుడు గత బిఆర్ఎస్ పాలనలో ఇచ్చిన అవే 12వేలు ఇవ్వటం ఏమిటని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతులకు ఎకరాకు రూ. 15వేలు రైతు భరోసా చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో విఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించడం జరిగింది. కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వేల్పూరు లచ్చినారాయణ,మండల ప్రచార కార్యదర్శి చీదెం రవి,శివాజీ, శాంతమూర్తి,నారాయణమ్మ,మాజీ సర్పంచ్లు పూజారి ఆదిలక్ష్మి,పూనెం శ్రీదేవి,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా 15000 ఇవ్వాలని డిమాండ్ చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు



తుంగతుర్తి నియోజకవర్గ: ప్రతినిధి : షేక్ జానీ తెలంగాణ పత్రిక జనవరి 6. తుంగతుర్తి మండల కేంద్రంలో కేటీర్ పిలుపు మేరకు కిశోరన్న ఆదేశం మేరకు తుంగతుర్తి మండలం దేవునిగుట్ట తండ లో రైతు భరోసా 15000 ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నిరసన ధర్నా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాటికొండ సీతయ్య. బి.ఆర్. ఎస్ పార్టీ మండల అధ్యక్షులు. మరియు జిల్లా నాయకులు గుండాగానీ రాములు గౌడ్. తునికి సాయిలు గౌడ్, గాజుల యాదగిరి, మాజీ సర్పంచ్ వీరోజీ. గుగులోతు విరోజీ, పాండు నాయక్, భద్రు, నాయక్, సైదమ్మా, విజయ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు..

## తుంగతుర్తి లో జనతా సూపర్ బజార్ ఏ టు జెడ్ ను ప్రారంభించిన డి.ఎస్.పి రవి కుమార్.



తుంగతుర్తి నియోజకవర్గ: ప్రతినిధి. తెలంగాణ పత్రిక జనవరి 6. తుంగతుర్తి మండల కేంద్రంలో సోమవారం రోజున జనతా సూపర్ బజార్.ఏ టు జెడ్ ను ప్రారంభించిన డి.ఎస్.పి రవికుమార్. తుంగతుర్తి పట్టణంలోని మెయిన్ సెంటర్లో షాపు యజమాని అంబటి శంకర్ నూతన షాపును ప్రారంభోత్సవం చేయడానికి ముఖ్యఅతిథిగా సూర్యాపేట డిఎస్పి రవికుమార్ ప్రారంభోత్సవం చేశారు వారితోపాటు సిఐ శ్రీనివాస్ ఎస్సై సురేష్ కుమార్ తుంగతుర్తి పట్టణ ప్రజలు వ్యాపారవేత్తలు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహణాలు నడిపిన 25 మందికి 26,500 జారిమానా..

### - మరో వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్ష -గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి




గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 06, (తెలంగాణ పత్రిక):మద్యం సేవించి వాహణాలు నడిపిన 25 మందికి 26,500 రూపాయల జరిమానా విధించినట్లు గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి తెలిపారు. సోమవారం ఆయన గజ్వేల్ లో విలేకరులతో మాట్లాడుతూ గజ్వేల్ ట్రాఫిక్ పోలీసుల వాహన తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడిపిన 25 మందికి 26,500 వేల రూపాయల జరిమానా, మరొక వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్షను విధించినట్లు పేర్కొన్నారు. గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి తన సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం గజ్వేల్ పట్టణంలో పిడిచెడ్ రోడ్, క్యాసారం ఎక్స్ రోడ్, తూప్రాన్ రోడ్, ముట్రాజ్ పల్లి రోడ్, సంగాపూర్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్ పరిసర ప్రాంతాలలో వాహణాలు తనిఖీ చేయగా, 25 మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా సోమవారం గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ప్రియాంక ముందు హాజరుపరచగా విచారణ చేసి 25 మందికి 26,500 వేల రూపాయల జరిమాన, ఒక వ్యక్తికి రెండు రోజులు జైలు శిక్ష విధించినట్లు ఆయన తెలిపారు. గజ్వేల్ పట్టణానికి చెందిన గజ్బిన్కార్ రమేష్ కు రెండు రోజులు జైలు శిక్షణ విధించినట్లు చెప్పారు. మద్యం సేవించి వాహనాలు నడవద్దని, రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి తెలిపారు.

## మారుతున్న కాలానుగుణంగా విద్యలో మార్పులు తేవాలి



పెబ్బేరు జనవరి 06( తెలంగాణ పత్రిక) పెబ్బేరు పట్టణంలో జడ్పీహెచ్ఎస్ లో సోమవారం రోజు స్కూల్ కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల విద్యాధికారి ఎస్ జయరాములు మాట్లాడుతూ, స్కూల్ కాంప్లెక్స్ లు ఉపాధ్యాయులో ఉన్న సందేహాలను నివృతి పరిచేలా ఉండాలని,ప్రతి ఉపాధ్యాయుడు స్కూల్ కాంప్లెక్స్ మీటింగ్లో పాల్గొనివిద్యలో వివిధ నైపుణ్యాలు నేర్చుకోవాలని, మారుతున్న కాలానుగుణంగా మార్పులకు అనుగుణంగా విద్యలో మేలుకోవాలి నేర్చుకోవాలని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో పెబ్బేరు స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ విష్ణువర్ధన్ రావు,గుమ్మడం కాంప్లెక్స్ హెడ్మాస్టర్ వి.నరసింహారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు


## ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వ్యవసాయ కూలీలకు వరం రైతును రాజు చేయడమే కాంగ్రెస్ లక్ష్యం



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 6 జనవరి 26 నుంచి రైతు భరోసా కింద ఎకరానికి సంవత్సరానికి 12000 చొప్పున అదే విధంగా భూమిలేని నిరుపేద వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద సంవత్సరానికి 12,000 రూపాయల చొప్పున రైతుల అకౌంట్లో వేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయించడం పట్ల గంభీరావుపేట మండల కేంద్రంలోని తెలంగాణ స్థూపం వద్ద సోమవారం రోజున మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు ఈ సంబరాలలో టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు ముఖ్యఅతిథిగా బీసీ ఉద్యమ నేత ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పర్శ హన్మాండ్లు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం మాటకు కట్టుబడి రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి లోబడి హామీలు నెరవేరుస్తుందన్నారు జనవరి 26 నుంచి రైతుల రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలే కాక ఇందిరమ్మ ఇండ్లను అదే విధంగా తెల్ల రేషన్ కార్డులను ఇవ్వాలని క్యాబినెట్ నిర్ణయించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు గత ప్రభుత్వం ప్రచారాలు ఆర్భాటాలు ప్రజలను మభ్యపెట్టాడే తప్ప చేసిన పనులు శూన్యం అన్నారు గత టీఆర్ఎస్ ప్రభుత్వం దోపిడీకి పాల్పడితే కాంగ్రెస్ ప్రభుత్వం బరాబర్ ప్రజాపాలన చేస్తున్నదని పర్శ హన్మాండ్లు అన్నారు



## రైతు భరోసాపై ప్రభుత్వ వైఖరికి నిరసనగా బి ఆర్ఎస్ ధర్నా



నంగునూరు, జనవరి 6 (తెలంగాణ పత్రిక):గత ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా కింద ఎకరానికి రూ. 15,000లు ఇవ్వడంతో పాటు, రైతులందరికీ ఎలాంటి షరతులు లేకుండా రూ.రెండు లక్షల రుణమాఫీ చేయాలని చేస్తూ బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో సోమవారం పాలమాకుల గ్రామంలో రైతులు ధర్నా చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ విరుద్ధంగా రైతులందరికీ రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయకుండానే రుణమాఫీ చేసినట్లు ప్రచారం చేసుకోవడం సరికాదన్నారు. రైతు భరోసా కింద ఏడాదికి రూ. 15,000లను రెండు విడతల్లో ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలో కి వచ్చిన ఏడాది తర్వాత రూ. 12,000లు మాత్రమే ఇస్తామనడం రైతులను మోసగించడమే అని చెప్పారు. వెంటనే ఇలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రూ.రెండు లక్షల రుణమాఫీ చేసి, రైతు భరోసా కింద ఎకరానికి రూ. 15వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం రైతు వేదిక వద్ద వ్యవసాయ విస్తరణ అధికారికి వినతి పత్రం అందజేశారు. బి ఆర్ ఎస్ మండల శాఖ అధ్యక్షుడు అనగోని లింగం గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నాలో బి ఆర్ ఎస్ నాయకులు జాప శ్రీకాంత్ రెడ్డి, రాగుల సారయ్య, దువ్వల మల్లయ్య, కూతురు రాజి రెడ్డి, ఎడ్ల సోమిరెడ్డి, ఎల్లంకి మహిపాల్ రెడ్డి, కమాల్ షరీఫ్, బద్దిపడగ కృష్ణారెడ్డి, సంగు పురేందర్, అనగోని పరశురాములు, కరెడ్ల లక్ష్మారెడ్డి, రంగు రాజు, రఘుపతి, మల్యాల నర్సింలు, బెదురు తిరుపతి, మయోజు చక్రపాణి, వర్దోలు వేణు చక్రవర్తి, వీర్యా నాయక్, ఆకుబత్తిని రాము, బొల్లు తిరుపతి, రేకులపల్లి వెంకట్ రెడ్డి, అయిలయ్య, బిక్షపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి జేఏసీ మహిళా విభాగం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

సిద్దిపేట, జనవరి 6 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట పట్టణ రెడ్డి జె ఏ సి మహిళ విభాగం కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 8వ తేదీన ముగ్గుల పోటీలను సిద్దిపేటలోని హౌసింగ్ బోర్డు హనుమాన్ టెంపుల్ వద్ద నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ ప్రతినిధులు తెలిపారు. రెడ్డి జె ఏ సి మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలు కేశిరెడ్డి శశికళా రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లారం పద్మా రెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షులు ఇర్రి ఉమా రెడ్డి, సింగిరెడ్డి విజయా రెడ్డి, గూడ పద్మా రెడ్డి, మొగ్గుళ్ళ శోభా రెడ్డి, కోలుగురి శోభా రెడ్డి, పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అర్చన రెడ్డి, వంగా శైలజ రెడ్డి మాట్లాడుతూ 8వ తేదీన ఉదయం 11 గంటలకు పోటీలు నిర్వహిస్తామన్నారు. రెడ్డి జె ఏ సి సిద్దిపేట పట్టణ మహిళ విభాగం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ పోటీలలో విజేతలకు బహుమతులు అందజేస్తామని చెప్పారు. మొదటి బహుమతి రూ.రెండు వేల విలువ, రెండవ బహుమతి రూ.ఒక వేయి విలువ, మూడో బహుమతి రూ. 500ల విలువ గల బహుమతులు అందిస్తామన్నారు. సిద్దిపేట పట్టణంలో జరిగే ముగ్గుల పోటీలలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేదలకు రగ్గులు పంపిణీ



తెలంగాణ పత్రిక ఆందోల్ నియోజకవర్గం ( జనవరి 6)జోగిపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. స్థానిక జోగినాథ దేవాలయం వద్ద ఉన్న పేదలకు జోగిపేట మున్సిపల్ కమిషనర్ తిరుపతి, లయన్స్ క్లబ్ జిల్లా కార్యదర్శిలు డాక్టర్ కే. అనంతరెడ్డి, ఆకుల రాంబాబు, జోగిపేట అధ్యక్షులు అల్లే శ్రీకాంత్ చేతుల మీదుగా దుప్పట్లను అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం చలికాలంలో పేద ప్రజలను గుర్తించి దుప్పట్లను పంపిణీ చేయడం అభినందనీయమని ఆయన అన్నారు. జోగిపేట పరిసర ప్రాంతాలలో క్లబ్బు పక్షాన అనేక సేవా కార్యక్రమాలు చేపడుతూ మంచి పేరు తెచ్చుకుంటున్నారన్నారు. సేవా కార్యక్రమాలను నిర్విరామంగా కొనసాగించడం పట్ల క్లబ్బు సభ్యులను ఆయన అభినందించారు. భవిష్యత్తులో అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో క్లబ్బు కోశాధికారి గడ్డమీది సంతోష్, సభ్యులు పి. సంతోష్, ఎం. రాజు, ఎం. మల్లేశం, మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ వినయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి అన్నం పెట్టే రైతన్నను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది

**- మాజీ సర్పంచ్ మన్నెం శ్రీనివాస్ రెడ్డి**
**- కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనలో రైతులను మోసం చేసింది**
**- మండల పార్టీ అధ్యక్షులు ఇరుగు పిచ్చయ్య**



తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జి జనవరి 06 దేశానికి అన్నం పెట్టే రైతన్నను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందనీ మాజీ సర్పంచ్ మన్నెం శ్రీనివాస్ రెడ్డి అన్నారు.బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, హుజుర్నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి ఆదేశానుసారంసోమవారం మఠంపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఇరుగు పిచ్చయ్య వారి ఆధ్వర్యంలో మఠంపల్లి మండల కేంద్రంలో గత ఎన్నికల్లో కాంగ్రెస్ రైతులకు ఎకరానికి 15,000 ఇస్తామంటూ దొంగ హామీలు ఇచ్చి నేడు 12,000 మాత్రమే ఇస్తామన్న తీరుకు నిరసన కార్యక్రమం చేపట్టారు.ఇరుగు పిచ్చయ్య మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజా పాలన పేరుతో ప్రజలను నట్టేట ముంచిందని ముఖ్యంగా రైతులను పూర్తిగా మోసం చేసిందని, గత మ్యానిఫెస్టోలో రైతులకు రైతు భరోసా పేరుతో ఎకరానికి 15,000 ఇస్తామంటూ కల్లబొల్లి మాటలు చెప్పి నేడు 12,000 మాత్రమే ఇస్తామని అది కూడా ఏడాది కాలంగా వాయిదాలు వేస్తూ దేవుళ్లను, పండుగలను అడ్డం పెట్టుకొని కాలం గడుపుతున్నారని, రాష్ట్రంలోని 72 లక్షల మంది రైతులు వీరి మాటలు నమ్మి ఓట్లు వేశారని వారందరినీ నేడు మోసం చేశారని ఈ సందర్భంగా తెలిపారు. గత ప్రభుత్వంలో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు రుణమాఫీ, రైతుబంధు ద్వారా సుమారు లక్ష కోట్ల రూపాయల నగదును ఎటువంటి కొర్రీలు లేకుండా రైతుల ఖాతాలో జమ చేసిందని, నేడు ఈ రేవంత్ సర్కారు మాత్రం నానా కొర్రీలు పెడుతూ 30 లక్షల మంది రైతులకు రైతు భరోసా ఎగవేసే ప్రయత్నం చేస్తుందని పిచ్చయ్య మండిపడ్డారు. మాజీ జడ్పీటిసి బానోతు జగన్ మాట్లాడుతూ.. రైతులు ఆరుగాలం శ్రమిస్తే మిగిలేది ఏమిలేదని కేసీఆర్ దీర్ఘ దృష్టితో ఆలోచించి దేశానికి అన్నం పెట్టే రైతు బాధపడకూడదని వారికి చేతనైనంతగా సాయం చేయడానికి గత ప్రభుత్వంలో రైతుబంధు పేరిట పెట్టుబడి సాయంగా ఎకరానికి పదివేల రూపాయలు నగదును అందించారని అలాంటిది నేడు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పూర్తిగా నట్టేట ముంచిందని మాజీ జడ్పిటిసి వారు విమర్శించారు. మాజీసర్పంచ్ మన్నెం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో రైతు నలుగురికి అన్నం పెట్టే వాడిలా ఉండాలని నలుగురి వద్ద చేయి చాపి అడుక్కునే స్థితికి రావద్దని నాడు కెసిఆర్ బృహత్తర ప్రణాళిక చేపట్టి ఎన్నికల హామీల్లో చెప్పకుండానే రైతు బంధు లాంటి అద్భుతమైన పథకాన్ని తీసుకువచ్చి రైతును రాజును చేస్తే నేడు ఈ మాయమాటల రేవంత్ ఎన్నికల్లో 420 హామీలు ఇచ్చి అన్నింటినీ అమలు చేయకపోగా రైతులని పూర్తిగా దగా చేసి ప్రతి ఏడాది రైతు భరోసా కోసం దరఖాస్తు చేసుకోవాలని తద్వారా రైతులు అడుక్కుతినే వాడిలా చేశారని మండల సీనియర్ నాయకులు మఠంపల్లి మాజీ సర్పంచ్ మన్నెం శ్రీనివాస్ రెడ్డి దుయ్యబట్టారు.ఇట్టి కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ కొమ్ము కరుణా సైదులు, మాజీ సర్పంచ్ కోలాహలం లక్ష్మీనరసింహారాజు, టీక్యా నాయక్, పాండు నాయక్, కొండేటి



సుధాకర్ రెడ్డిలు, మాజీ ఎంపీటీసీ నాగు నాయక్, మండల ఉపాధ్యక్షులు ఇరిగేల వెంకటరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ జాల కిరణ్ యాదవ్, మండల సీనియర్ నాయకులు కోటా నాయక్ అయ్యప్ప మండల బిసి సెల్ అధ్యక్షులు ఎల్లావుల నాగయ్య , మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పల్లె మట్టయ్య , వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు పిండిప్రోలు రామచంద్రయ్య బత్తుల సైదయ్య మండల నాయకులు ఇమ్మానుయేలు, బాబు నాయక్, షేక్ నబి, ఆరల నాగరాజు, కస్తాల మట్టయ్య, కాస్తాల వీరస్వామి మరియు పలువు రైతులు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈవీఎం భద్రత కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



జనవరి 6(తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం పట్టణంలోని ఈవీఎం గోదాం సెంటర్ ను జిల్లా కలెక్టరు సత్య ప్రసాద్ అదనపు కలెక్టర్ బి ,ఎస్ లత తో కలిసి పరిశీలించారు.అనంతరం ఈవీఎంల భద్రత ప్రతిసారి చేసే తనిఖీలో భాగంగా ఈరోజు సందర్శించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో, అదనపు కలెక్టర్ బి ఎస్ లత, ఆర్డిఓ మధు సుదన్, ఈవీఎం సిబ్బంది,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ఏంజిఓస్ కాలని ఆర్చి ప్రారంభోత్సవం

**- మంత్రి ఉత్తమ్ సహకారంతో హుజూర్ నగర్ అభివృద్ధి**





తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జి జనవరి 06హుజూర్ నగర్ మూడో వార్డు లో ఎన్జీవోఎస్ కాలనీ ఆర్చి మరియు నేమ్ బోర్డు ప్లేట్స్ ప్రారంభోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని హుజూర్ నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాముల శివారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్ కుమార్ దేశ్ ముక్, ,వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డిశరణి, మూడో వార్డు ప్రజలచే రిబ్బన్ కట్ చేసి ఆర్చి తో పాటు చైతన్య స్కూల్ బజారులో చైతన్య నగర్ ఆర్చి శంకుస్థాపన శిలాఫలకాన్ని కూడా ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి వారి ఆశీస్సులతో హుజూర్నగర్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి మూడో వార్డ్ నీ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని అభివృద్ధి చేస్తున్నారని, మూడో వార్డు హుజూర్ నగర్ లో కొత్తగా ఏర్పడ్డ కాలనీ కావడంతో కొత్తగా అన్ని రోడ్లు, డ్రైనేజీలు కూడా అభివృద్ధి చేయాల్సిన పరిస్థితులు ఉన్న నేపథ్యంలో 2020 సంవత్సరంలో మూడో వార్డు ప్రజల తరపున కౌన్సిలర్ గా ఎన్నికై అతి తక్కువ కాలంలోనే సిసి రోడ్లు,డ్రైనేజీలు పూర్తి చేయడం హర్షించదగ్గ విషయమని , హుజూర్ నగర్ లో మొట్టమొదటిసారిగా ప్రతి వీధికి రోడ్డు నెంబర్లు ఏర్పాటు చేసిన ఘనత కూడా సంపత్ రెడ్డికే దక్కుతుందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ కొమ్ము శ్రీను ఓరుగంటి నాగేశ్వరరావు, ములకలపల్లి రామ్ గోపి, వేముల వరలక్ష్మి నాగరాజు, చిలక బత్తిని సౌజన్య ధనుంజయ్, బోల్లెద్దు జైల్ ధనమ్మ, ఫణి రెడ్డి, వెల్దండ సరిత వీరారెడ్డి, త్రివేణి, కారింగుల విజయ వెంకటేశ్వర్లు, కుంట సైదులు ఉపేంద్ర, అట్లూరి మంజుల హరిబాబు, గాయత్రి భాస్కర్ అమర బోయిన సతీష్, జక్కుల వీరయ్య, ఎడ్ల విజయ్, యరగాని గురవయ్య ,గంగరాజు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బచ్చలకూరి బాబు, జక్కుల మల్లయ్య, మోదాల సైదులు, రామ్మూర్తి,లాలు, బెల్లంకొండ వెంకటనారాయణ, నందిగామ శ్రీను, కిరణ్, తేజావత్ రవి నాయక్ ,తేజావత్ సైదులు నాయక్, కంకణాల పుల్లయ్య,ముశం సత్యనారాయణ,బొడ్డు గోవిందరావు, బెల్లంకొండ వెంకట్ నారాయణ ,ఎస్వి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు సులువ చంద్ర శేఖర్, రెడపంగు రాము ,దగ్గుబాటి బాబురావు, కస్తాల సైదులు, కస్తాల రవీందర్ ,పిల్లి శివ, పార సాయినాయుడు కుక్కడపు సాయి, గుంజ గౌతం ,జయంత్, గోపి నాయుడు, గడ్డం అంజయ్య, వీరేష్ శ్రీనివాస్ రెడ్డి, గుండు నరేష్ ,బచ్చలకూర కృష్ణ వార్డు ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# స్నేహమంటే ఇదేరా...



మల్లాపూర్ జనవరి 6 2025 (తెలంగాణ పత్రిక) స్నేహమంటే బతికున్నప్పుడే కాదు మరణించిన తర్వాత కూడా నీతో మేమున్నామని బాధిత కుటుంబానికి ఆసరాగా నిలిచి పలువురి చేత కృతజ్ఞతలు అందుకున్నారు మల్లాపూర్ మండలానికి చెందిన స్నేహితులు.వివరాల్లోకి వెళితే మండల కేంద్రంలో రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన రామ నర్సయ్య కుటుంబానికి తనతో చదువుకున్న 2000-2001 %బూజ% బ్యాచ్ స్నేహితులు రామ నర్సయ్య కుటుంబానికి 58000/- ఆర్థిక సాయం అందించి అండగా నిలిచారు..భవిష్యత్తులో వారి ముగ్గురి పిల్లల చదువుకు ఏదైనా అవసరాలు ఉన్న అండగా ఉంటాం అని హామీ ఇచ్చారు..రామ నర్సయ్య మృతితో ఒక మంచి స్నేహితున్ని కోల్పోయామని బాగోద్వేగానికి లోనయ్యామని అన్నారు..

# కెనాల్ బౌండ్రి స్థలాన్ని కబ్జా చేసిన వారిపై చట్టరిత్య చర్యలు తీసుకోవాలి

**- సిపిఐ నాయకులు డిమాండ్**

కోటగిరి (తెలంగాణ పత్రిక )జనవరి 6.ఇరిగేషన్ స్థలాన్ని కబ్జా చేసిన వారిపై చట్టరీత్య చర్య తీసుకోవాలని తాసిల్దార్ ఆఫీస్ ముందు సిపిఐ ధర్నా చేస్తూ కోటగిరి మండల కేంద్రంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో కోటగిరి తాసిల్దార్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు. సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని జూనియర్ అసిస్టెంట్ అందజేశారు. అనంతరం ఈ ధర్నాని ఉద్దేశిస్తూ సిపిఐ మండల కార్యదర్శి విట్టల్ గౌడ్ బాన్సువాడ ఇన్చార్జి దుబాస్ రాములు మాట్లాడుతూ..... నిజాంసాగర్ కెనాల్ 28/1/2 కెనాల్ బోండ్రిని స్థలాన్ని దర్జాగా కబ్జా చేసి నిర్మాణం చేపడుతున్న విషయం పై సిపిఐ బృందం గత వారం కిందట కబ్జాకు గురైన స్థలాన్ని సిపిఐ బృందం సందర్శించడం జరిగింది. ఈ విషయంపై ఇరిగేషన్ ఏఈ సత్యనారాయణకు కబ్జా స్థలంపై వివరాలను తెలిపామని అన్నారు. వారం గడిచిన బోండ్రి స్థలంపై ఆక్రమించిన వ్యక్తిపై చర్య తీసుకోకపోవడం ఏమిటని ప్రశ్నించారు.? ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యం కళ్ళ ముందు కనబడుతుందని అన్నారు. బస్టాండ్ పక్కన ఉన్న కోట్ల విలువ చేసే ఇరిగేషన్ కెనాల్ బోండ్రి భూములను దర్జాగా కబ్జా చేసి పట్టపగలు పహరి నిర్మించిన ఇరిగేషన్ అధికారులు స్పందించకపోవడం బాధాకరమని అన్నారు. ఇరిగేషన్ నిబంధన ప్రకారం కెనాల్ నుండి 33 ఫీట్లు రోడ్డు ఉంటుంది రైతులకు పొలాలకు నీళ్లు వెళ్లే సమయంలో జెసిబి ద్వారా పొదలను చెత్తను తీసి తీసేయడానికి రోడ్డు ఉపయోగపడుతుందన్నారు. స్థలాన్ని కబ్జా చేసుకుని నిర్మాణం చేపడితే రేపు రైతాంగానికి ఇబ్బందులకు గురి అవుతారని సిపిఐ నాయకులు అన్నారు. ఇప్పటికైనా ఇరిగేషన్ అధికారులు స్పందించి కబ్జా స్థలం కబ్జా చేసి గోడ నిర్మించిన వ్యక్తిపై చట్టరీత్య చర్య తీసుకొని ఇరిగేషన్ కెనాల్ బోండ్ ని కాపాడి రైతాంగానికి న్యాయం చేయాలన్నారు. ఈ సమస్యపై బోధన్ సబ్ కలెక్టర్ వినతిపత్రం ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్ల గంగాధర్ కొత్తపల్లి మారుతి సిపిఎం పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# తప్పిపోయిన చిన్నారులు మాక్లూర్ పిఎస్ లో ఉన్నారు



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి06అభం శుభం తెలియని ఇద్దరు చిన్నారులు తప్పిపోయి మాక్లూర్ పోలీస్ స్టేషన్ లో ఉన్నారు. ఆ చిన్నారుల తల్లిదండ్రులు ఆందోళనకు గురి కాకుండా మాక్లూర్ ఎస్సైని సంప్రదించి తమ పిల్లల్ని తీసుకెళ్లాలని ఎస్ఐ కోరుతున్నారు. ప్రస్తుతం పిల్లల క్షేమంగా ఉన్నారని, వారి తల్లిదండ్రుల పేర్లు, వివరాలు వెల్లడించడం లేదని పోలీసులు తెలిపారు.

# తెలంగాణ రాష్ట్ర రైతులకు మద్దతుగా రాజీవ్ చౌరస్తాలో బీఆర్ఎస్ మహాధర్నా....





పాలకుర్తి,జనవరి06 (తెలంగాణ పత్రిక):రాష్ట్ర మాజీ మంత్రి,పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు పాలకుర్తి మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల పార్టీ మండల అధ్యక్షులు పసునూరి నవీన్ ఆధ్వర్యంలో రైతులకు మద్దతుగా మహాధర్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మాట్లాడుతూ...ఎన్నికల ముందు ప్రతీ రైతుకు రైతు భరోసా సాయం కింద ఎకరాకు రూ.15,000 ఇస్తానని హామీ ఇచ్చి, నేడు అధికారం లోకి వచ్చాక ఎకరాకు రూ.12,000 మాత్రమే ఇస్తామంటూ మాట మార్చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసన తెలుపుతూ ఇప్పటి వరకు ప్రతి రైతుకు రైతు భరోసా కింద ఎకరాకు 17,500 బాకీ పడ్డ రూపాయలను వెంటనే విడుదల చేయాలి.ఇచ్చిన ప్రతీ మాట తప్పుతూ, ప్రతీ హామీని విస్మరిస్తూ.. కాంగ్రెస్ అంటేనే మోసం, దగా నయవంచన అని మళ్ళీ మళ్ళీ నిరూపించు కుంటుందని అన్నారు.రైతులకు కాంగ్రెస్ పార్టీ చేసిన మోసానికి వ్యతిరేకంగా, రైతాంగానికి సంఘీభావం తెలుపుతూ పాలకుర్తి రాజీవ్ చౌరస్తాలో రైతులతో కలిసి నిర్వ హించారు.ఈ కార్యక్రమంలో బొబ్బల అశోక్ రెడ్డి, కారు పోతుల వేణు గౌడ్,కటారి పాపారావు,ధారావత్ యాకుబ్ నాయక్,దార శంకరయ్య,మాజీ వైస్ ఎంపీపీపుస్కూరి కలింగారావు,మాటూరి యాకయ్య,లావుడియా దేవేందర్,కడుదుల కరుణాకర్ రెడ్డి,భానోతు మహేందర్ నాయక్,కత్తి సైదులు,గడ్డం కిరణ్,ఎండి నాజర్,జలగం అంజయ్య,దిండిగాల వెంకన్న,ఒంటెల మహేందర్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు,లాకవత్ వెంకట్ నాయక్ లాకావత్ సురేష్ నాయక్,ఇంతల కృష్ణవివిధ గ్రామాలపార్టీ ముఖ్య నాయకులు,యూత్ నాయకులు సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కండ్లపల్లి మోడల్ స్కూల్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సంజయ్...

జనవరి 6 తెలంగాణ పత్రిక జగిత్యాల రూరల్ జగిత్యాల రూరల్ మండలం కండ్లపల్లి మోడల్ స్కూల్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్. అనంతరం మోడల్ స్కూల్ ను సందర్శించి వసతి సౌకర్యాలను విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు.మోడల్ స్కూల్ లో ప్లేగ్రౌండ్ ,డైనింగ్ హాల్,స్ట్రీట్ లైట్ లను ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేయగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఏర్పాటుకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సరిత దేవి,ఎమ్మార్వో శ్రీనివాస్,ఎంపిడిఓ రమాదేవి,%ణజు% మిలింద్ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# 'వండర్'రికార్డు బుక్‌లో సింగర్ "నరేష్"..

(తెలంగాణ పత్రిక)నెల్లికుదురు జనవరి 6: మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం వావిలాల గ్రామానికి చెందిన జానపద కళాకారుడు, నేషనల్ కళాశ్రీ బిరుదు గ్రహీత బాసంపెల్లి నరేష్ వండర్ జీనియస్ ఆఫ్ రికార్డ్ బుక్ కు ఎంపికయ్యారు.ఖమ్మం జిల్లా కేంద్రంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో"జయహో జానపదం పల్లె పాట'కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా 50 మంది పాల్గొన్నారు.6 గం.లపాటు ఆదివారం రాత్రి దాకా నిరాఘాటంగా సాగిన కార్యక్రమంలో నరేష్ అద్భుత గానం చేసి సభికులచే ఔరా అనిపించుకున్నాడు. దీంతో ఆయనను వండర్ జీనియస్ బుక్ ఆఫ్ రికార్డులో నమోదు చేశారు.సంస్థ వ్యవస్థాపక అధినేత బింగి నరేందర్ గౌడ్ చేతుల మీదుగా నరేష్ ను సన్మానించి రికార్డ్ సర్టిఫికెట్ అందజేశారు. ఈ సందర్భంగా పురస్కార గ్రహీత నరేష్ మాట్లాడుతూ.. తాను చిన్ననాటి నుంచి కష్టపడి పాటే ప్రాణంగా భావిస్తూ పలు ప్రదర్శనల్లో పాల్గొని ఎన్నో అవార్డులు పొందానని,



వండర్ జీనియస్ ఆఫ్ రికార్డులో చోటు తగ్గడం సంతోషంగా ఉందన్నారు.కాగా ఆయన స్వగ్రామం వావిలాలతోపాటు మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# వంగవీటి చంద్రకళకు ఘన నివాళి..

తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జి జనవరి 06 హుజూర్నగర్ పట్టణ ప్రముఖులు అవోపా మాజీ అధ్యక్షులు , తెలంగాణ జేఏసీ మాజీ అధ్యక్షులు స్వర్గీయ వంగవీటి హనుమంతరావు వారి సతీమణి వంగవీటి చంద్రకళ సోమవారం తెల్లవారుజామున హుజూర్నగర్ పట్టణంలోని తన నివాసంలో స్వర్గస్తులైనారు. వారి మృతికి హనుమంతు రావు చిన్న నాటి మిత్రులు నివాళులర్పిస్తూ ఆమె జీవితం ఎందరో ఆదర్శప్రాయమని గెల్లి అప్పారావు పెండ్యాల నాగరాజు కామిశెట్టి రవిగారు కామిశెట్టి నందయ్య, గుండా రమేష్, బూరుగు శ్రీనివాస్, పోలిశెట్టి నరసింహారావు, జూలకంటి ఉపేందర్, శ్రీనివాస్ మరియు పదవ తరగతి (1987,88 )మిత్రులు పాల్గొన్నారు.



# అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి జ్యోతిరావు పూలే జాతీయ ఐకాన్ అవార్డ్

**- ప్రధానోత్సవానికి దరఖాస్తుల ఆహ్వానం ...**



జగిత్యాల జనవరి 6(తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి): అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ప్రథమ భారతీయ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పులే 194 వ జయంతి మరియు అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఐదవ వార్షికోత్సవ సందర్భంగా జాతీయస్థాయి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ ఎస్ సరోజనమ్మ తెలిపారు. ఈ సందర్భంగా సరోజనమ్మ మాట్లాడుతూ తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల్లో గల సామాజిక సేవ చేసే దృక్పథం కలిగిన ప్రతి ఒక్కరికి సకల మర్యాదలతో సన్మానం చేస్తూ వారిని రవీంద్ర భారతి, మెయిన్ హాల్, హైదరాబాద్ లో జనవరి 20 వ తేదీ సోమవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు అవార్డు ప్రధాన ఉత్సవం జరుగుతుందని తెలిపారు. ఈ అవార్డ్స్ కు సంఘ సంస్కర్తలు, సినిమా నటులు, ఉపాధ్యాయులు, రైతులు, విద్యావేత్తలు, ఉద్యమకారులు, కళాకారులు, సాహితీవేత్తలు, న్యాయవాదులు, కులవృత్తులు, టీవీ కళాకారులు, పండితులు, పురోహితులు, జ్యోతిష్కులు, మిమిక్రీ కళాకారులు, పర్యావరణవేత్తలు, దర్శకులు, ప్రొడ్యూసర్లు, ప్రొఫెసర్లు, డ్రైవర్లు, కండక్టర్లు, గాయకులు, నాట్య మరియు స్టేజి కళాకారులు, స్టంట్ మరియు కరాటే మాస్టర్లు మరియు ఇతర అన్ని కళలు నైపుణ్యం కలిగిన ప్రతి ఒక్కరికి మేము సకల మర్యాదలతో సన్మానం చేసి జాతీయస్థాయి పురస్కారం ఇచ్చుటకు నిర్ణయించినాము నిర్ణిత ఫారం తగు డాక్యుమెంట్స్ తో జనవరి 12-01-2024వరకు నీ ఫోన్ నెంబర్ కు6302908528 కు దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు.

# రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**- రెండు లక్షల రుణమాఫీ రైతులకు పూర్తి స్థాయిలో చేయలేదన్న బీజేపీ నాయకులు**

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జనవరి, 06) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రం లో బిజెపి బోయినిపల్లి మండల శాఖ అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి, పత్రికా సమావేశం నిర్వహించి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఎకరానికి రైతు భరోసా 15 వేల రూపాయలు ఇస్తామని చెప్పి, నిన్నటి రోజున కాంగ్రెస్ ప్రభుత్వం ఎకరానికి 12 వేల రూపాయలు ఇస్తామని చెప్పి చెప్పడం కాంగ్రెస్ ప్రభుత్వ మోసానికి నిదర్శమని, కౌలు రైతులకు కూడా 15000 రూపాయలు ఎకరానికి ఇస్తామని అదేవిధంగా రైతుకూలీలకు కూడా 12000 రూపాయలు ఇస్తానని, రైతులకు రెండు లక్షల రూపాయలు రైతు రుణమాఫీ చేస్తానని, రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయలేదని, రైతులను మోసం చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఏవైతే వాగ్దానాలు ఇచ్చిందో అది నెరవేర్చాలని అన్నారు, ఈ కార్యక్రమంలో బిజెపి చొప్పదండి నియోజకవర్గ కన్వీనర్ ఉదారి నరసింహ చారి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఎడపల్లి పరశు రాములు, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు బొంగాని అశోక్ గౌడ్, బిజెపి మండల ఉపాధ్యక్షులు మారం ఉ





పేందర్, రేండ్ల మహేందర్, కిసాన్ మోర్చా మాజీ మండల అధ్యక్షులు జువ్వెంతుల శ్రీనివాసరెడ్డి, బిజెపి నాయకులు తిరుపతిరెడ్డి, భూత్ అధ్యక్షులు గంగాధర్ చారి, సావనపల్లి అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఉత్తమ జిల్లా అధ్యక్షుడి అవార్డు అందుకున్న సంజీవ్ కుమార్...

సుల్తానాబాద్, జనవరి-06 (తెలంగాణ పత్రిక): లయన్స్ క్లబ్ ఉత్తమ జిల్లా అధ్యక్షుడిగా మాటేటి సంజీవ్ కుమార్ ఎంపికయ్యారు. ఆదివారం లయన్స్ ఇంటర్నేషనల్ రీజియన్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో లయన్ ప్రొఫెసర్ వేణుగోపాల్ రెడ్డి వైస్ ఛాన్సర్ కాకతీయ, పాలమూరు యూనివర్సిటీ చేతుల మీదుగా పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పట్టణానికి చెందిన లయన్స్ క్లబ్ అధ్యక్షులు మాటేటి సంజీవ్ కుమార్ ఉత్తమ జిల్లా అధ్యక్షుడి అవార్డును అందుకున్నారు. ఉత్తమ జిల్లా లయన్స్ క్లబ్ అవార్డు అందుకోవడం,అలాగే ఉత్తమ జిల్లా కోశాధికారిగా పూసాల సాంబమూర్తి అవార్డు అందుకున్నారని మాటేటి సంజీవ్ కుమార్ తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవ చేయడంలో సదా ముందు వరుసలో ఉంటుందని, అవార్డు అందుకోవడం ఆనందంగా ఉందని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు ఉత్సాహాన్ని ఇచ్చిందని



తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు జూలూరి అశోక్,ఆడెపు సదానందం,జూపల్లి తిరుమల్ రావు,ఎరబల్లి సుధీర్ రావు,పల్లా అనిల్,హరహ చక్రవర్తి,నోముల వేణు గోపాల్,నరేందర్,కోడూరి సతీష్,కోడూరి వెంకటేశం,సతీష్,దాసరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించండి





**-ఇందిరమ్మ ఇళ్ల సర్వే పూర్తి చేయండి**
**-వచ్చే వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు ప్రణాలికలు సిద్ధం చేయాలి**
**-జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 6:ప్రజావాణిలో వచ్చిన అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పలు సమస్యలపై జిల్లాలోని ప్రజలు సమర్పించిన అర్జీలను పరిశీలించి వాటిపై చర్యలు చేపట్టాలని తెలిపారు. భూ సమస్యలు, రైతు భరోసా, పెన్షన్లు, ఇతర సమస్యలపై అర్జీలను సమర్పించారు. ఈ రోజు (96) దరఖాస్తులు రావడం జరిగిందని తెలిపారుఇందిరమ్మ ఇండ్ల సర్వే ను వేగవంతం చేయాలని, ఇప్పటికే సర్వే చేసిన వివరాల్లో రూఫ్ వివరాలు, గోడల వివరాలు పరిశీలించాలని అన్నారు. ఇంతకుముందు ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ లు, దివ్యంగుల లబ్ధిదారులకు పంపిణీ చేసిన రెండు పడక గదుల ఇళ్లు వివరాలు రేపటి లోగా సమర్పించాలని ఎంపీడీఓ లను కలెక్టర్ ఆదేశించారు. కామారెడ్డి మున్సిపల్ పరిధిలో ఇండ్ల సర్వే త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు.వచ్చే వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా గ్రామాల్లో ముందస్తు ప్రణాలికలు సిద్ధం చేయాలని అన్నారు. గత వేసవి కాలంలోని సమస్యలు దృష్టిలో ఉంచుకొని వచ్చే వేసవి లో త్రాగు నీటి సమస్యలు రాకుండా అద్దె బోర్లు పరిశీలించాలని తెలిపారు. గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగించాలని, మురికి కాల్వల్లోని చెత్తను తొలగించాలని, మురికి కాలువల్లోని నీరు రోడ్ల పైకి రాకుండా చూడాలని తెలిపారు. వేసవిలో మొక్కలకు వాటరింగ్ నిర్వహించాలన్నారు. ఆస్తి పన్ను వంద శాతం వసూలు చేయాలనీ తెలిపారు. నర్సరీల్లో మొక్కలను వందశాతం సంరక్షించాలని తెలిపారు. డ్రై డే ఫ్రై డే కార్యక్రమాలు నిర్వహించాలని, రెసిడెన్షియల్ స్కూల్, వసతి గృహాల్లో నీటి ఎద్దడి రాకుండా చూడాలని తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు వారి క్షేత్ర పర్యటనలో అన్ని అంశాలపై సమీక్షించాలని, పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ రంగనాథ్ రావు, జడ్పీ సీఈవో చందర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నిరుత్సాహంలో రైతులు ముఖ్యమంత్రికి వినతి

మల్లాపూర్ జనవరి 6 2025 తెలంగాణ పత్రికమల్లాపూర్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు ప్రభుత్వం అందిస్తున్న రైతు రుణమాఫీ నిబంధనలతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఆర్థిక పరిస్థితుల వల్ల భార్యాభర్తల పేరిట ఏదైనా బంగారం లోను ఉంటే రుణమాఫీ వర్తించడం లేదని దీనితో చాలా నిరుత్సాహం నకు గురవుతున్నామని ఆశించిన రైతుల కుటుంబాల్లో రుణమాఫీ వర్తించడం లేదని దయచేసి ముఖ్యమంత్రి దీనిని పరిగణలోకి తీసుకొని ప్రతి కుటుంబంలో ఒకరికి రెండు లక్షల రుణమాఫీ అయ్యేలా చూడాలని అదేవిధంగా మండలంలోని రైతులందరికీ పంట బీమా పథకాన్ని వెంటనే అమలు చేయాలని మండలంలోని తహసిల్దార్ కు కు వినతిపత్రం అందజేశారు.



# దేవునిపల్లి పాఠశాల విద్యార్థులకు బూట్ల వితరణ

**- మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియా చంద్రశేఖర్ రెడ్డి**

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 6: సోమవారం కామారెడ్డి పట్టణంలోని దేవునిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భారతి శ్రీవారి ఎస్.సి.ఎస్. ఆధ్వర్యంలో, 400 మంది విద్యార్థులకు మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం ఇందుప్రియ చేతుల మీదుగా బూట్ల పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో, ట్రస్ట్ చైర్మన్ భారతి శ్రీవారి, స్థానిక వార్డ్ కౌన్సిలర్, కాసర్ల గోదావరి స్వామి, స్కూల్ హెడ్మాస్టర్, గంగా కిషన్, ఉపాధ్యాయులు, జంగం శ్రీశైలం, శ్రీనివాస్, సాయిలు, కరుణ, మానస, సుష్మ తదితరులు పాల్గొన్నారు.



# గంజి గుమాస్తల సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 6: కామారెడ్డి జిల్లా కేంద్రంలోని గంజిలో గుమస్తాలుగా పనిచేస్తున్న వారు తమ నూతన కార్యవర్గాన్ని సోమవారం జిల్లా కేంద్రంలోని గంజి వర్తక సంఘం కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసుకొని నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా లక్డే మోహన్ రావు, ఉపాధ్యక్షులుగా ఏ రాజేందర్రావు, కార్యదర్శిగా గోపు సంతోష్, సహాయ కార్యదర్శిగా పయ్యావుల శ్రీనివాస్, కోశాధికారిగా పాత ప్రకాష్, కార్యవర్గ సభ్యులుగా ఏలేష్ యాదవ్, ఆర్మిటీ సంజీవరెడ్డి, దేవుని వెంకటేశం, ఆకుల రవీందర్, కళాలి లక్ష్మారెడ్డి, రాజిరెడ్డి, కె చంద్రమౌళి,



అంజయ్య తదితరులను ఎన్నుకున్నారు.ఇ కార్యక్రమం లో సభ్యులు ఎల్లష్, గంగరాజు, బాపురావు, రాజీ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లా ఆర్డీఓకు వినతి పత్రం



- బిజెపి నాయకులు అక్కపెల్లి రవీందర్

కొడిమ్యాల జనవరి 06.తెలంగాణ పత్రికకొడిమ్యాల మండలం చెప్యాల గ్రామ శివారులో డి.3ఎల్ .ఇరిగేషన్ నీటి కాలువ పారకం లేనందున తక్షణమే నీరు అందించుట గూర్చి కొడిమ్యాల మండలం చెప్యాల గ్రామ శివారులో గ్రామ ప్రజలకు రైతులకు నీరు అందించేందుకు గాను ఇరిగేషన్ అధికారుల పర్యవేక్షణలో కాలువ తీయడం జరిగింది.కానీ అట్టి కాలువకు గత సంవత్సరం నుండి నీరు అందించకపోవడం మూలన కొందరు అట్టి కాలువను కూడపడం జరిగింది.అట్టి కాలువ పైన ఇరిగేషన్ అధికారుల పర్యవేక్షణ కొరవవడం మూలన కాలువ క్రింద రైతులు పంట పొలాలు సాగు చేసుకొనే 200 మంది రైతులు నీరు అందక నీటి పారకం లేక సాగుచెయ లేకపోవడం మూలన రైతులు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే అట్టి కాలువను పరిశీలించి మరమ్మతులు చేసి కాలువ భూమి ఆక్రమణ జరుగకుండా చూస్తూ రైతులకు నీరు అందించి రైతులను ఆదుకోవాలని కోరుతున్నాము. సంబంధిత ప్రభుత్వ అధికారులకు ప్రజా ప్రతినిధులకు సంవత్సరాల తరబడి చెప్పిన ప్రయోజనం లెకుండా ఉన్నది. సంబంధిత ప్రభుత్వ అధికారులు పరిశీలన జరపాలని బిజెపి నాయకులు కోరారు.లేనిచో బా.జ.పా గ్రామశాఖ ఆధ్వర్యంలో రైతులతో పెద్ద ఎత్తునధర్నా చేపడుతాము.కావున పై విషయం పై తక్షణ చర్య తీసుకోని రైతులకు న్యాయం చేయగలరని ప్రార్థన.కొడిమ్యాల మండలం అక్కపల్లి రవీందర్ బిజెపి నాయకులు .

## ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు ప్రజలందరికి అందించాలి...

- రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించాలి....

- మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి..

మంగపేట,జనవరి,03 (తెలంగాణ పత్రిక)సోమవారం రోజునా మంగపేట మండల రాజుపేట గ్రామం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల ముఖర్జీ ఇంటి వద్ద గ్రామ అధ్యక్షులు పొట్రూ సమ్మయ్య ఆధ్వర్యంలో కాంగ్రేస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమిక్ష సమావేశంలో భాగంగా మంత్రివర్యులు సీతక్క ఆదేశాల మేరకు డీసీసీ అధ్యక్షులు పైడకుల అశోక్ సూచనల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు అఖినేపల్లి మల్లారం నుండి చుంచుపల్లి గ్రామం లోని ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించగా ఈ సమావేశ ముఖ్య ఉద్దేశం కాంగ్రెస్ పార్టీని మరింతా ముందుకు తీసుకెళ్లి ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలనీ అదేశం అందుకు కానీ మండల టీసీ పరిధి లోని క్లస్టర్ల వారిగా ఒక్కో క్లస్టర్ కు ఆరు నుండి ఎనిమిది మంది వరకు ఇంచార్జి లను నియమించిన మంగపేట మండల కాంగ్రెస్ నాయకులు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కోసం ముందుకు తీసుకువెళ్లాలి అందుకోసం ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ సైనికుల్లా పని చేయాలనీ సూచించారు అదే విధంగా ప్రజా ప్రభుత్వం చేస్తున్నటువంటి ప్రజా పాలన అభివృద్ధి పనులను ప్రజల సంక్షేమ పథకాలను పల్లెల్లోకి తీసుకెళ్లి ప్రజలకు వివరించాలి అదేవిధంగా ములుగులో గడిచిన సంవత్సర కాలంలోనే కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చాక మల్లంపల్లి నూతన మండలంగా ఏర్పాటుచేసి ఏటూరునాగారం రెవిన్యూ డివిజన్ గా చేసి ములుగు మండలాన్ని మున్సిపాలిటీగా చేసి ములుగు బస్సు డిపో ఏర్పాటు చేసి ములుగు అభివృద్ధి బాటలో ముందుగా ఉంది రాబోయే రోజుల్లో మరెన్నో అద్భుతాలు జరుగుతాయి కాంగ్రెస్ పార్టీ మరింత ముందుకు తీసుకోవడం కోసం ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలని అదే విధంగా రాబోయే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నుంచి ప్రతి ఒక్కరు నడుం బిగించి ఒక్క స్థానం కూడా ఇతర పార్టీలకు ఇవ్వకుండా ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో కాంగ్రెస్ జెండా ఎగిరే



విధంగా ముందుకు వెళ్లాలని సూచించి కాంగ్రేస్ పార్టీ ముందు ముందు మరింత బలోపేతం కోసం నాలుగు టీసీ పరిధిలో టీసీల ప్రకారం క్లస్టర్లను నియమించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు,జిల్లా కాంగ్రెస్ నాయకులు, అన్ని అనుబంధ సంఘాల అధ్యక్షులు, మరియు నాయకులు, యూత్ నాయకులు,గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, మండల సీనియర్ నాయకులు సీతక్క కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ పోటిల్లో పాల్గొననున్నాకోరా జాన్సన్ విద్యార్థి

కొడిమ్యాల జనవరి 06.తెలంగాణ పత్రిక.జిల్లాస్థాయి 52.వ రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శన 2025 పోటీల్లో కరీంనగర్ జిల్లాకు చెందిన కోరా జాన్సన్ పాఠశాలలో చధువుతున్న విద్యార్థులు పాల్గొన్న విషయం విధితమే అందులో అత్యున్నత ప్రతిభకనబరిచి జిల్లా స్థాయి మొదటి బహుమతిని పి.అక్షయ్‌కుమార్ గెలుచుకున్నాడు ఈ నెల 7 నుండి 9 వరకు జరుగనున్న మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల మండలం ఎస్.వి.కె. ఎం పాఠశాలలో జరుగనున్న రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొనడానికి వెళ్తున్న అక్షయ్ కుమార్ అనే విద్యార్థిని పాఠశాల చైర్మన్ మహిపాల్ రెడ్డి,డైరెక్టర్లు వరప్రసాద్,రాంరెడ్డి,సింహాచలం హరిక్రిష్ణ,వంగళ సంతోష్ రెడ్డి విద్యార్థికి శుభాకాంక్షలు తెలుపుతూ పుష్ప గుచ్చం మెమెంటోలతో సత్కరించారు.తగిన మార్గదర్శకాలు ఇచ్చిన ఉపాధ్యాయురాలికి ప్రోత్సాహం అందించిన తల్లిదండ్రులకు



అభినందనలు తెలియచేశారు.ఇలాంటి వైజ్ఞానిక ప్రదర్శనలు పిల్లల్లో నైపుణ్యాన్ని నేర్పరితనాన్ని సామాన్యశాస్త్రం పట్ల ఆశక్తిని పెంపొందిస్తాయని పాటశాల యజమాన్యం పేర్కొన్నారు.

## జగిత్యాల జిల్లా జాతీయస్థాయికి ఎంపిక కావాలి

- అడిషనల్ కలెక్టర్ గౌతంరెడ్డి

జగిత్యాల జనవరి 6(తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి): గత నెలలో స్థానిక ఓల్డ్ హై స్కూల్ జగిత్యాల లో జరిగిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ మరియు ఇన్స్పైర్ అవార్డ్స్ ప్రదర్శనలలో ఎంపికైన 22 మంది మంది విద్యార్థులు ఈనెల 7 నుండి 9 వరకు మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల లో జరుగుచున్న రాష్ట్రస్థాయి రాజ్య స్తరీయ బాల వైజ్ఞానిక ప్రదర్శన , రాష్ట్ర ఇన్స్పైర్ అవార్డుల ప్రదర్శన లో పాల్గొనుటకు వెళుతున్న విద్యార్థుల బస్సుకు అడిషనల్ కలెక్టర్ గౌతంరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రస్థాయి ప్రదర్శనలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికై మన జగిత్యాల జిల్లాకు గుర్తింపు తేవాలని వారు కోరారు .ఈ సందర్భంగా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాము ,సైన్స్ ఆఫీసర్ రాజశేఖర్ ,సెక్టోరియల్ ఆఫీసర్ రాజేష్, డిసిఇబి సెక్రెటరీ మురళీ, మనోహర చారి, పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల శాఖ అధ్యక్షులు ఆనంద్ రావు గైడ్ టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి



- జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు..

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 06ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 122 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ అంకిత్, డీఆర్డీఓ సాయాగౌడ్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, మెప్మా పీ.డీ రాజేందర్, ఇంచార్జ్ డీపీఓ శ్రీనివాస్, బోధన్ ఏసీపీ శ్రీనివాస్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## దత్తత గ్రామం పై ప్రత్యేక శ్రద్ధ చూపిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం....

- పొలాలకు నీటి విడుదల గురించి రైతులను ఇబ్బంది పెట్టకూడదని అధికారులను హెచ్చరించిన- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జనవరి, 06)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం లో గత రెండు రోజుల క్రితం మల్లాపూర్, మాన్వాడ, కొత్తపేట, రైతుల కోసం మిడ్ మానేరు నీటి విడుదల చేసే విషయం గురించి కలవడం జరిగింది అదే విషయం మళ్ళీ స్వయంగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,నీటి విడుదల జరిగిందా జరగలేద . అని తెలుసుకొని వెంటనే సంబంధించిన అధికారులకు మళ్లీ ఫోన్ చేసి గుర్తు చేసి నీటి విడుదల విషయంలో జాప్యం చేయకండి ఎందుకంటే రైతులు నారు పోసుకొని నాట్లు వేస్తున్నారు వారి విషయంలో జాప్యం చేయకండి అని చెప్పి వెంటనే నీటి విడుదల జరగాలని అలాగే ఆ గ్రామము నా దత్తత గ్రామం అని అధికారులకు గుర్తు చేసి ఒక నారు మడి కూడా ఎండిపోకూడదని హెచ్చరించడం జరిగింది... రైతులకు నీటి విషయంలో మరోసారి ఇలా జరుగుతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని అధికారులను హెచ్చరించడ%శీ% కూడా జరిగింది ఈ సందర్భంగా మూడు గ్రామాల ప్రజలు మేడిపల్లి సత్య%శీ% అన్న గారికి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వారాల నర్సింగం పాల్గొన్నారు.

## వాసుదేవకు వాస్తు రత్న అవార్డు



పాలకుర్తి, జనవరి 06(తెలంగాణ పత్రిక)బీ జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రం కి చెందిన చిలకామారి వాసుదేవు కి ఆదివారం ఆంధ్ర ప్రదేశ్ లోని విశాఖపట్నం లోని విశ్వ జ్యోతిష్య విజ్ఞాన సంస్థ హైదరాబాద్ ఆధ్వర్యంలో వైదిక జ్యోతిష్య సమ్మేళనం వాస్తు రత్న అవార్డు అందజేశారు, ఈ మేరకు వాస్తు రంగంలో పది సంవత్సరాలు చేస్తున్న కృషినీ గుర్తించి అవార్డు అందించినట్లు నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దైవజ్ఞ రత్న బహుగంధ రచయిత పుచ్ఛ శ్రీనివాసరావు, కాంత శర్మ, శృంగేరి శంకర మఠం ఇంద్రకంటి వెంకట గోపాల కృష్ణ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

## కరాటే పోటీల్లో గెలుపొందిన లింగాపూర్ మోడల్ స్కూల్ బాలికలు




తెలంగాణ పత్రిక జనవరి 6 దండేపల్లి మంచిర్యాల జిల్లా సోమగూడెంలో ఆదివారం రోజున రాష్ట్రస్థాయి ఆల్ స్టైల్ కరాటే కుంగ్ ఫు పోటీలు నిర్వహించడం జరిగినది. ఈ పోటీలలో దండేపల్లి మండల లింగాపూర్ మోడల్ స్కూల్ బాలికలు వారి ప్రదర్శనను చూపెట్టడం జరిగినది గ్రూప్ విభాగంలో అండర్ 14 అండర్ 13 విభాగాలలో కరాటే లో వారికి గోల్డ్ మెడల్ మరియు సిల్వర్ బహుమతులు రావడం జరిగినది వారికి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రమేష్ బాబు మంకీ ఫిస్ట్ కుంగ్ ఫు సీనియర్ మాస్టర్ బచ్చల అంజన్న మరియు పిఈటి సిబ్బంది అభినందించడం జరిగినది,,

## బాధితులకు అండగా సిఎంఆర్‌ఎఫ్...

- ఎమ్మెల్యే మురళీనాయక్

- 17 మందికి రూ.5,23,500 చెక్స్ పంపిణీ.

( తెలంగాణ పత్రిక)ఇనుగుర్తి జనవరి 6 : బాధితులకు అండగా సీఎంఆర్ సహకారమందిస్తుందని ఎమ్మెల్యే డా. భూక్య మురళి నాయక్ అన్నారు.మానుకోట జిల్లా ఇనుగుర్తి మండలంలోని వివిధ గ్రామాల కు చెందిన 17 మంది అనారోగ్య బాధితులకురూ.5,23,500 విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులను జిల్లా కేంద్రం క్యాంప్ కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యే డా.మురళి నాయక్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాధితులకు సీఎంఆర్ఎఫ్ వరం లాంటిది అన్నారు.కాగా మండలంలోని చిన్ననాగారం ఒకరికి, చిన్న ముప్పారం ముగ్గురికి, కోమటిపల్లి ఐదుగురికి, ఇనుగుర్తి 8 మందికి



చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రచార కమిటీ కన్వీనర్ బైరు అశోక్ గౌడ్,ఎఎంసి డైరెక్టర్ కొట్టం రాము,దాసరి ప్రకాష్,కాలేరు శివాజీ జగన్ మామిడి జనార్ధన్ మల్లేశం రాజు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేద్దాం నిండు ప్రాణాలను కాపాడుదాం

తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జి జనవరి 06 హుజూర్ నగర్ మండల పరిదిలో ఎర్రగట్టు గ్రామానికి చెందిన ఎంకమ్మకి కాలు ఇరగటంతో ఆపరేషన్ కొరకు రక్తం తక్కువ ఉండడంతో రక్తం కావాలని ఫోన్ చేయడంతో వెంటనే చక్రాల బోపేష్ కి ఫోన్ చేయటంతో కోదాడ బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి బి నెగిటివ్ రక్తం ఇవ్వడం జరిగింది డిఎస్ఆర్ ట్రస్ట్ తరుపున ఇప్పటికి 4 వ సారి రక్తదానం చక్రాల బోపేష్ చేయడం జరిగిందని డీ ఏస్ అర్ ట్రస్ట్ చైర్మన్ దగ్గుపాటి బాబూరావు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రక్తదానం ఒక మనిషికి పునర్జన్మనిస్తుందనీ రక్తదానం చేసి ప్రాణాలు కాపాడాలని వారు తెలిపారు



## సిఎం కప్ రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో పాల్గొన్న గాయత్రి విద్యానికేతన్ విద్యార్థినీ




పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, జనవరి-06 (తెలంగాణ పత్రిక): పల్లెల నుండి ప్రపంచ స్థాయి వరకు ఎదగాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన కరాటే సెలక్షన్ లో పెద్దపల్లి జిల్లాలోని గాయత్రి విద్యానికేతన్ లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని డి. స్ఫూర్తి జిల్లాలో సెలెక్ట్ అయి డిసెంబర్ 30 నుండి జనవరి 2వ తేదీ వరకు హైదరాబాద్ యూసుఫ్ గూడా, లోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో పాల్గొని, ప్రశంసా పత్రము పొందినట్లు కరాటే మాస్టర్ మల్యాల రామస్వామి ఒక ప్రకటనలో తెలియజేశారు. గాయత్రి విద్యానికేతన్ చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, కరస్పాండెంట్ అల్లెంకి రజనీ దేవి, ప్రిన్సిపల్ విజయ్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## ఎస్ టి యు డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ...



తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జి జనవరి 06ఉపాధ్యాయుల సమస్యల సాధనకై ఎస్ టి యు అవిశ్రాంతంగా పోరాడుతున్నదని హుజూర్ నగర్ మండల విద్యాధికారి సైదా నాయక్ అన్నారు. హుజూర్ నగర్ క్యాంప్ హైస్కూల్లో మండల నోడల్ అధికారి బి శ్రీనివాసరెడ్డి తో కలిసి ఎస్టియు డైరీ క్యాలెండర్లను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. ప్రభుత్వ విద్యారంగపై పరిరక్షణకు ఎస్టియు చేస్తున్న కృషిని ఆయన ప్రశంసించారు. ఎస్ టి యు మండల అధ్యక్ష కార్యదర్శులు అత్తి వెంకటేశ్వర్లు షేక్ మా భాష మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న డి ఏ లు, సిపిఎస్ రద్దు, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యల పరిష్కారం పై ప్రభుత్వం వెంటనే జీవోలు విడుదల చేయాలని కోరారు. వేతన సవరణ సంఘాన్ని నియమించి రెండేళ్లు కావస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవటం లేదని, వెంటనే ఉద్యోగ ఉపాధ్యాయులకు నూతన వేతన సవరణను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్టియు రాష్ట్ర నాయకులు కెవి సత్యనారాయణ, ఆర్ శ్రీనివాసరావు జిల్లా, మండల నాయకులు పాలూరి అంజయ్య,మైసయ్య, పుల్లీబేగం, అనూష, బిల్లా రామనాథం, శ్రీనివాస్ కుమార్, జయరామ్, కళింగ రెడ్డి, కె వెంకటేశ్వరరావు, దేవిశెట్టి రవి తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో బీజేపీ ఆఫీస్ ముట్టడి విజయవంతం



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జనవరి 6) డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని మాల మహానాడు సంఘాల జేఏసీ పలు సంఘాల ఆధ్వర్యంలో ఖమ్మం లో బిజెపి పార్టీ ఆఫీసు ను ముట్టడించడం జరిగింది ఈ సందర్భంగా పోలీసులు నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించి కేసు నమోదు చేశారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర నేత గుంతేటి వీరభద్రం మాల మహానాడు సలహాదారులు లింగాల రవికుమార్ మాల మహానాడు నేతలు దామల్ల సత్యనారాయణ కొరివి దయానంద్ కొట్టే సుధాకర్ దాసరి శ్రీనివాస్ గాదరి బాబు కరాటే వేణు జమ్మి వీరబాబు పేరం మల్లయ్య కుమ్మరి వీరబాబు దారా సంజీవరావు నల్లపు రమేష్ బింద రమేష్ చింతపల్లి వెంకన్న నారుమల్ల వెంకన్న మీనయ్య తోగరు భాస్కర్ ఫిరంగి నరసింహారావు మున్నా అంతోటి నవీన్ సైదా చప్పిడి ప్రభాకర్ జి శ్రీనివాస్ పి ఉపేందర్ జంగం రమేష్ తొగరు రమేష్ చింతల రవి ఎజ్జు ఏలియా కొర్లపాటి చిరంజీవి కొట్టే నాగేందర్ నామ ఏసురత్నం కొప్పుల రామారావు జి అంజి చింతమల్ల బాబు అంబడపూడి పేతురు తదితర నాయకులు పాల్గొన్నారు

## డా: బీ.ఆర్ అంబేద్కర్ విగ్రహం పర్మిషన్ కోసం కలెక్టర్ కు వినతిపత్రం



బీరుపూర్, జనవరి 06,(తెలంగాణ పత్రిక )బీ జగిత్యాల జిల్లా బీరుపూర్ మండల్ కండ్లపల్లి గ్రామానికి చెందిన ఎస్సి మాదిగ వర్గానికి చెందిన కులస్తులు గత 20 రోజుల నుండి డా: బీ.ఆర్ అంబేద్కర్ విగ్రహం పర్మిషన్ కోసం ఆఫీసుల చుట్టూ తిరగడంతో ఒక్కరి మీద ఒక్కరు చెప్పుకుంటూ అధికారులు మాట దాట వేయడంతో విస్పుగు చెందినా ఎస్సిలు సోమవారం రోజున ప్రజావాణిలో పర్మిషన్ కోసం జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు.

# రైతులకు ఇచ్చిన మాటను కాంగ్రెస్ పార్టీ నిలబెట్టుకోవాలి

### - బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాపగారి వెంకటస్వామి గౌడ్



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 6 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాపగారి వెంకట స్వామి గౌడ్ ఆధ్వర్యంలో రైతు భరోసా కింద పెట్టుబడి సాయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో ఎకరాకు ఏడాదికి 15 వేల రూపాయలు ఇస్తామని చెప్పి ఇప్పుడు 12వేలే ప్రకటించడాన్ని నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమం వెంకటస్వామి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత అబద్ధాలతో గద్దెనెక్కిందని రైతులకు గత రెండు పర్యాలుగా రావాల్సిన రైతు భరోసాను వెంటనే ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో రైతులకు 15 వేల రూపాయలను ఇస్తానని చెప్పి ఇప్పుడు 12 వెయ్యిలు మాత్రమే ఇస్తాననడం రైతులను మోసం చేయడమే అవుతుందని తక్షణమే రైతులకు రావలసిన డబ్బులతో పాటు మాట ఇచ్చిన ప్రకారం 15 వేల రైతు భరోసాని ఇవ్వాలని లేనిచో రానున్న రోజులలో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం ప్రజలు చెప్పడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాపగారి వెంకటస్వామి గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి గంధ్యదపు రాజు పట్టణ అధ్యక్షులు పెద్దవేని వెంకట్ యాదవ్ మండల మాజీ అధ్యక్షులు లింగన్న గారి దయాకర్ రావు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొత్తింటి హనుమంత రెడ్డి మాజీ రైతుబంధు సమితి అధ్యక్షులు ద్యానబోయిన రాజేందర్ మాజీ ఎంపీటీసీ లింగం యాదవ్ యువజన నాయకులు రత్నాకర్ నర్మల మాజీ సర్పంచ్ ఏడబోయిన రాజు సీనియర్ నాయకులు చేరాల వెంకట స్వామి గౌడ్ వంగ సురేందర్ రెడ్డి హనుమంతరావు కొలనూరి వేణు బండ రమేష్ చెవుల మల్లేశం దోశల శంకర్ గోపాల్ కుతుబ్ దేవయ్య ఆనందం వహీద్ కొత్తపల్లి శ్రీనివాస్ చిట్టంపల్లి బిక్షపతి తో పాటు తదితరులు పాల్గొన్నారు

# సంక్షేమ పథకాల అమలు కాంగ్రెస్ కే సాధ్యం...

### -బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సత్యనారాయణ



పాలకుర్తి,జనవరి 06(తెలంగాణ పత్రిక): సంక్షేమ పథకాలను అమలు చేయడం ఒక్క కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని కొడకండ్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ అన్నారు. రైతు భరోసా పథకాన్ని ప్రభుత్వం ప్రకటించడం పట్ల కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం పాలకుర్తి రాజీవ్ చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గిరగానే కుమారస్వామి నేతృత్వం వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న బ్లాక్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల సంక్షేమమే విస్మరించిందన్నారు. వేలాది మంది రైతులు బిఆర్ఎస్ పాలనలో ఆత్మహత్యలు చేసుకున్నారని ఆరోపించారు. బిఆర్ఎస్ ది రైతు ఆత్మహత్యల ప్రభుత్వమని, కాంగ్రెస్ ది రైతు సంక్షేమ ప్రభుత్వమని అన్నారు. మద్దతు ధర అడిగిన రైతుల చేతికి బేడీలు వేసి కటకటాల పాలు చేసింది కేసీఆర్ ప్రభుత్వమని ఆరోపించారు. రైతులను అన్యాయానికి గురిచేసి అక్రమంగా అరెస్టు చేసి ఈరోజు ముసలి కన్నీరు కారుస్తున్నారని ధ్వజమెత్తారు. బిఆర్ఎస్ నాయకులకు రైతుల గురించి మాట్లాడే అర్హత లేదని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే రైతుల సంక్షేమం కోసమే కృషి చేస్తున్నాడని స్పష్టం చేశారు. రైతు భరోసా అమలు చేయడం కాంగ్రెస్ కుసాధ్యమవు తుందన్నారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ధాన్యానికి బోనస్ ఇస్తుందన్నారు. మద్దతు ధర ఇవ్వడంలోనూ కాంగ్రెస్ సర్కార్ సఫలమైందని హర్షం వ్యక్తం చేశారు. రాబోవు రోజుల్లో రైతు సంక్షేమమే ధ్యేయంగా మరింత పనిచేస్తామని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు పేరుతో గుట్టలు చెట్లు, పుట్టలు స్మశానాలకు డబ్బులు ఇచ్చారని విమర్శించారు. వేలకోట్ల రూపాయల ప్రజాధనాన్ని రైతుబంధు పేరుతో దుర్వినియోగం చేశారని అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసాను నిజమైన రైతులకే చెందేలా రూపకల్పన చేశారని, ఈ ఘనత సీఎం రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. బిఆర్ఎస్ లాగా మాయ మాటలు చెప్పే ప్రభుత్వం కాంగ్రెస్ ది కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు జలగం కుమార్ ,రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి గుగ్గిళ్ళ ఆదినారాయణ ,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గాదేపాక భాస్కర్, బీసీ సెల్ మండల అధ్యక్షులు బై కానీ ఐలేష్ , ఎస్టీ సెల్ మండలాధ్యక్షుడు లావుడ్య భాస్కర్ , యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసు హరీష్ , మైనార్టీ మండల అధ్యక్షుడు ఎండి సలీం మాజీ ఎంపీపీలు గడ్డం యాకసోమయ్య ,కారుపోతుల శ్రీనివాస్ ,పాలకుర్తి గ్రామ కార్యదర్శి పన్నీర్ వెంకన్న, కిషన్ , శ్రీకాంత్ ,దేవరాయ వెంకన్న ,వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు ,రాష్ట్ర నాయకులు ,జిల్లా నాయకులు ,యూత్ నాయకులు ,తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# వైభోపేతంగా శ్రీ పుష్ప యాగం..





తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జి జనవరి 06హుజూర్ నగర్ నియోజకవర్గ పరిదిలోఅతి పురాతనమైన శ్రీ వేణుగోపాల సీతారామచంద్ర స్వామి వారి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాల సందర్భంగా సోమవారం శ్రీ పుష్పయాగం వైభోగంగా జరిగింది. ప్రాతః కాల%శీ%లో శ్రీ విష్ణు సహస్రం, గోదా, రామానుజ అష్టోత్తరాలు చేసి తిరుప్పావైనీ మహిళలు శ్రావ్యంగా గానం చేశారు. సాయంత్రం రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామివారిని, గోదాదేవిని, సీతా లక్ష్మణ సమేత రామచంద్ర స్వామి వారిని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపంలో అధిష్టి%శీ%ప జేశారు. స్థానిక భక్తులైన అట్లూరి హరిబాబు, మంజుల దంపతులు వార్షికంగా శ్రీ పుష్పయాగాన్ని జరపడం ఆనవాయితీగా వస్తోంది. మహిళలు వివిధ రకాల పూలతో దేవాలయం చుట్టూ ముమ్మారు పల్లకితో ప్రదక్షిణ గావించారు. శ్రీలక్ష్మి సహస్రనామాలతో శ్రీ పుష్పయాగం కనుల పండుగగా జరిగింది. స్వామివారికి పూజ చేసిన పూలను తీసుకోవడానికి మహిళలు పోటీపడ్డారు. దాతలను అర్చకులు శ్రీ స్వామి వారి శేష వస్త్రాన్ని, ప్రసాదాన్ని భక్తులకు అందించారు. ఇట్టి కార్యక్రమంలో దేవాలయం ఈ.ఓ గుజ్జుల కొండారెడ్డి, అర్చకులు నరసింహ చార్యులు,మురళి కృష్ణమా చార్యులు, భాస్కరా చార్యులు, నరసింహాచార్యులు, జగన్నాథ చార్యులు, మహిళలు పొనుగు పాటి లక్ష్మి అశోక్, విజయలక్ష్మి, భక్తులు గుండా రమేష్, నందయ్య, కిరణ్ మొదలవారు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమం వినతిపత్రం అందజేత




భీమారం జనవరి 07(తెలంగాణ పత్రిక): భీమారం మండల కేంద్రం లో సోమవారం రోజు జరిగిన ప్రజా వాణి కార్యక్రమం లో కాసిపేట రవి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ నర్సింగాపూర్ ఊర చెరువు మొత్తం మట్టితో నిండిపోయిందని వెంటనే పూడిక తీయించి రైతులకు న్యాయం చెయాలనీ ఇంకా ఈ చెరువు కు హద్దులు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎం ఆర్ ఓ సదానందం,ఎం పి డి ఓ మధుసూదన్, ఎం పి ఓ సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక ట్రాక్టర్లు పట్టివేత..




పోతంగల్ (తెలంగాణ పత్రిక) జనవరి6. పోతంగల్ మండలంలోని సుంకిని గ్రామంలో ఆదివారం నాడు అక్రమ ఇసుక రవాణా నివారించుటకు ఏర్పాటు చేసిన రెవెన్యూ పోలీస్ ప్రత్యేక బృందం పెట్రోలింగ్ చేస్తుండగా రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నారు. టీఎస్ 16 %వఇ% 9226 టీఎస్ 16 %టఎ% 3961 నెంబర్ గల యజమాని షిండే రంజిత్ ట్రాక్టర్లను పట్టుకోవడం జరిగిందని తహసిల్దార్ మల్లయ్య తెలిపారు. తగు చర్యలు నిమిత్తం ఆర్టీఏ రవాణా శాఖ అధికారులకు పంపడం జరిగిందన్నారు. అక్రమ ఇసుక రవాణా చేపట్టిన ఇసుక ట్రాక్టర్ల యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ మల్లయ హెచ్చరించారు.

# ఇల్లంతకుంటలో అలయన్స్ క్లబ్ ఏర్పాటు



ఇల్లంతకుంట - జనవరి 06 (తెలంగాణ పత్రిక) మండలకేంద్రంలో ఆదివారం నూతనగా నూతనంగా ఎన్నోకోబడిన అలయన్స్ క్లబ్ సభ్యులకు ట్రేనింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అలయన్స్ క్లబ్ ను ఇల్లంతకుంట మండలంలో ఏర్పాటు చేసినందుకు శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం నూతనంగా ఏర్పడిన అలయన్స్ క్లబ్ అధ్యక్షుడు అల్లాడి ఆనంద్ శర్మ, ప్రధాన కార్యదర్శి కూనబోయిన బాలరాజు, కోశాధికారి మొగిల్ల బాబు, పీ.ఆర్.ఓ బండారి నర్సయ్య, కార్యవర్గ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం అలయన్స్ క్లబ్ లో వుండే విధి విధానాలపై ట్రేనింగ్ ప్రోగ్రాం నిర్వహించారు. అలాగే సమాజసేవ చేసేందుకు 137-%ూ% అలయన్స్ క్లబ్ ఏర్పడిందని, క్లబ్ ను ముందుకు నడిపించేందుకు ప్రతి ఒక్కరి సహాయ సహకారలు ఉండాలని సూచించారు. అలాగే రాబోయే సంక్రాంతి పండగను పురస్కరించుకొని అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆడవారికి ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతుల ప్రధానం చేయాలనీ, అత్యవసర సమయాలలో ప్రజలను ఆదుకునేందుకు రక్తదానం, అవయవధానం వంటి ఇతరాత్ర కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అలయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ వెంకటేశ్వర్లు, మహేష్, శ్యామ్, నాగరాజు, మాజీ ఎంపీపీ గుడిసె ఐలయ్య, మాజీ సర్పంచులు కూనబోయిన భాగ్యలక్ష్మి-బాలరాజు, మామిడి సంజీవ్, మాజీ ఎంపిటిసిలు కోహెడ భాస్కర్, కీసరి కనుకయ్య, అలయన్స్ క్లబ్ జాయింట్ పీ.ఆర్.ఓ పర్స ఐలయ్య, అలయన్స్ క్లబ్ మీడియా ఇంచార్జ్ దయ్యాల సురేష్, కమిటీ సభ్యులు నార్ల లక్ష్మణ్, తిరుపతి, సత్యనారాయణ, మామిడి రాజెల్లం, సార మల్లేశం, దినేష్, బండారి మాధవి, గడ్డం రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ రైతుబంధు రేవంత్ రాబందు...

**- కాంగ్రెస్ అంటే మోసం, నయవంచన**
**- పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి.**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, జనవరి-06 (తెలంగాణ పత్రిక): బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు పెద్దపల్లి నియోజకవర్గంలోని అంబేద్కర్ చౌరస్తాలో పెద్దపెల్లి మాజీ శాసనసభ్యులు బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో అర్హులైన ప్రతి రైతుకి ఎకరానికి 15000 చెల్లించాలని నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పదివేలు బిచ్చం అన్నరు,మరిప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్నదేమిటి? నువ్వు పెంచిన రెండు వేలు ఏమిటి? ముష్టి వేస్తున్నవా,తెలంగాణలో పెద్ద ఎత్తున రైతు సంక్షేమ పథకాలు అమలుచేసి కేసీఆర్ రైతుబంధుగా నిలిస్తే హామీలకు కోతపెడుతూ రేవంత్‌రెడ్డి రాబందుగా మారాడు.



కాంగ్రెస్ అంటేనే మోసం, దగా, నయవంచన అని మరోసారి రుజువైంది. రైతుభరోసా ఎకరానికి రూ.15 వేలు ఇస్తామని మ్యానిఫెస్టోలో ప్రకటించి, 12 వేలకు కుదించడమంటే రైతులను నిలువునా వంచించడమేనని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల



గండాన్ని దాటేందుకే రైతు భరోసాపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటన చేసిందని అన్నారు.ఈ ద్రోహాన్ని రైతులు ఎప్పటికీ క్షమించరని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వైభావంగా శ్రీ గురు గోబింద్ సింగ్ జీ మహారాజ్ 358వ జయంతి సంబురాలు



**- ముఖ్య అతిధ్యం అందుకున్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**
**- కార్యక్రమం లో భాగంగా చింత సుదీర్ ను సన్మానించిన మత గురువర్యులు**
**- బాబా పతే సింగ్ త్యాగాలను స్మరించుకుంటూ**
**- సింగ్ మహారాజ్ మత పెద్దల చే అన్నప్రాసద కార్యక్రమం**

జగిత్యాల జిల్లా :తెలంగాణ దినపత్రిక ప్రతినిధి జగిత్యాల తారకరామానగర్ లో తమ త్యాగాలకు తమ ఉనికిని మంచిని మానవత్వాన్ని బోధించి మంచి మార్గంలో నడుస్తూ నాలుగురికి సహాయపడేలా విరాత్వానికి నిదర్శనంగా నిలిచేల యువత ఎల్లప్పుడు ఉండాలని కోరుకున్న మహనీయులు శ్రీగురు గోబింద్ సింగ్ జీ సర్దార్ జయంతి వేడుకలు తారకరామానగర్ సర్దార్ సంఘు పెద్దల నిర్వహించడం జరిగింది.

## రైతుల న్యాయమైన డిమాండ్లు తీర్చడం ప్రభుత్వ

**- స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ మాజీ ఎంఎల్ఎ రాజయ్య**

ధర్మసాగర్ డిసెంబర్ 6 (తెలంగాణ పత్రిక): ధర్మసాగర్ మండల కేంద్రంలో సోమవారం రైతులకు కాంగ్రెస్ పార్టీ చేసిన మోసానికి వ్యతిరేకంగా రైతాంగానికి మద్దతుగా బీ ఆర్ ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ రాజయ్య మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతుల ఆర్థిక స్థితిని మెరుగుపరచడంలో రుణమాఫీ కీలకమని ఇది తక్షణం అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు వరంగల్ డిక్లరేషన్ ప్రకారం రైతులకు ఎకరానికి రూపాయలు15000 చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రభుత్వం హామీలను అమలు చేసే వరకు పోరాటం ఆగదని రైతుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు.మరోవైపు సీఎం కేసీఆర్ ప్రారంభించిన రైతు బంధు పథకంకి అంతర్జాతీయ గుర్తింపు లభించిందని ఐక్య రాజ్య సమితి ఈ పథకాన్ని ప్రత్యేకంగా ప్రశంసించిందని అన్నారు రైతుల సంక్షేమానికి ఆదర్శంగా నిలిచిన ఈ పథకం దేశవ్యాప్తంగా ప్రశంసలందుకుంటోందని ఇప్పుడేమో రైతుల పాలిట రాబందుగా మారిన రేవంత్ రెడ్డి రైతుల సంక్షేమానికి విఘాతం కలిగిస్తున్నారని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లేకపోతే బీ ఆర్ ఎస్ పార్టీ రైతుల పక్షాన పోరాడుతూనే ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల మాజీ ప్రజా ప్రతినిధులు కర్ర స్వామి రెడ్డి ఎండి లాల్ మహమ్మద్ బొడ్డు శోభ సోమయ్య విజయ్ కుమార్ బొడ్డు ప్రతాప్ బేరే హరీష్ వేరే మధు బొడ్డు భాస్కర్ జోగు శేఖర్ బైరపాక జోజి తోకల అశోక్ రెడ్డి దంతూరి బాలరాజు బండ మాధవ రెడ్డి నాగవెల్లి విజయ్ మాచర్ల సుదర్శన్ ఎం డి వసీం చేరాలు తొట్ల దేవేందర్ బొడ్డు రమణాకర్ రాజకుమార్ తోకల రంజిత్ రెడ్డి రాము పాల్గొన్నారు.





## ఎమ్మెల్సీ కలిసి ముక్కోటి ఏకాదశి ఆహ్వాన పత్రిక అందించిన ధర్మపురి దేవస్థాన ఈవో...



జగిత్యాల జనవరి 6 (తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి):ధర్మపురి పట్టణంలోని శ్రీలక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం శుక్రవారం రోజున నిర్వహించబడే ముక్కోటి ఏకాదశి ఉత్సవంలో పాల్గొనవలసినదిగా కోరుతు జగిత్యాలలోనిఇందిరా భవనంలో ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి కలసి దేవస్థానము కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ ఆహ్వాన పత్రిక తోపాటు శేషవస్త్ర ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం జూనియర్ అసిస్టెంట్ వావిలాల తిరుపతి పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి సమక్షంలో రాణా ప్రతాప్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



నర్సంపేట జనవరి 6( తెలంగాణ పత్రిక ప్రతినిధి) బిజెపి రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర మంత్రివర్యులు తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి సమక్షంలో పుట్టినరోజు వేడుక జరుపుకున్న బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాపరెడ్డి .

## సావిత్రిబాయి పూలే ఎక్సెలెన్స్ నేషనల్ అవార్డు 2025 ను అందుకున్న ఖమ్మం వాసి దగ్గుపాటి రమాదేవి

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జనవరి 6) ఖమ్మం : హైదరాబాదులో త్యాగరాయ గాన సభ వేదిక ఆడిటోరియంలో భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే ఉ పాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని హెూప్ స్వచ్ఛంద సేవాసమితి %డ% సింధు ఆర్ట్స్ అకాడమి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఖమ్మం ప్రాంతానికి చెందిన సామాజిక సేవకరాలు దగ్గుపాటి రమాదేవి సావిత్రిబాయి పూలే ఎక్సెలెన్స్ నేషనల్ అవార్డు 2025 ను ఫిలిం అకాడమీ అసోసియేషన్ ఈసీ మెంబర్ , మాజీ కేంద్రమంత్రి వేణుగోపాల్ , ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు రమేష్ కుమార్ మాదిగ , తెలంగాణ ఉద్యమకారుడు చెరుకు సుధాకర్ సతీమణి చెరుకు లక్ష్మి , హైదరాబాద్ వాసి ప్రముఖ వాస్తు నిపుణులు సిద్ధాంతి శర్మ , మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ మెడల్ 2023 సుగుణ ల చేతుల మీదుగా అందుకున్నారు . ఈ సందర్భంగా అవార్డు గ్రహీత దగ్గుపాటి రమాదేవి మాట్లాడుతూ తను చేసిన సేవలను గుర్తించి హెూప్ స్వచ్ఛంద సేవాసమితి %డ%



సింధు ఆర్ట్స్ అకాడమి ఫౌండర్ %డ% ప్రెసిడెంట్ ద్రైద వెంకన్న , ట్రెజరర్ పి.ప్రవీణ్ , అడ్వైసర్ హమీద్ ఖాన్ లు సేవారంగంలో అందించిన విశిష్ట సేవలను అభినందిస్తూ ప్రశంస పత్రం ను అందిస్తూ సావిత్రిబాయి పూలే ఎక్సెలెన్స్ నేషనల్ అవార్డు 2025 ను ఇచ్చారని పేర్కొన్నారు . ఈ అవార్డు రావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు .

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్



అమనగల్లు జనవరి 6 (తెలంగాణ పత్రిక) రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం మాదాయ పల్లి గ్రామానికి చెందిన కొత్తూరు చంద్రయ్య సోమవారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్ మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 3000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ హైమావతి రామస్వామి, సుధాకర్, యాదయ్య, పరంజ్యోతి, లక్ష్మీనారాయణ, శేఖర్, పెంటయ్య, శంకరయ్య, జంగయ్య, రామస్వామి, కృష్ణయ్య, రమేష్, సుల్తాన్, శ్రీరాములు, దశరథ, సత్యం, భగవంతు, ప్రభాకర్, కిరణ్, శ్రీశైలం, వినోద్, సతీష్, ప్రశాంత్, గ్రామ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బైక్ యక్సిడెంట్ లో గాయపడిన వారిని పరామర్శించిన పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్

**- ఆర్థిక సాయం చేసిన కోడి ఉపేందర్**

తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జి జనవరి 06 హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని రెండో వార్డుకు చెందిన కంప రామారావు ఈమధ్య బైక్ ఆక్సిడెంట్ జరిగి గూడ ఎముకలు విరగగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున రావు వారికి హాస్పటల్లో మెరుగైన చికిత్స అందించాలని డాక్టర్లతో మాట్లాడి శస్త్ర చికిత్సకు అయినా బిల్లులో ప్రత్యేక రాయితీ ఇప్పించి మెరుగైన వైద్యం అందేలా కృషి చేసినారు.కంపారామారావు హాస్పటల్ నుండి డిశ్చార్జ్ అయ్యి ఇంటికి రాగా వారి మెడిసిన్ ఖర్చుల నిమిత్తం రెండో వార్డ్ ఇంచార్జి కోడి ఉపేందర్ యాదవ్ 5000 రూపాయలు అందజేసి ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవడం జరిగింది. పరామర్శించి ఆర్థిక సాయం చేసిన వారికి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.



## వేతనాలు వెంటనే చెల్లించాలి




**- జిపి సిబ్బంది ఎంపిడిఒవినతి.**

(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు జనవరి 6: వేతనాలు వెంటనే చెల్లించాలని కోరుతూ తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జిపి కార్మికులు సోమవారం ఎంపీడీవో బాలరాజుకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా యూనియన్ మండల అధ్యక్షులు బందారి రాములు,సీనియర్ నాయకులు దూబర్ల సాయిలు మాట్లాడుతూ.. చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్నప్పటికీ గత 8నుంచి10 మాసాలుగా జీతాలు చెల్లించకుండా నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. వెంటనే బకాయి వేతనాలు చెల్లించి, నెలనెలా జీతాలు సిబ్బంది అకౌంట్ లలో వేసే విధంగా బడ్జెట్ కేటాయించాలని కోరారు.కార్యక్రమంలో సంఘ నాయకులు గుగులోత్ సునీల్ గుబ శ్రీనివాస్ పిప్పయ్య యాకన్న నర్సయ్య వెంకన్న రవి నరేష్ ఉప్పలయ్య అశోక్ రెడ్డి సుధాకర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## 36వ జాతీయ రోడ్డు భద్రత మాస్ ఉత్సవంలో విద్యార్థులకు అవగాహన...

**- విద్యార్థి దశ నుండే రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలి ఎస్సై సందీప్**

కోడిమ్యాల జనవరి 06.తెలంగాణ పత్రిక.36వ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా జగిత్యాల జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు కొడిమ్యాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల కొడిమ్యాల ఆవరణలో సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు రోడ్డు భద్రత ,సైబర్ క్రైమ్,మాదకద్రవ్యాలను వినియోగించకపోవడం తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఆలి విజయేంద్ర అధ్యక్షత వహించారు.కార్యక్రమంలో స్థానిక ఎస్సై సందీప్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు తమ తల్లిదండ్రులు వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ వాడేలా చూడాలని సూచించారు.మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.రోడ్డు భద్రత పై ప్రతీ ఒక్కరికీ అవగాహన కలిగి ఉండాలని,మద్యం సేవించి వాహనాలు నడుపరాదని చెప్పారు.జనవరి



1 నుండి 31 వరకు జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తుందని తెలిపారు.అనంతరం విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు.ఈ సందర్భంగా రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు అవగాహన కల్పించిన ఎస్సై సందీప్ కుమార్ హెచ్ఎం విజయేంద్ర కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో



హెచ్ఎం ఎ విజయేంద్ర ,పీడీ బుట్ట రాజమల్లయ్య,ఉపాధ్యాయులు హామీదుల్లా ఖాన్ ,మన్మధ రెడ్డి, తిరుపతిరెడ్డి,పద్మ ,మోహనమ్మ ,విజయలక్ష్మి ,అంజయ్య, రాజేంద్రప్రసాద్ ,క్రాంతి కుమార్, కళ్యాణ్ ,లక్ష్మీరాజం,ఓ ఎస్ మోహన్,కానిస్టేబుల్ మహేష్,రవి లతో పాటు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## నాగచైతన్య తండేల్ టీమ్ ముందు రెండు ఆప్షన్లు..

# ఏది ఒకే చేస్తారో మరి..?

టాలీవుడ్ యాక్టర్ అక్కినేని నాగచైతన్య కాంపౌండ్ నుంచి వస్తోన్న ప్రాజెక్ట్ తండేల్ చందూ మొండేటి డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రం రొమాంటిక్ డ్రామా నేపథ్యంలో వస్తోంది. ప్రాజెక్టుగా తెరకెక్కుతున్న తండేల్‌లో సాయిపల్లవి ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. ముందుగా ఈ మూవీని డిసెంబర్ 20న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు మేకర్స్ ప్రకటించారని తెలిసిందే. అయితే ఆ తర్వాత తండేల్ విడుదల

వాయిదా పడనుందంటూ వార్తలు తెరపైకి వచ్చాయి. తండేల్‌ను రాంచరణ్ టైటిల్ రోల్ పోషిస్తున్న గేమ్ ఛేంజర్‌తో విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నట్టు కూడా టాక్ నడుస్తోంది. కాగా ఇప్పుడు తండేల్ టీం రెండు ఆప్షన్లు పెట్టుకుందన్న మరో అప్‌డేట్ నెట్టింట చక్కర్లు కొడుతోంది. సంక్రాంతికి గేమ్ ఛేంజర్, బాలకృష్ణ నటిస్తోన్న ఎన్‌బీకే 109, వెంకటేశ్–అనిల్ రావిపూడి సంక్రాంతికి వస్తున్నారు సినిమాలు విడుదల కానున్నాయని తెలిసిందే. ఈ నేపథ్యంలో పోటీని

దృష్టిలో పెట్టుకొని తండేల్ టీం రిపబ్లిక్ డే, వాలెంటైన్స్ డేను ఆప్షన్లుగా పెట్టుకున్నారని ఇన్‌సైడ్ టాక్. మరి ఇంతకీ తండేల్ ఎప్పుడు విడుదలవుతుందనేది తెలియాలంటే కొన్ని రోజులు ఆగాల్సిందే. 2018లో గుజరాత్ జరిగిన వాస్తవ ఘటనల ఆధారంగా వస్తోంది తండేల్. గీతాఆర్ట్స్‌పై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాసు నిర్మిస్తున్న అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. తండేల్ నాగచైతన్య–చందూ మొండేటి కాంబోలో రాబోతున్న మూడో సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి.






## బాల్యాన్ని గుర్తుచేసుకుంటూ ఈ పాత్ర పోషించా: సమంత



నవంబరు 7 నుంచి ఓటీటీ 'అమెజాన్ ప్రైమ్ వీడియో'లో స్ట్రీమింగ్ కానుంది. ఈ సందర్భంగా ఇప్పటికే పలు ఇంటర్వ్యూలో పాల్గొన్న సమంత తాజాగా మరో మీడియా సంస్థకు ఇంటర్వ్యూ ఇచ్చారు. సిరీస్‌లో పోషించిన హనీ పాత్ర తన జీవితానికి దగ్గరైందని తెలిపారు. "హనీ పాత్ర గురించి దర్శకులు చెబుతున్నప్పుడే నా జీవితానికి దగ్గరగా ఉండబోతుందని అర్థమైంది. నా లైఫ్‌లో చోటు చేసుకున్న పలు ఘటనలు ఆ రోల్‌తో ముడిపడి ఉండడం ఆశ్చర్యం కలిగించింది. ఆ అను భవాన్ని, ముఖ్యంగా బాల్యాన్ని గుర్తుచేసుకుంటూ ఈ క్యారెక్టర్ ప్లే చేశా. సిరీస్‌లో హనీ కూడా క్లిష్ట పరిస్థితుల్లో తానేంటో తెలుసు కుని, తిరిగి పుంజుకుంటుంది. అయితే ముందుగా ఈ సిరీస్‌ను తిరస్కరించా లనుకున్నా. మయోసైటిస్‌తో బాధపడుతున్న సమయ ంలోనే ఈ సిరీస్‌ను ఆఫర్ చేశారు దర్శకులు రాజ్, డీకే. దాంతో, నటించలేనని వారికి చెప్పా. కానీ, వారు అంగీకరించలేదు. నేను కోలుకునే వరకూ ఎదురు చూస్తామన్నారు. నేను వేరే హీరో యిన్స్‌ను ఎంపిక చేసుకోమని సూచించినా నా కోసమే వారు వె యిట్ చేశారు" అని తెలిపారు. బాలీవుడ్ నటుడు వరుణ్ ధావన్ నటి సమంత ప్రధాన పాత్రల్లో నటించిన వెబ్ సిరీస్ 'సిటడెల్ హనీ బన్నీ' రాజ్ అండ్ డీకే దర్శకత్వం వహించారు. స్పై యాక్షన్ సిరీస్‌గా ఇది సిద్ధమైంది. అమెజాన్ ప్రైమ్ వేదికగా నవంబర్ 7 నుంచిప్రసారం కానుంది. ఈ నేపథ్యంలో 'సిటడెల్: హనీ బన్నీ' ప్ర మోషన్స్‌లో భాగంగా వరుణ్ ధావన్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. ప్రాజెక్ట్ విశేషాలు పంచుకున్నారు. ఇది తప్పకుండా భా రతీయ చలనపెంచుతుందన్నారు. "సిటడెల్: హనీ బన్నీ తెరకెక్కించడంలో మేము ఎంతగానో శ్రమించాం. రిజల్ట్ చూసి ఈ సిరీస్ విషయ ంలో సంతోషంగా ఉన్నా. దీనిని అద్భుతంగా తీర్చిదిద్దాం. ఏది ఏమైనా తుది నిర్ణయం ప్రేక్షకుల చేతుల్లోనే ఉంది.

## 42 ఏళ్ల అమ్మాయితో అభిషేక్ బచ్చన్ ప్రేమకలాపం..!

బాలీవుడ్ స్టార్ కపుల్ అభిషేక్ బచ్చన్, ఐశ్వర్య రాయ్ పర్సనల్ లైఫ్ గురించి సోషల్ మీడియాలో అనేక వార్తలు వినిపిస్తున్నాయి. ఈ మధ్య కాలంలో ఎక్కువగా వీరిద్దరి విడాకుల గురించే చర్చ నడుస్తుంది. మరోవైపు నటినిమ్రత్ కౌర్ తో అభిషేక్ డేటింగ్ అంటూ మరో చర్చ తెరపైకి వచ్చింది. అయితే ఇది కేవలం రూమర్స్ మాత్రమే. ఇప్పటివరకు దీనిపై అభిషేక్, ఐశ్వర్య స్పందించలేదు. నిమ్రత్ పేరు అభిషేక్‌తో కలిపి చర్చనీయాంశం కావడంతో ఆమె గురించి చాలా విషయాలు తెలుసుకోవాలని అభిమానులు గూగుల్లో తెగసెర్చ్ చేస్తున్నారు. ఇంతకీ ఆమె ఎవరు.. ?బ్యాక్ గ్రౌండ్ ఏంటీ అనే విషయాలపై చర్చ నడుస్తోంది. ఇక నిమ్రత్ కూడా 42 ఏళ్ల వయసులో కూడా ఒంటరిగానే ఉంది. నిమ్రత్ కౌర్ తండ్రిని కశ్మీర్‌లో తిరుగుబాటుదారు లు హతమార్చారు. ఈసంఘటన తర్వాతనిమ్రత్ కుటుంబజీవితం పూర్తిగా మారిపోయింది.ఘటన అనంతరం నటి కుటుంబంతో సహా ఢిల్లీకి వచ్చింది. ఢిల్లీలో విద్యాభ్యాసం పూర్తి చేసిన నిమ్రత్ మోడలింగ్ రంగంలోకి అడుగుపెట్టింది. మోడలింగ్ ప్రారంభించిన తర్వాత, నిమ్రత్‌కు చాలా ప్రకటనలలో నటించే అవకాశం వచ్చింది.

నిమ్రత్ 2006లో విడుదలైన వన్‌నైట్ విత్ దికింగ్ చిత్రంలో బాలీవుడ్‌లోకి అడుగుపె ట్టింది. కానీ 2012లో విడుదలైన 'పెడ్లర్స్' సినిమా ఈనటికి పాపులారిటీని తెచ్చిపెట్టింది.ఎన్నో సినిమాల్లో నటించిన ఈభామకు'లంచ్‌బాక్స్'సినిమాతో మరింత గుర్తింపువచ్చింది. ఆతర్వాత అభిషేక్ బచ్చన్‌తో కలిసి 'దసవి' సినిమాలో ముఖ్య పాత్ర పోషించింది. సినిమాలో అభిషేక్ భార్య పాత్రలో నిమ్రత్ నటించింది. అప్పటి నుంచే వీరిద్దరీ మధ్య రిలేషన్ మొదలైనట్టు టాక్.



## తనతో నన్నెలా పోలుస్తారు..? : కృతిసనన్

బాలీవుడ్ నటి కృతిసనన్ నటించిన సరికొత్త చిత్రం 'దో పత్తి'. మిస్టరీ థ్రిల్లర్ నేపథ్యంలో రూపొందిన చిత్రమిది. శశాంక చతుర్వేది దర్శకత్వం వహించారు. నెట్‌ఫ్లిక్స్ ఫిల్మ్‌గా అక్టోబర్ 25న ఇది విడుదల కానుంది. ఈనేపథ్యంలోనే కృతిసనన్ ప్రమోషన్స్‌లో బిజీగా పాల్గొంటున్నారు. ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తన సోదరి నుపూర్ గురించి మాట్లాడారు. బంధువులు తమని ఒకేలా చూడరని అన్నారు. అందుకు తాను ఎన్నోసార్లు బాధపడ్డానని చెప్పారు. వారి ప్రవర్తన వల్ల చాలాసార్లు కోపం కూడా వచ్చిందన్నారు. "నుపూర్, నేను ఎంతో సరదాగా ఉంటాం. అన్ని విషయాలు షేర్ చేసుకుంటాం. తను కూడా ఇటీవల నటిగా తెరంగేట్రం చేసింది. విభిన్నమైన చిత్రాల్లో యాక్ట్ చేస్తూ నటిగా గుర్తింపు తెచ్చుకోవాలని ప్రయత్నిస్తుంది.

# ప్రశాంత్ నీల్ లైనప్.. డౌట్స్ అక్కర్లే!

ఇండియా వ్యాప్తంగా ఎన్నో భాషలు ఉన్నా.. అందులో కొన్ని ఇండస్ట్రీల్లో మాత్రమే పాన్ ఇండియా రేంజ్‌లో పేరున్న దర్శకులు ఉన్నారు. మరీ ముఖ్యంగా సౌత్ ఇండియాలో ఇప్పటికే కొందరు డైరెక్టర్లు తమదైన మార్కును చూపించారు. అలాంటి వారిలో కన్నడ ఇండస్ట్రీకి చెందిన ప్రశాంత్ నీల్ ఒకడు. 'కేజీఎఫ్' ఫ్రాంచైజీతో దేశ వ్యాప్తంగా ప్రభావాన్ని చూపించిన అతడు.. వరుస ప్రాజెక్టులతో దూసుకెళ్తున్నాడు. 'కేజీఎఫ్'తో వరల్డ్ ఫేమస్ అయిన ప్రశాంత్ నీల్.. ఆ తర్వాత పాన్ ఇండియా స్టార్ ప్రభాస్‌తో 'సలార్: సీజ్‌ఫైర్' సినిమాను చేశాడు. ఇది మంచి రెస్పాన్స్‌ను అందుకోవడంతో పాటు బాక్సాఫీస్ మీద భారీ ప్రభావాన్నే చూపించింది. దీని తర్వాత అతడు ఈ చిత్రం సీక్వెల్‌ను చేస్తున్నట్లు ప్రకటించాడు. అలాగే, జూనియర్ ఎన్టీఆర్‌తోనూ ఓ భారీ ప్రాజెక్టును అనౌన్స్ చేసేశాడు. ప్రశాంత్ నీల్ తన తదుపరి ప్రాజెక్టును జూనియర్ ఎన్టీఆర్‌తోనే చేస్తాడని, ప్రస్తుతం ఈ మూవీకి సంబంధించిన వర్క్‌నే చేస్తున్నాడని జోరుగా వార్తలు వస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభాస్ పుట్టినరోజును



పురస్కరించుకుని హెంబళే ఫిల్మ్స్ సంస్థ 'సలార్ 2' సినిమా షూటింగ్ ప్రారంభం అయిందని అధికారికంగా ప్రకటించింది. దీంతో ప్రశాంత్ లైనప్‌పై అనుమానాలు పెరిగిపోయాయి. వాస్తవానికి ప్రశాంత్ నీల్ ముందుగా జూనియర్ ఎన్టీఆర్ సినిమానే చేయాలని అనుకున్నా.. హెంబళే సంస్థ 'సలార్ 2'నే కంప్లీట్ చేయాలని పట్టుబట్టినట్లు వార్తలు వస్తున్నాయి. అయితే, ప్రభాస్ ఇప్పుడు వరుసగా 'ది రాజా సాబ్'తో పాటు 'ఫౌజీ' మూవీలను చేసేందుకు ప్లాన్ చేసుకున్నాడు. కాబట్టి 'సలార్ 2' మూవీకి ఇప్పట్లో డేట్లు కేటాయించలేడు. కాబట్టి ఈ విషయంలో ప్రశాంత్ నీల్ సేఫ్ అయిపోయాడని అనుకోవచ్చు. జూనియర్ ఎన్టీఆర్ కూడా ఇప్పుడు 'వార్ 2' సినిమా షూటింగ్‌లోనే పాల్గొంటున్నాడు. వచ్చే జనవరి లేదా ఫిబ్రవరి వరకూ అతడు కూడా ఖాళీగా ఉండడు.

కాబట్టి అప్పటి వరకూ ప్రశాంత్ తన పనులతో తాను బిజీగా ఉండొచ్చు. ఆ తర్వాత ఎన్టీఆర్ సినిమాను పట్టాలెక్కించే అవకాశం ఉంది. అంటే ప్రస్తుతానికి ప్రశాంత్ నీల్ ఓటు తారక్‌కు మాత్రమే వేయాలని చూస్తున్నట్లు చెప్పుకోవచ్చు.

ఈ టైంలో అతడు ఈ సినిమాకు సంబంధించిన బౌండెడ్ స్క్రిప్టును రెడీ చేసుకోవాలని చూస్తున్నట్లు తెలిసింది. మొత్తానికి ఇద్దరు బడా హీరోలతో కమిట్‌మెంట్లు ఉన్నా.. వాళ్ల వాళ్ల పనుల వల్ల ప్రశాంత్ నీల్‌పై మాత్రం ఎలాంటి ఒత్తిడి లేదని చెప్పొచ్చు. ఇది ఒకరకంగా అతడి రాబోయే ప్రాజెక్టుకు ప్లస్ అవుతుందని విశ్లేషకులు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# సరికొత్త అవతారంలో



హారర్ అన్నది కొత్త హాస్యం అంటూ తన కొత్త అవతారాన్ని ప్రదర్శిం చారు అగ్ర కథానాయకుడు ప్రభాస్. ఆయన తొలిసారి హారర్ కథతో 'రాజాసాబ్' చేస్తున్న సంగతి తెలిసిందే. మారుతి దర్శకత్వం వహిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టి.జి.విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. బుధవారం ప్రభాస్ పుట్టినరోజు. ఈ సందర్భంగా 'రాజాసాబ్' మోషన్ పోస్టర్‌ని విడుదల చేశారు. అందులో ప్రభాస్ వయసు మీద పడిన వ్యక్తి గెటప్‌లో సరికొత్త అవతారంలో దర్శనమిచ్చారు. స్టైలిష్ లుక్ మాత్రమే కాకుండా... సినిమా లో మరో అవతారం కూడా ఉందని ఆ ప్రచార చిత్రం చాటిం ది. భాషతో సంబంధం లేకుండా అన్ని ప్రాంతాల్లోనూ విశేషమైన అభిమానగణాన్ని సొంతం చేసుకున్నారు ప్రభాస్. ఆయన చేస్తున్న ఈ కొత్త రకమైన కథపై భారీ అంచనాలున్నాయి. బుధవారం వెల్లువెత్తిన పుట్టినరోజు శుభాకాంక్షలతో ప్రభాస్ తడిసి ముద్దయ్యారు. ఈ సందర్భంగా ఆయనతో సినిమాలు చేస్తున్న నిర్మాణ సంస్థలు, ఆయా చిత్రాలకి సంబంధించిన పలు ఆసక్తిక రమైన విషయాల్ని బయట పెట్టాయి. ప్రభాస్ కథానాయకుడిగా... ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో రూపొందుతున్న 'సలార్ 2' చిత్రీకరణ మొదలైనట్టు నిర్మాణ సంస్థ హొంబలే ఫిల్మ్స్ వెల్లడించింది. ఘన విజయం సాధించిన 'సలార్'కి కొనసాగింపుగా రూపొందుతున్న చిత్రమిది. ప్రశాంత్ నీల్ చేస్తున్న సినిమాల కారణంగా 'సలార్ 2' ఆలస్యమవుతుందేమో అనుకున్నారంతా. కానీ 20 రోజులపాటు సాగే షెడ్యూల్‌ని ఇప్పటికే మొదలుపెట్టినట్టు నిర్మాణ సంస్థ ప్రకటించి అందరినీ ఆశ్చర్యంలో ముంచెత్తింది. ఈ కబురు అభిమానుల్లో మరింత జోష్ నింపింది.



# నా విలువను పెంచదు..

ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్న భామల్లో ఒకరు సాయి పల్లవి. ఈ బ్యూటీ నటిస్తోన్న సినిమాల్లో ఒకటి అమరన్. శివకార్తికేయన్ నటిస్తోన్న ఈ చిత్రం అక్టోబర్ 31న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో పాల్గొంటుంది. సాధారణంగా బాలీవుడ్ సెలబ్రిటీలు తమ స్టార్‌డమ్, మార్కెట్‌ను పెంచుకునేందుకు పీఆర్ ఏజెన్సీలను పెట్టుకుంటారని తెలిసిందే. అమరన్ ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్న సాయిపల్లవి బీటౌన్‌లో పీఆర్ మాఫియా గురించి చెప్పుకొచ్చింది. తన ఇమేజ్‌ను పెంచుకోవడానికి పీఆర్ ఏజెన్సీ ఆఫర్‌ను తిరస్కరించిందట సాయిపల్లవి. ఈ విషయాన్ని ఓ ఇంటర్వ్యూలో చెప్పింది. బాలీవుడ్‌కి చెందిన ఓ వ్యక్తి ప్రొఫెషనల్‌గా నా ఇమేజ్‌ను మరింత పెంచుకునేందుకు ఏజెన్సీ అవసరమా..? అని అడిగాడు. అలా చేస్తే నేను లైమ్‌లైట్‌లో ఉంటా. అందరూ నా గురించి మాట్లాడతారని అతడు చెప్పాడు. నేను మాత్రం వద్దని చెప్పాను. ఎందుకంటే పీఆర్ ఏమీ ఇవ్వదు. అంతేకాదు పీఆర్ నా విలువను పెంచదు. నా గురించి తరచూ మాట్లాడితే జనాలకు విసుగు వస్తుంది. నేను ఖాళీ పబ్లిసిటీ కంటే నిజమైన అనుబంధానికి ఎక్కువ విలువ ఇస్తానని చెప్పుకొచ్చింది సాయిపల్లవి. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. సాయిపల్లవి మరోవైపు నాగచైతన్య హీరోగా నటిస్తోన్న తండేల్‌లో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఇందులో శ్రీకాకుళం అమ్మాయి సత్యగా కనిపించనుంది. హిందీలో రామాయణతోపాటు టైటిల్ ఫిక్స్ కాని మరో సినిమా కూడా చేస్తోంది.



Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

# కెనాల్స్ నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలి

**- ఇరిగేషన్ అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి**






సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జనవరి 06 (తెలంగాణ పత్రిక): జిల్లాలోని దుబ్బాక శాశనసభ నియోజకవర్గం పరిధిలో పెండింగ్ లో ఉన్నా ఇరిగేషన్ కెనాల్స్ నిర్మాణాలను త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య తో కలిసి దుబ్బాక నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న ఇరిగేషన్ కెనాల్స్ నిర్మాణం, భూసేకరణ పై ఇరిగేషన్, రెవిన్యూ, ఫారెస్ట్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న కాళేశ్వరం ప్రాజెక్టు మరియు ఇతర మెయిన్ కాల్వలు, డిస్ట్రిబ్యూటరీ కాల్వల నిర్మాణ పెండింగ్ సమస్యలను త్వరగా పరిష్కరించి నిర్మాణం పూర్తి చేయాలన్నారు. అలాగే కాల్వల నిర్మాణానికి అవుసరమైన పెండింగ్ లో ఉన్న భూసేకరణ త్వరగా పూర్తి చేయాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ను ఆదేశించారు. అలాగే ఇరిగేషన్,రెవిన్యూ, పోలీస్, సర్వే అధికారులు చెరువులను పరిశీలించి చెరువశిఖంలో పంటలు వేయకుండా చూడాలన్నారు. అనంతరం విద్యుత్ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించి దుబ్బాక నియోజకవర్గంలో వంగిన కరంట్ పోల్స్, వంగిన వైర్స్, చెడిపోయిన ట్రాన్సఫర్మర్లను పరిశీలించి సరిచేయాలన్నారు. ఈ సందర్భంగా దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గం పూర్తిగా వ్యవసాయం పై ఆధారపడి ఉన్నదని నియోజకవర్గంలోని రైతులకు ఇబ్బంది కలుగకుండా సాగునీరు సరఫరా చెయ్యాలని అదేవిదంగా రైతులకు మరియు ప్రజలకు ఇబ్బంది కలుగకుండా నిరంతరం నాణ్యమైన విద్యుత్ వ్యవసాయానికి మరియు విద్యా సంస్థలకు, ఆసుపత్రులకు, గ్రామపంచాయతీలకు మరియు గృహలకు అందించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, కాళేశ్వరం ప్రాజెక్టు యూనిట్ 1 స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గీత, ఇరిగేషన్ ఇఇ నారాయణ, ఎస్ఇ ఎలక్ట్రీసిటీ చంద్రమోహన్, డిఇ లు, ఏఇ లు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ వర్కర్లకు ఈఎస్ఐపిఎఫ్ సౌకర్యం కల్పించాలి

**- తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి**



**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 6**:కామారెడ్డి జిల్లా మున్సిపల్ వాటర్ వర్క్స్ కార్యాలయంలో మున్సిపల్ కార్మికుల సమావేశని సోమవారం నిర్వహించరు. ఈ సమావేశానికి తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు కనీస వేతనము 26000 ఇవ్వాలని, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం వాటర్ వర్క్స్, ఎలక్ట్రిషన్, కంప్యూటర్ ఆపరేటర్లు, శారటేషన్ కార్మికులకు కనీస వేతనం సుప్రీంకోర్టు జీవో ప్రకారం వేతనాలు ఇవ్వాలన్నారు. అదేవిధంగా ప్రమాదవశత్తు చనిపోయిన కార్మికుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, ఆ కుటుంబాని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, పైన ఉన్నటువంటి అధికారుల వేధింపులు మానుకోవాలని ఆయన అన్నారు. కామారెడ్డి మున్సిపల్ లో కనీస వేతనాలు లేక కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, కనీసం నిత్యవసర సరుకుల పెరుగుతున్న వాటికి అనుగుణంగా కార్మికుల వేతనాలను పెంచడం లేదన్నారు. జీవో 60 ప్రకారం వేదానాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. లేనియెడల భవిష్యత్తులో కామారెడ్డి మున్సిపల్ కార్మికులు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు విఎల్ నరసింహారెడ్డి, ఏఐటీయూసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింగ్ రావు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పి బాలరాజు, ఉపాధ్యక్షులు ఎల్ దశరథ్, రైతు సంఘం నాయకులు దేవయ్య, కామారెడ్డి మున్సిపల్ నాయకులు ఎం లక్ష్మణ్, రాజిరెడ్డి, రాజు, ఏ రాజు, ఆర్ నర్సింగరావు, అయాజ్, లక్ష్మణ్, కిషన్, జుబేర్, సుదర్శన్, శంకర్, రవీందర్, నర్సింలు, సంగారెడ్డి రమేష్, రాములు, అంజయ్య, ఎల్లవ్వ, పద్మ, అంజమని లక్ష్మి, కృష్ణ, నీలం శ్రీనివాస్, విజయ్ కుమార్, శ్రీధర్, నరేష్, రాజా గౌడ్, నాగరాజు, ప్రకాష్ 150 మంది కార్మికులు పాల్గొన్నారు.

# పర్యాటకులను ఆకర్షించేల బ్లాక్ బెర్రీ దివి

**పర్యాటక సాంస్కృతిక శాఖ సెక్రెటరీ స్మితా సబర్వాల్**



**ఏటూరునాగారం (తాడ్వాయి) జనవరి06 తెలంగాణ పత్రిక** ములుగు జిల్లా బ్యూరో":సోమవారం రాత్రి తాడ్వాయి మండలములోనీ మొండ్యాల తొగు సమీపం లోనీ బ్లాక్ బెర్రీ దీవిని పర్యాటక సాంస్కృతిక శాఖ సెక్రెటరీ స్మితా సబర్వాల్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, పర్యాటక అభివృద్ధి సంస్థ తెలంగాణ మేనేజింగ్ డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి లతో కలిసి సందర్శించారుఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రకృతిని ఆస్వాదిస్తూ పర్యాటకులకు ఆహ్లాదం కలిగించే విధంగా, పర్యాటకులను ఆకర్షించే విధంగా, అన్ని ఏర్పాట్లు ఉన్నాయని చాలా బాగా ఏర్పాట్లు చేశారనీ కలెక్టర్ కు అభినందించారు.

# ప్రజావాణి ఆర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి జిల్లా కలెక్టర్



**జనవరి 6 (తెలంగాణ పత్రిక)**జగిత్యాల పట్టణం ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు ఎప్పటికప్పుడు పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ బి,సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు, కలెక్టర్లు బి,ఎస్ లత గౌతమ్ రెడ్డి,కలసి స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 42, ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్, బి, ఎస్ లత గౌతమ్ రెడ్డి, ఆర్డీవోలు, మధుసూధన్, దివాకర్ రెడ్డి,కలెక్టరేట్ ఏ.ఓ. హన్మంతరావు, వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# భవానిపేట పల్లె దావకానకు ఎన్ క్యూ ఏ ఎస్ గుర్తింపు



**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 6**:మాచారెడ్డి మండలంలోని భవానిపేట్ పల్లెదవాఖానను జాతీయ నాణ్యత హామీ ప్రమాణాయ (ఎన్ క్యూ ఏ ఎస్ ) ఎంపికైంది .ఇటీవల జాతీయస్థాయి బృందం తనిఖ నిర్వహించి రోగులకు మెరుగైన్ సేవలంచంచేందుకు అనసరమైన వసతులు కల్పించేందుకు తనిఖ చేసారు. కామారెడ్డి డివిజన్లో లో మొదటి ఎన్ క్యూ ఏ ఎస్ గుర్తిపు పొందినదిగా సోమవారం భవాని పేలు పల్లె దవాఖానను అధికారులు గుర్తించారు. ఈ గుర్తింపు రావడానికి పీహెచ్సి విద్యాదికారి డా,, ఆదర్శ గారు, సిహెచ్ఓ. వెంకట్వర్లు, పల్లె దవాఖాన వైద్యాలు శ్రీకాంత్ ఏఎన్ఎంలు రాజమణి సుమలత ఆశాలు ఇందిరా వసంత లతలు సహకరించడం వల్లేని దావకానికి గుర్తింపు లభించిందని అధికారులు పేర్కొన్నారు.

# ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా, ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్ మెంట్ వారి ఆధ్వర్యంలో

**కళాజాత అయోడిన్ పై అవగాహన**



**గంబిరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 06**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని లింగన్నపేట కొత్తపల్లి కోలమద్ది నర్మాల గ్రామాలలో ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ స్వచ్ఛంద సంస్థ ద్వారా కళాజాత ప్రోగ్రాం నిర్వహించి అయోడిన్ లోపం ద్వారా యుక్త వయస్సు మహిళల్లో పిల్లల్లో మందబుద్ధి శారీరక ఎదుగుదల లోపిస్తుందని గాయిటర్ థైరాయిడ్ వంటి రుగ్మతలు వస్తాయని అందుకు గర్భవతులు పాలిచ్చే తల్లులు విద్యార్థులు అయోడిన్ ఉన్న సీ ఫుడ్ అయినటువంటి చేపలు రొయ్యలు మరియు కూరగాయలు పాలు నాణ్యమైన పౌష్టిక ఆహారం మంచి భోజనం తీసుకోవాలని కళాజాత ప్రోగ్రాం ద్వారా వివరించారు ఇట్టి కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ సంగీత మరియుఅంగన్వాడీ టీచర్స్ మరియు రాయల ఓంకార్ కళాజాత బృందం గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# మల్లాపూర్ ఎంపీడీవో కు వినతిపత్రం



**మల్లాపూర్ జనవరి 06 2025 (తెలంగాణ పత్రిక)** మండల కేంద్రంలోని గ్రామాలలోసమగ్ర కుటుంబ సర్వే చేసిన ఎన్యుమరేటర్ లకు రెండు నెలలు గడుస్తున్నా సర్వే రెమ్యూనరేషన్ ఇంత వరకు అందని విషయములోరెమ్యూనరేషన్ తొందరగా చెల్లించాలని %u=ఖీ% మల్లాపూర్ మండల శాఖ పక్షాన మండల పరిషత్ అభివృద్ధి అధికారికి వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో %u=ఖీ% జిల్లా అధ్యక్షుడు తుంగూరి సురేష్ మరియు టిఆర్టిఎఫ్ మండల అధ్యక్షుడు రాజేందర్, ప్రధాన కార్యదర్శి రాజరత్నం, మండల బాధ్యులు శివరాం ,హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏడు కోట్ల, 98 లక్షల విలువగల

# మత్తుపదర్థాలను ధ్వంసం చేసిన ఎక్సైజ్ శాఖ అధికారులు





**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 6**:నిజామాబాద్ డివిజన్ ప్రొహిబిషన్ , ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ సోమిరెడ్డి ఆదేశాల మేరకు కామారెడ్డి జిల్లాలోని వివిధ స్టేషన్స్ లో ఎన్ డి పి ఎస్ చట్టం ప్రకారం నమోదైన (71) కేసుల్లో నిషేదిత మత్తు పదార్థాలు అయినటువంటి గంజాయి, ఆల్ఫాజోలం, డైజోఫామ్, గంజాయి మొక్కలు జక్రాన్ పల్లి మండలం పడక్కల్ గ్రామంలో గల మెడికేర్ సర్వీసెస్ కెమికల్ ఫ్యాక్టరీలో సోమవారం ధ్వంసం చేయడం జరిగిందని జిల్లా ఎక్సైజ్ అధికారి హనుమంతరావు తెలిపారు. అట్టి నిషేదిత మత్తు పదార్థాల్లో (1285.25) కేజీల ఎండు గంజాయి, (32.585) కేజీల ఆల్ఫాజోలం, (71.845) కేజీల డైజోఫామ్ (114) గంజాయి మొక్కలు ధ్వంసం చేయడం జరిగిందన్నారు. వీటి విలువ సుమారుగా అక్షరాల ఏడు కోట్ల, తొంబై ఎనిమిది లక్షల, డెబ్బై వేల రెండు వందల యాభై రూపాయలు (రూ. 7,98,70,250 ) ఉంటుందని కామారెడ్డి జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఇన్స్పెక్టర్లు విజయ్ కుమార్, మధుసూదన్ రావ్, షాకీర్ హైమద్, సత్యనారాయణ, ఎస్సై విక్రమ్ కుమార్, నగేష్ సిబ్బంది పాల్గొన్నారు.

# మానేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన

**జిల్లా గ్రంథాలయ చైర్మన్ సువాసిని రెడ్డి**



**వెల్దుర్తి మండలం జనవరి 06 తెలంగాణ పత్రిక**మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం మానేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్పర్సన్ సుహాసిని రెడ్డి సందర్శించారు. ప్రభుత్వ పాఠశాల పరిసరాలను ఆ పరిశీలించారు, విద్యార్థులకు అందుతున్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటిస్తూ వారి విద్యా సామర్థ్యాన్ని పరిశీలించారు. శ్రద్ధగా చదివి మంచి ఫలితాలు సాధించి గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు నరేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మహేష్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్,శేఖర్ గౌడ్ , నంబూద్రి , పోతిరెడ్డి, మల్లేష్ చారి, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# జిల్లా ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో డ్రగ్స్ డిస్పోజల్ కమిటీ ఆదేశాల మేరకు..

**ఈరోజు డి డి సి (డ్రగ్ డిస్పోజల్ కమిటీ) ఆమోదించిన (40) ఎన్ డి పి ఎస్ కేసులలో**







**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 06**నిజామాబాద్ జిల్లాలో గల జక్రాన్ పల్లి వద్ద శ్రీ మెడికేర్ యందు నిషిద్ధ వస్తువులు డి పి ఈ ఓ నిజామాబాద్ కె.మల్లారెడ్డి ఆధ్వర్యంలో ధ్వంసం చేయబడ్డాయి.నిషిద్ధ వస్తువుల వివరాలు క్రింద విధము గా కలవు.1.) ఎండు గంజాయి 548.15 కిలోలు2.) అల్ప్రాజోలం 3.353కిలోలుమొత్తం విలువ –58 లక్షల 15 వేలు. అని నిజామాబాద్ జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ తెలిపారు.

# పోచంపేట గ్రామపంచాయితీ భవనాన్ని ప్రారంభించిన ఏం.ఎల్.ఏ సంజయ్ కుమార్



**సారంగాపూర్ మండల్ (తెలంగాణ దినత్రిక)** జనవరి6సారంగాపూర్ మండల పోచంపేట గ్రామంలో 20 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మనోహర్ రెడ్డి,తాజా మాజీ సర్పంచ్ రమేష్,ఉప సర్పంచ్ సంధ్య రమేష్, పాక్స్ చైర్మన్ మల్లారెడ్డి,మాజీ సర్పంచ్ లు శేఖర్ గౌడ్,రాజేందర్ రెడ్డి, ఎంపిడిఒ గంగాధర్,,గ్రామ మండల నాయకులు,అధికారులు ,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి సమక్షంలో రాణా ప్రతాప్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



**నర్సంపేట జనవరి 6( తెలంగాణ పత్రిక ప్రతినిధి)**బిజెపి రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర మంత్రివర్యులు తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి సమక్షంలో పుట్టినరోజు వేడుక జరుపుకున్న బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాపరెడ్డి

# మంత్రిగారు.... ఒక్కసారి ఈ జాతీయ రహదారి పనులు చూడండి...!

### - జాతీయ రహదారి పనులు ఇదేవిధంగా ఉంటాయా?హా



**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 6:**మంత్రిగారు.... కోట్లాది రూపాయల వ్యయంతో మెదక్ నుంచి రుద్రూర్ వరకు కొనసాగుతున్న 765 డి ,జాతీయ రహదారి పనులు ఒక్కసారి చూడండి.. ఈ రహదారి పనులు నాణ్యతగా ఉన్నాయా? లేక నాణ్యతకు తోట్లు పొడుస్తున్నారా? మంత్రిగారు మీరే తేల్చి చెప్పాల్సి ఉంది. ఎల్లారెడ్డి, బాన్సువాడ, జుక్కల్ ఎమ్మెల్యేలు మాత్రం జాతీయ రహదారి నాణ్యత పై మాట్లాడటం లేదు. ఆ కాంట్రాక్టర్కు ,ఈ ఎమ్మెల్యేలకు మధ్య ఏం సంబంధం ఉందో గాని, కోట్ల రూపాయలు వెచ్చించి, భవిష్యత్ తరాలకు జాతీయ రహదారి నిర్మాణం పనులు చేపట్టడానికి, కేంద్ర ప్రభుత్వం నుంచి భారీ ఎత్తున నిధులు మంజూరు అవుతుంటే పనులు మాత్రం నాసిరకంగా కొనసాగుతున్నాయి. వాస్తవానికి ఉన్న పాత రోడ్డును పూర్తిగా తొలగించి ,అడుగున్నర లోతు త్రవ్వకాలు జరిపి దొడ్డు కంకర, సన్నం కంకర, మొరం, సిమెంట్ కంకర్తో వేసి రోలర్ తో తొక్కించవలసి ఉండగా, ఈ నిబంధనలను గాలికి వదిలేశారు. ముఖ్యంగా జాతీయ రహదారి నిర్మాణం పనుల్లో ఎంత నీటిని తడుపుతే అంత రహదారి పటిష్టంగా ఉంటుంది. కానీ మంత్రిగారు... ఆ కాంట్రాక్టర్కు ఎవరి అండదండలు ఉన్నాయో లేవో కానీ 20 ఏళ్ల పాటు పటిష్టంగా ఉండవలసిన ఈ జాతీయ రహదారి పనులకు తూట్లు పొడుస్తున్నారు. నిజాంసాగర్ బొగ్గు గుడిసె వద్ద బైపాస్ రోడ్డు నిర్మాణానికి మొరం ,కంకర వేసి రోడ్డును ఎత్తు పెంచాల్సి ఉండగా దానిని పక్కనపెట్టి, కాంట్రాక్టర్ వేరే చోట రోడ్డు మీది తారు మట్టిని తీసుకువచ్చి ఎత్తు పెంచడానికి వినియోగిస్తున్నారు. జాతీయ రహదారి పనులు అంటే ,ఏ విధంగా పటిష్టంగా ఉండాలో నిబంధనలు వెల్లడిస్తున్నాయి. కానీ కాంట్రాక్టర్ మొత్తం దానిని తుంగలో తొక్కి ఇష్ట రాజ్యాంగ పనులు సాగుతుంటే, ఆ ప్రాంత ప్రజలు పనులపై పెదవి విధిస్తున్నారు గానీ, మూడు నియోజకవర్గాలకు రాజ్యమేలుతున్న ఎమ్మెల్యేలు మాత్రం ఈ జాతీయ రహదారి పనుల తీరుపై పర్యవేక్షణ చేయకపోవడం కారణం ఏందో తెలియడం లేదు. మంత్రిగారు... మంగళవారం కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం లో పర్యటన కు రానున్న దృష్ట్యా, ఈ రహదారి పనులు ఒక్కసారి మీ వాహనాన్ని ఆపి చూడండి. పనులు నాణ్యతంగా ఉన్నాయా? లేదా మీరే ఓ మంత్రి స్థాయిలో తేల్చండి.హా అంటూ మూడు నియోజకవర్గాల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. రోడ్డును ఎత్తు పెంచవలసి ఉండగా, ఉన్న రోడ్డుపై రెండు అంగుళాలతో తారు తొలగించి ,ఆ స్థానంలో కంకర వేసి మళ్లీ తారుపోసి ఎత్తు పెంచకుండా, అదే స్థాయిలో నిర్మాణం పనులు జరుగుతున్నాయి. ఈ విషయంలో సంబంధిత శాఖ అధికారులకు వివరణ అడిగితే పనులు అట్లనే ఉంటాయి ,అంటూ సమాధానం చెప్పి చేతులు ఎత్తివేస్తున్నారు.. కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణం నుంచి రుద్రూర్ వరకు 96 కిలోమీటర్లు, 898 కోట్ల



రూపాయలతో ఈ పనులు చేపడుతున్నారు. భారీ ఎత్తున చేపడుతున్న ఈ జాతీయ రహదారి నిర్మాణంలో అడుగడుగుల నాణ్యత లోపిస్తుంది. ఒక వైపు రహదారి నిర్మాణం సక్రమంగా జరగడం లేదు, మరొకవైపు మురికి కాలువ నిర్మాణం నాణ్యతంగా చేపట్టడం లేదు. వీటికి సరియైన నీటితో తడపకపోవడం వల్ల ఎక్కడికక్కడ పగుళ్ల బారిన పడుతున్నాయి. అయినా సంబంధిత శాఖ అధికారులు కాంట్రాక్టర్ పై ఎలాంటి చర్యలు తీసుకోకుండా మౌనంగా ఉండడం పట్ల ,అధికారుల పనితీరుపై విమర్శలు తల ఎత్తుతున్నాయి. రోడ్డు పక్కన వేసిన కంకర రోడ్డుపై నీటితో తడపక పోవడంతో ధూళి ,దుమ్ముతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. కానీ కోట్ల రూపాయలతో చేపడుతున్న ఈ పనులను నాణ్యతంగా చేపిద్దామన్న ఆలోచన సంబంధిత శాఖ అధికారులకు కలగకపోవడం, దీనికి తోడు మూడు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, ఎంపీ సురేష్ షెట్కర్ ఈ పనులపై పర్యవేక్షణ చేపట్టకపోవడం వల్ల జాతీయ రహదారి పనులు ఇష్ట రాజ్యాంగ కొనసాగుతున్నాయి. రెండు దశాబ్దాల పాటు పటిష్టంగా ఉండాల్సిన ఈ రహదారి పనుల ప్రారంభంలోనే నాణ్యతకు తూట్లు పొడుస్తున్నారు. మంత్రి గారు ఈ జాతీయ రహదారి పనులను పర్యవేక్షించండి.

## దేశ్ పాండే ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన



**కొండపాక, జనవరి 06, (తెలంగాణ పత్రిక)**:దేశ్పాండే ఫౌండేషన్ ఆధ్వర్యంలో విశ్వనాథ్పల్లి గ్రామంలో సోమవారం ఫిల్డ్ డేస్ మీటింగ్ ను నిర్వహించి రైతులకు, కో ఫార్మర్స్ కి పంట అవశేషాలు వాటి నిర్వహణ, బయోచర్ తయారీ దాని ప్రయోజనాలు, వర్మిబెడ్ తయారీ, కంపోస్టింగ్,హెచ్డీపిఎస్, బొటానికల్స్ యెక్క ప్రాముఖ్యత, గ్రీన్ ఎరువు వలన కలిగే ఉపయోగాలు, జెండర్ సెన్సిటైసేషన్ గురించి వివరించారు. అలాగే ఉత్తమ రైతుగా కోడెల మల్లేశంను గుర్తించి వారికి దేశ్పాండే ఫౌండేషన్ వారు సర్టిఫికెట్ తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో దేశ్పాండే ఫౌండేషన్ ఐఎస్టిల్ 17 సిద్దిపేట ఫీల్డ్ ఫెసిలిటేటర్ లు ధర్గయ్య, రవి, నరేందర్,నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నకోడూరు తాసిల్దర్ కార్యాలయంలో అవకతవకలు

### మండల అధ్యక్షుడు సురగోని శేఖర్ గౌడ్

**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జనవరి 06 చతెలంగాణ పత్రిక):** చిన్నకోడూరు మండలం తాసిల్దార్ కార్యాలయంలో అనేక అవకతవకలు జరిగాయని, ఈ విషయంపై ప్రజావాణిలో ఫిర్యాదు చేశామని బిజెపి చిన్నకోడూరు మండల అధ్యక్షుడు సురగోని శేఖర్ గౌడ్ తెలిపారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్.టి.ఐ చట్టం ప్రకారం దరఖాస్తు చేసుకోగా వచ్చిన సమాచారంలో అనేక విషయాలు వెలుగులోకి వచ్చాయన్నారు. రెవెన్యూ రికార్డులలో, సర్టిఫికెట్ల జారీలో, ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ల జారీలో అవకతవకలు జరిగాయన్నారు.ఈ కంటి విషయంపై ప్రజావాణిలో ఫిర్యాదు చేశామని.... ప్రభుత్వ అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

# నిర్మల్ ఉత్సవాలు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సీతక్క

### చరిత్రను వెలికి తీయడంలో జిల్లా కలెక్టర్ చేస్తున్న సేవలు అమోఘం

### శాంతిభద్రతలను కాపాడడంలో ఎస్పి జానకి షర్మిల తీసుకుంటున్న నిర్ణయాలు అద్భుతం

### తరాల చరిత్రను భవిష్యత్తుకి అందించాలి అనే అంశం అద్భుతంగా అనిపించింది- మంత్రి సీతక్క














**నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-జనవరి 6:-** తెలంగాణ రాష్ట్ర చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో నిర్మల్ ఉత్సవాలు పేరిట నిర్వహిస్తున్న ప్రదర్శన చాలా అద్భుతంగా ఉందని అందుకు తన వంతు ప్రయత్నం గా అన్ని శాఖల అధికారులతో మమేకమై జిల్లా చర్చను భవిష్యత్ తరాలకి అందించాలి అనే కోణంలో ఆలోచన చేస్తున్న కలెక్టర్ అభిలాష అభినవ్ కి మనస్ఫూర్తిగా నా తరపున కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను అని మంత్రి సీతక్క తెలియజేశారు ఆదివారం ప్రారంభమై మంగళవారం ముగియనున్న నేపథ్యంలో పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క లు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంగా కాంగ్రెస్ పార్టీ తరపున కార్యకర్తలను ఉద్దేశించి రానున్న స్థానిక సంస్థల నేపథ్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సమావేశం ముగియగానే ఆయా నియోజకవర్గాల నాయకులు మరియు రాష్ట్ర పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ తిరిగి హైదరాబాద్ వెళ్లిపోవడంతో ఇంచార్జి మంత్రిగా ఉన్న ధనసరి అనసూయ ( సీతక్క) నిర్మల్ ఉత్సవాలను తిలకించేందుకు ముఖ్యఅతిథిగా హాజరై ముందుగా ఐ లవ్ నిర్మల్ అనే సెల్ఫీ పాయింట్ వద్ద నిలబడి ఫోటోలు దిగిన తర్వాత స్టాల్స్ లను సందర్శించి అనంతరం జిల్లా అన్ని శాఖల అధికారులతో కలిసి ఫోటో దిగారు. అనంతరం నాయకులు దండే విట్టల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మంత్రి సీతక్క ఇలా పలువురు మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు నిర్మల్ జిల్లా చరిత్రను తెలిపే విధంగా ఉత్సవాలను ఆంగ్లంగా వైభవంగా నిర్వహిస్తున్నందుకు సంతోషంగా ఉందని వారి అభిప్రాయాలను తెలియజేసే ప్రయత్నం చేశారు. అలా వేల సంఖ్యలో పాల్గొన్న పట్టణ ప్రజలతో పాటు నాయకులు అధికారులు సాంస్కృతిక కార్యక్రమాలు ఆయా వంటల రుచులు నిర్మల్ జిల్లా చరిత్రను తెలిపే కార్యక్రమాలతో పాటు సెల్ఫీ పాయింట్ మరియు ఫోటో షూట్ కోసం ఏర్పాటుచేసిన ప్రదేశాల్లో ఫోటోలు దిగుతూ చిన్నారులు సైతం సంతకాలు చేస్తూ ఐ లవ్ నిర్మల్ అంటూ అంతా కలిసి ఆనందంగా ఆల్హాదకరమైన వాతావరణంలో ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి.

# హలో మాదిగ లక్ష డప్పులతో చలో హైదరాబాద్





**తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక వర్గ ఇన్చార్జి జనవరి 06**హలో మాదిగ లక్ష డప్పులతో వెయ్యి గొంతుకలతో చలో హైదరాబాద్ కు తరలిరావాలని కళాకారుల కవాతు సంఘం జిల్లా ఇన్చార్జి కోట వీరస్వామి మాదిగా అన్నారు. మఠంపల్లి మండల కేంద్రంలో నియోజకవర్గ ఇన్చార్జి బచ్చలకూరి ప్రసాద్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఇరుగు ప్రభు వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా మాదిగ కళాకారుల సంఘం జిల్లా ఇన్చార్జి కోట వీరస్వామి మాదిగ విచ్చేసి మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ ఉద్యమంతో సామాజిక న్యాయంతో అలుపెరగని పోరాటం చేస్తూ ఎస్సీ మాదిగ మరియు ఉప మాదిగ కులాలకు విద్యా ఉద్యోగ అన్ని రంగాలలో భారత రాజ్యాంగంలో పొందుపరిచిన అన్ని కులాలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లలో ఎవరి వాటా వారికి దక్కాలని నిరంతరంగా శ్రీ మందకృష్ణ మాదిగ వారి నాయకత్వంలో పోరాటం చేస్తే సుప్రీంకోర్టు తీర్పు అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏబిసిడి వర్గీకరణ త్వరగా చేయాలని వెయ్యి గొంతుకుల లక్ష డప్పుల ప్రదర్శనను చలో హైదరాబాద్ ద్వారా మాదిగల మండే గుండెచప్పుడు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అందుకు మాదిగలు మాదిగ కళాకారులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమ అనంతరం మండల మాదిగ కళాకారుల కమిటీ ఎన్నిక చేయడం జరిగింది. మాదిగ కళాకారుల మండల అధ్యక్షులుగా సత్తారపు శివ మాదిగ ఉపాధ్యక్షులుగా గుండె పంగు గోపి మాదిగ ప్రధాన కార్యదర్శిగా చడపంగు కృష్ణమాదిగ అధికార ప్రతినిధిగా బచ్చలకూరి నాగేష్ మాదిగ కోశాధికారిగా శాంతి కుమార్ మరియు కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఎం ఎస్ పి మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు చిన్నపంగు ఆదినారాయణ నందిపాటి సైదులు ఏలేటి జయరాజు కొమ్ము కరుణాకర్ కొమ్ము వీరబాబు గుండే పంగు నాగార్జున ఊబ్బేపల్లి శ్రీనివాస్ కొత్తపల్లి గణేష్ చిన్న పొంగు లాజరు కటికం కనకయ్య కొత్తపల్లి ప్రశాంత్ పాతకోటి వెంకటేశ్వర్లు ఇరుగు సన్ని నందిపాటి రాంబాబు అమరవరపు నరేష్ తదితరులు పాల్గొన్నారు

# 18 ఏళ్లు దాటినవారు మాత్రమే లైసెన్సు కలిగి ఉండి వాహనాలు నడపాలి

### -మెటార్ వెహికిల్ ఇన్ స్పెక్టర్ వాసుదేవ రావు

### - జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాల సందర్భంగా

### - విద్యార్థులకు అవగాహన సదస్సు




**ఎప్బేరు జనవరి06 ( తెలంగాణ పత్రిక)**రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించాలని 18 ఏళ్లు దాటినవారు మాత్రమే లైసెన్సు కలిగి ఉండి వాహనాలు నడపాలని పెబ్బేరు మెటార్ వెహికిల్ ఇన్ స్పెక్టర్ వాసుదేవ రావు అన్నారు. సోమవారం రోజు ఈ సందర్భంగా ఆయన పెబ్బేరు పట్టణంలోని మోడల్ స్కూల్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా పెబ్బేరు ఎంవీఐ వాసుదేవ రావు మోడల్ స్కూల్ లో స్టూడెంట్లకు అవగాహన సదస్సు నిర్వహించగా వారు కొన్ని ప్రదర్శనలను తయారు చేసి ట్రాఫిక్ నియామాలపై అవగాహన కల్పించారు. 18 ఏళ్లు దాటినవారు మాత్రమే లైసెన్సు కలిగి ఉండి వాహనాలు నడపాలని, ట్రాఫిక్ రూల్స్ తప్పకుండా పాటించాలని చెప్పారు. బైక్పై వెళ్లేవారు హెల్మెట్ ధరించాలని, కారులో వెళ్లేవారు సీట్ బెల్టు వేసుకోవాలని చెప్పారు. మద్యం తాగి వెహికిల్స్ నగడపరాదని, బస్సులు, లారీలు నడిపే వారు పరిమితికి మించి వేగంగా వెళ్లకుండా ప్రయాణికులను కాని, సరుకులను కాని సురక్షితంగా గమ్య స్థలనాలకు చేర్చాలని చెప్పారు. హెవీ వెహికిల్ నడిపేవారు తప్పకుండా హెవీ లైసెన్సు కలిగి ఉండాలని, వెహిక్ఇల్స్కు ఇన్సూరెన్స్ చేయించుకుకోవాలని సూచించారు. టాటా ఏస్ ఆటోలలో కూలీలను పరిమితికి మించి తీసుకెళ్లరాదని, ట్రాక్టర్లలో వ్యవసాయ కూలీలను తీసుకెళ్లకూడదని చెప్పారు.అనంతరం ప్రదర్శనల్లో గెలిచిన స్టూడెంట్లకు త్వరలో జడ్చర్లకు రానున్న మంత్రి పొన్నంప్రభాకర్ చేతులమీదుగా బహుమతులు అందజేసేలా చూస్తామని ఎంవీఐ వాసుదేవ రావు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నరేష్,విజయలక్ష్మి,చిన్నగోపాల్ ,మంగమ్మ, సుమిత్ర, హేమలత, సాహిత్య,ఉదయ,హఫీజ,వేణుగోపాల్ పాల్గొన్నారు.

# చైనా మాంజాలకై పోలీసుల దాడి

### - రూ.1,19,700 విలువైన 2006 చైనా మాంజా బండల్స్ స్వాధీనం చేసు ఉందికున్న పోలీసులు.





**సిద్దిపేట, జనవరి 06 (తెలంగాణ పత్రిక):** ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజాలను (267 చైనా మాంజా బండల్స్) రూ.1,19,700 విలువైన మాంజాలను సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సిద్దిపేట టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్ది మురళి బాలాజీ బుక్ డిపో సిద్దిపేట పట్టణం అతని పాత ఇల్లు పారుపల్లి స్ట్రీట్ లో ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజా కలిగి ఉన్నాడని మరియు రహస్యంగా అమ్ముతున్నాడని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు వెళ్లి పాత ఇంటిలో తనిఖీలు చేసి 267 చైనా మాంజా బండల్స్, రూ.1,19,700 వి డబ్బు స్లగలవి స్వాధీనం చేసుకుని సిద్దిపేట టూ టౌన్ పోలీసులకు అప్పగించడం జరిగింది ఏడు నెలల కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. ఎంఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు, మాట్లాడుతూ గ్రామాలలో, పట్టణాలలో ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజాను ఎవరైనా కలిగి ఉన్నా ఇతరులకు అమ్మిన చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నైలాన్, సింథటిక్ దారాలతో తయారు చేసే ఈ చైనా మాంజాలతో మనుషులతో పాటు ఎగిరే పక్షులకు ప్రమాదకరం రోడ్లపై మోటార్ సైకిల్ తో వెళ్లే వారికి కూడా అది చూడకుండా మెడకు కాళ్లకు తట్టుకొని చనిపోయిన సంఘటనలు కూడా జరిగాయి. మరియు పర్యవరణానికి విపత్తుగా కావడంతో జాతీయ హరిత ట్రిబ్యూనల్ ఆదేశాలను మేరకు చైనా మాంజా విక్రయాలు, వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగింది.ఏవరైన చైనా మాంజా విక్రయిస్తున్న, కలిగి ఉన్న, సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.


# పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష విధానం గురించి అవగాహన

### - జిఎంఆర్ విద్యాసంస్థల రెస్పాండెంట్ వంటేరు గోపాల్ రెడ్డి



**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 06, (తెలంగాణ పత్రిక):**సిద్దిపేట జిల్లా గజ్వేల్ జిఎంఆర్ విద్యాసంస్థల కరస్పాండెంట్ వంటేరు గోపాల్ రెడ్డి సోమవారం ఎంపీహెచ్ఎస్ బంగ్లా వెంకటపూర్, గజ్వేల్ పాఠశాలను సందర్శించి పదో తరగతి విద్యార్థిని, విద్యార్థులకు ఇంగ్లీష్ సంబంధించి మెలకువలను, పరీక్ష విధానము, గ్రామర్ తదితర విషయాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల బృందము, ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోపాల్ రెడ్డి మాట్లాడుతూ బంగ్లా వెంకటాపూర్ పాఠశాలకు ఇంగ్లీష్, హిందీ పోస్ట్ లు మంజూరు చేయాలని ప్రభుత్వం ను కోరారు. ఈ పాఠశాలకు మళ్లీ అప్పుడప్పుడు వచ్చి క్లాసులు తీసుకుంటానని విద్యార్థులకు తెలిపారు. పాఠశాల తరఫున గోపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసారు.

# సంక్రాంతికి వస్తున్నామంటూ సందడి చేసిన టీం ఇబ్బందిపడ్డ నిజామాబాద్ నగర ప్రజలు దారి లేక పోవడంతో వెనుతిరిగిన అంబులెన్స్ సినిమా తారలను చూసేందుకు ఎగబడ్డ యువకులు పాస్ ల కోసం తిప్పలు..









**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 06**సంక్రాంతికి వస్తున్నామంటూ సినిమా టీం నిజామాబాద్ లో సందడి చేసింది. విఐపి , వివిఐపి, ఎం వి ఐ పి పాసులు ఇస్తూ ట్రైలర్ రిలీజ్ చేయడంతో నిజామాబాద్ ప్రజలను ఆకట్టుకున్నారు. కానీ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో లేదా సిటీ బయట బహిరంగ ప్రదేశాల్లో నిర్వహించాల్సిన ఇంత పెద్ద గ్రాండ్ ఈవెంట్ ను నిజామాబాద్ నడి బోడ్డున పాత కలెక్టరేట్ లో ఏర్పాటు చేయడంతో పాటు పాసులకోసం ఇబ్బందులు పడ్డారు.సినిమాను ప్రజలకు చేరువ చేసి ప్రజలకు ఆనందం పంచుదామనుకున్న టీం ప్రజలు ఇబ్బందులు పడేలా చేసిందని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నగరం నడి బోడ్డున ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం సరికాదని, ఇటీవల హైదరాబాదులో సంధ్య థియేటర్ లో జరిగిన తొక్కిసలాటలో అస్వస్థతకు గురై రేవతి అనే మహిళ చనిపోయిన విషయం అందరికీ తెలిసిందే. మళ్లీ ఇలాంటి కార్యక్రమాలు ఇరుకు రోడ్లలో ఏర్పాటు చేయడం సరికాదని ప్రజలు వాపోతున్నారు. అంతేకాకుండా పాత కలెక్టరేట్ మైదానంలో ఏర్పాటుచేసిన సినిమా హీరో వెంకటేష్ తో పాటు సినిమా నటీనటులు రావడంతో జనం భారీగా తరలివచ్చారు. భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాసులు లేని వారు ప్రహరీ గోడ ద్వారా లోనికి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇది ప్రమాదకరమని తెలిసినా ఎలాంటి ఇబ్బందులు ఎదురైన లెక్కచేయకుండా గోడ దూకడం వారి అభిమానానికి హద్దులు లేకుండా పోయాయి.

# రాష్ట్రంలో ఆర్టీసీని అభివృద్ధిలో తెచ్చాం

## -రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్-

## హనుమకొండ లో ఎలక్ట్రికల్ బస్సులను ప్రారంభించిన మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ



హన్మకొండ జిల్లా ప్రతినిధి : జనవరి 6(తెలంగాణ పత్రిక):రాష్ట్రంలో ఆర్టీసీ ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ఇందిరమ్మ ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం హనుమకొండ హయగ్రీవా చారి మైదానంలో వరంగల్ రీజియన్ కు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన 50 ఎలక్ట్రికల్ బస్సులను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పర్యావరణ అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తదితరులతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆర్టీసీని దండగగా మార్చే ప్రయత్నం చేసిందని, కానీ తమ ప్రభుత్వం ఆర్టీసీని పండగ వాతావరణం లోకి తీసుకువచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కారుణ్య నియామకాలను చేపట్టిందన్నారు. కొత్తగా 3000 మందిని నియామకాల ద్వారా ఆర్టీసీ లో ఉద్యోగాలను ప్రభుత్వం కల్పించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా 1000 బస్సులను కొనుగోలు చేసిందని పేర్కొన్నారు. పర్యావరణ హిత మైన ఎలక్ట్రిక్ బస్సులను కొనుగోలు చేసిందన్నారు. తొలి దశలో ఎలక్ట్రిక్ బస్సులను జిల్లా కేంద్రాల నుండి హైదరాబాద్ కు నడిపిస్తుందన్నారు. హనుమకొండ జిల్లాకు 112 ఎలక్ట్రిక్ బస్సులను ప్రభుత్వం కేటాయించిందని, మొదటి విడతలో 50 బస్సులను వరంగల్ రీజియన్కు కేటాయించిందన్నారు. సంక్రాంతి పండుగకు మరో 30 బస్సులను ప్రభుత్వం కేటాయించనుందని పేర్కొన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలలో భాగంగా ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటివరకు 127 కోట్ల మంది మహిళలు రాష్ట్రవ్యాప్తంగా ఉచితంగా ప్రయాణించినట్లు చెప్పారు. దీనివల్ల 4,500 కోట్ల రూపాయలను ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించిందన్నారు. జిల్లాలో ఎలక్ట్రికల్ బస్సుల నిర్వహణ నిమిత్తం చార్జింగ్ స్టేషనులకు 10 కోట్ల రూపాయలను ఖర్చు చేయనుందని తెలిపారు. ఆర్టీసీని గత ప్రభుత్వం ఆర్థిక విధ్వంసం చేయగా ఇందిరమ్మ ప్రభుత్వం ప్రగతి పథంలోకి తీసుకు వెళ్లేందుకు కృషి చేస్తుందన్నారు. భవిష్యత్తులో ఆర్టీసీకి మరిన్ని మంచి రోజులు రానున్నాయి అన్నారు. రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీని గత ప్రభుత్వం ప్రైవేట్ పరం చేసేందుకు ప్రయత్నించిందని పేర్కొన్నారు. తప్పని పరిస్థితుల్లో అప్పటి ప్రభుత్వం యూటర్న్ తీసుకుందన్నారు. సంక్రాంతి నాటికి ప్రతి నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఇచ్చిన వాగ్దానాలతో పాటు ప్రజల సంక్షేమం అభివృద్ధి దృష్ట్యా అనేక పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. హాస్టల్స్ విద్యార్థులకు 40% మెస్ చార్జీలు, 200% కాస్మోటిక్ చార్జీలను ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఆర్టీసీని దండగ అని గత ప్రభుత్వం అంటే, తమ ప్రభుత్వం పండగగా మార్చిందన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో సన్న వడ్లకు ప్రభుత్వం 500 రూపాయల బోనస్ను అందిస్తుందన్నారు. ప్రతి సంవత్సరం నాలుగు లక్షల ఇళ్లను కట్టిస్తామన్నారు. మొత్తం 20 లక్షల ఇళ్లను తమ ప్రభుత్వం కట్టించేందుకు కృషి చేస్తామన్నారు. గత ప్రభుత్వం కట్టకుండా అసంపూర్తిగా ఉన్న ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేస్తామన్నారు. ధరణిని ప్రక్షాళన చేసి రెవెన్యూలో కొత్త చట్టాన్ని తీసుకువచ్చామని చెప్పారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దాన ప్రకారం రైతు భరోసా ఇస్తామని , పేదోడి అవసరాలను గుర్తించి వారి అవసరాలను నెరవేరుస్తామన్నారు. సాగు చేసే వ్యవసాయ భూమికి రైతు భరోసాను అందజేస్తామన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత బస్సు సౌకర్యాన్ని



కోట్లాదిమంది మహిళలు సద్వినియోగం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. వైద్య సేవల నిమిత్తం హైదరాబాద్ మహా నగరానికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ఉచితంగా వెళ్లి వస్తున్నారని అన్నారు. పుణ్య క్షేత్రాలను కూడా మహిళలు ఉచితంగా దర్శించుకోగలుగు తున్నారని పేర్కొన్నారు. ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం ఉండడంతో గతంలో కంటే దేవాలయాల ఆదాయం మరింత పెరిగిందన్నారు. రాష్ట్రంలోని కోట్లాది మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం ఉపయోగపడుతుండగా ప్రభుత్వమే ఆ ఖర్చును భరిస్తుందన్నారు. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ఆర్టీసీ బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. వరంగల్ నగరానికి మంచి రోజులు వచ్చాయని పేర్కొన్నారు. ప్రభుత్వం నగరాభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 125 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణించారని అన్నారు. ఈ పథకం ద్వారా మహిళల్లో సామాజిక అభ్యున్నతి కలిగిందన్నారు. హనుమకొండ జిల్లా కేంద్రం నుండి 112 ఎలక్ట్రికల్ బస్సులు నడవనున్నాయని పేర్కొన్నారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ వర్ధన్నపేట నుండి ఎలక్ట్రికల్ బస్సులను నడపాలని సూచించారు. ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించిన అనంతరం బస్సులో హనుమకొండ అశోక కూడలి సమీపంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ కు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి, హనుమకొండ వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావిణ్య, డాక్టర్ సత్య శారద, ఆర్టీసీ, రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ .. ఇక తెలంగాణ గ్రామీణ బ్యాంకు...!

### ఐ ఎఫ్ ఎస్ సి కోడ్ మారింది.

నంగునూరు/సిద్దిపేట, జనవరి 6 (తెలంగాణ పత్రిక):దేశంలోని అతిపెద్ద గ్రామీణ బ్యాంకుల్లో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఒకటి. ఇంతకు ముందు తెలంగాణలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ (ఏపీ జీవీబీ) బ్యాంకు శాఖలన్నింటిని తెలంగాణ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ (టీజీబీ)లో విలీనం చేశారు. 2025 జనవరి 1వ తేదీ నుంచి విలీనం అమల్లోకి వచ్చింది. ఈ క్రమంలో తెలంగాణ ప్రాంతంలో ఉన్న బ్యాంకు వినియోగదారులకు సంబంధించి ఏటీఎం కార్డులు, చెక్ బుక్కులు, బ్యాంకింగ్ యాప్ లు, ఆన్ లైన్ బ్యాకింగ్ ఇలా చాలా వినియోగదారుల సేవలలో(కస్టమర్ సర్వీసుల్లో) కొన్ని మార్పులు జరిగాయి. అవే ఇవి.....పాత ఏటీఎం కార్డులు మార్చుకోవాలంటే.. ఖాతా ఉన్న బ్యాంకు శాఖలో సంప్రదించాలి. కొత్త చెక్ బుక్కులు ఇప్పటికే జారీ చేశారు. పాత చెక్ బుక్కులు ఉంటే.. బ్రాంచ్ లో అప్పగించాలి. చెక్కులు ఇదివరకే జారీ చేసి ఉంటే..అవి విలీనం అయిన నాటి నుండి 90 రోజులు చెల్లుబాటు అవుతాయి. ఇక మొబైల్ బ్యాంకింగ్ కు సంబంధించి.. కస్టమర్లు ప్లేస్టోర్ లేదా యాపిల్ స్టోర్ నుంచి టీజీబీ మొబైల్ బ్యాంకింగ్ యాప్ ను డౌన్ చేసుకొని మరోసారి రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ఇంటర్నెట్ బ్యాంకింగ్ నియోగదారులు డబ్ల్యు డబ్ల్యు డబ్ల్యు.టీజీబీహెచ్వైడీ.ఇన్ వెబ్సైట్ ద్వారా ఇంటర్నెట్ బ్యాంకింగ్ సేవలను కొనసాగించవచ్చు. ఆర్టీజీఎస్, నెఫ్ట్ లావాదేవీలకు ఉపయోగించే ఐ ఎఫ్ ఎస్ సి కోడ్ కూడా మారింది. ఇకపై ఎస్ బి ఐ ఎన్ 0 ఆర్ ఆర్ డి సి జి బి(ఆంగ్ల అక్షరాల మధ్యలో ఉన్నది సున్న)ను వినియోగించాలి. టీజీబీ వాట్సాప్ బ్యాంకింగ్, మిస్డ్ కాల్, అలర్ట్ సేవల కోసం నంబర్ 92780 31313ను సంప్రదించాలి.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులు

# ప్రారంభించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి

తొగుట, జనవరి06(తెలంగాణ పత్రిక):తొగుట మండలంలోని గుడి కందుల గ్రామంలో 25 లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులను సోమవారం కొబ్బరికాయలు కొట్టి పనులు ప్రారంభించిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి.అనంతరం రాంపూర్ గ్రామంలో ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల %ఒ% జూనియర్ కళాశాలలో అకస్మాత్తుగా మధ్యాహ్న భోజనం తనిఖీ చేశారు.వారి దృష్టికి విద్యార్థులు నీటి సమస్య, ప్రహరీగోడ, డ్రైనేజీ పలు సమస్యలు తెలిపారు వెంటనే సానుకూలంగా స్పందించిన శ్రీనివాస్ రెడ్డి మంగళవారం లోగా నీటి సమస్యను పరిష్కరిస్తమని ఇన్చార్జి మంత్రి కొండసురేఖ దృష్టికి తీసికెళ్ళి తొందరలోనే మిగతా సమస్యలకు పరిష్కరి



స్తానని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తాజా మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# విస్తృతంగా జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు

## - గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి ఆధ్వర్యంలో అవగాహన

## - తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం సభ్యుల కళా ప్రదర్శన - ట్రాఫిక్, రోడ్డు నిబంధనలు గురించి పాటల ద్వారా అవగాహన

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 06, (తెలంగాణ పత్రిక):జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా ప్రజ్ఞాపూర్ చౌరస్తాలో గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం సభ్యులతో ట్రాఫిక్, రోడ్డు నిబంధనల గురించి పాటల ద్వారా సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడపాలని సూచించారు. మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని తెలిపారు. నాలుగు చక్రాల వాహనదారులు తప్పకుండా సీట్ బెల్ట్ ధరించి వాహనం నడపాలని సూచించారు. ప్రమాదం చిన్నదైనా పెద్దదైనా దాని పర్యవసానాలు తీవ్రంగా ఉంటాయని తెలిపారు. ఒక్క రోడ్డు ప్రమాదం కుటుంబాన్ని ఆర్థికంగా, మానసికంగా, శారీరకంగా, కృంగదీస్తుందన్నారు. ఇంట్లో ఇంటి యజమాని రోడ్డు ప్రమాదంలో జరగదానిది ఏదైనా జరిగితే ఆ కుటుంబం మొత్తం రోడ్డున పడే అవకాశం ఉంటుందన్నారు. మానవ తప్పిదం వల్లే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రయాణికులు వాహనదారులు సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దన్నారు. అతివేగము రాంగ్ రూట్లో వాహనాలు నడపవద్దని తెలిపారు. తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం సభ్యులు శ్యాంసుందర్, కనకయ్య, హరిప్రసాద్, బిక్షపతి, ప్రకాష్, శైలజ, రోడ్డు ప్రమాదాలపై తీసుకోవలసిన జాగ్రత్త చర్యల గురించి పాటల రూపంలో వాహనదారులకు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజ్ఞాపూర్ ఆటో డ్రైవర్లు, ప్రయాణికులు, ప్రజలు, గజ్వేల్ ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# విద్య-సాంస్కృతిక సంబరాల లో పాల్గొన్న చెరుకు శ్రీనివాస్ రెడ్డి

దుబ్బాక ప్రతినిధి, జనవరి06(తెలంగాణ పత్రిక):దుబ్బాక నియోజకవర్గం అక్బర్ పేట భూంపల్లి మండలంలోని ఫంక్షన్ హాల్ (నగరం)లో నిర్వహించిన మండల స్థాయి విద్య- సాంస్కృతిక సంబరాలలో సోమవారం దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి.ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు సాంస్కృతిక కార్యకలాపాలలో పాల్గొని మంచి పేరు తెచ్చుకోవాలని తెలిపారు. విద్యార్థులు క్రీడలు, సంగీతం మొదలైన రంగాలలో మంచి ప్రావీణ్యాన్ని సంపాదించాలని అన్నారు.విద్యార్థులకు ఎల్లప్పుడూ తన వంతు సహకారం ఉంటుందని తెలిపారు.పోతారెడ్డిపేట గ్రామంలో ఇటీవల సిఎస్ఆర్ ఫండింగ్ ద్వారా 15 లక్షల రూపాయలతో కంప్యూటర్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.క్రీడా రంగానికి సంబంధించిన స్పోర్ట్స్ కిట్లను చెరుకు ముత్యంరెడ్డి కిసాన్ సేవాసమితి ద్వారా అందజేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, తాజా మాజీ ఎంపీటీసీలు మందచంద్రసాగర్, అబ్బుల ఉమారాణి బాలా గౌడ్,



పాతూరి శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ గుండా శంకర్, జిల్లా కార్యదర్శి ఏలూరు కమలాకర్, మండల ప్రధాన కార్యదర్శి కోనపురం బాలు, మండల మహిళా అధ్యక్షురాలు కూతురి సుమలత, సోలిపేట ప్రసాద్ రెడ్డి, పేడూరి దయాకర్ రెడ్డి, బాల్తే వెంకటేశం, కడవెరుగు రమేష్, భూంపల్లి భీమ్ రావు, పుదోజి ప్రభాకర్ చారి, ఉత్తమ్ నరేష్, తొగుట ఎంపీపీ గాంధారి లతా నరేందర్ రెడ్డి, తొగుట మండల అధ్యక్షులు అక్కం స్వామి, భాస్కర్, మిద్దేల స్వామి, పంచమి గణేష్, వివిధ గ్రామాల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ అంబేద్కర్ సిద్ధాంత సైనికులుగా మారాలి

## - డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్

దుబ్బాక ప్రతినిధి, జనవరి06(తెలంగాణ పత్రిక):భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.అర్ అంబేద్కర్ అందించిన స్వేచ్ఛ, సమానత్వం, సొదరబావం సామాజిక న్యాయ సిద్దిపేట ప్రచార సైనికులుగా డిబిఎఫ్ కార్యకర్తలు మారాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ పిలుపు నిచ్చారు.సోమవారం నిజాం పేట మండల కేంద్రములో డిబిఎఫ్ కార్యకర్తల సమావేశం జరిగినది.ఈ సమావేశంలో శంకర్ మాట్లాడుతూ ఆకలి, అవమానాలు లేని మానవ గౌరవంతో జీవించెందుకు ప్రజలను చైతన్యవంతం చేయాలన్నారు.రాజ్యాంగం, హక్కులు, చట్టాలు, పథకాల పై అవగహన పెంపొందించు కొని దళిత బహుజనులు వాటిని అందుకుని అమలు చేసుకునే విధంగా మార్చాలన్నారు.గ్రామ, గ్రామ డిబిఎఫ్ కమిటిలను నిర్మాణం చెసి అంబేద్కర్, పూలే మహనీయుల సిద్ధాంత పునాదిగా సామాజిక, రాజకీయ కార్యకర్తలను తయారు చేసి నాయకులుగా ఎదిగెందుకు తోడ్పాటు ను అందించాలన్నారు.కౌలు రైతులకు రైతు భరొసా ఇవ్వకుండా కాంగ్రెస్ ఎన్నికల హమిని మరిచి దగా చేసిందన్నారు.పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలను,ఉపాధి హమి పని ప్రదేశాలను,దళిత వాడలను సందర్శించి వారి సమస్యలను గుర్తించి పరిష్కరానికి ఉద్యమం చెపట్టాలన్నారు.కార్యకర్తలు అంకితబావం, క్రమశిక్షణతో పని చేయాలని మద్యం, మూఢనమ్మకాలకు దూరంగా వుండాల న్నారు.అంబేద్కర్ ను అవమానపరిచిన కేంద్ర హెం మంత్రి అమిత్ షాను బర్తరఫ్ చేయాలన్నారు.తుక్కుగూడ ప్రధానొపాధ్యాయుల పై దాడి చేసిన మతొన్మాద దుండగులను కఠినంగా శిక్షించాలన్నారు.భారత



రాజ్యాంగ లక్ష్యాలను గడప గడపకు అందించడమె డిబిఎఫ్ ద్యేయమన్నారు. డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుబాషి సంజీవ్ మాట్లాడుతూ డిబిఎఫ్ అధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ, బిసి కుటుంబాల సర్వే చేస్తున్నామని తద్వారా వారి సమస్యలను గుర్తిస్తున్నామ న్నారు.వాటి పరిష్కరానికి ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకస్తామన్నారు. వికాలాంగులు తదితరులకు పెన్షన్ లను పెంచాలని, అంత్యోదయ రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రాజ్యాంగ పీఠికను ప్రతిజ్ఞ చేశారు. నిజాంపేట డిబిఎఫ్ మండల నూతన కమిటిని ఎన్నుకున్నారు. మండల గౌరవ అధ్యక్షుడిగా కొమ్మాటరామస్వామి (నిజాంపేట) అధ్యక్షుడిగా బ్యాగరి చంద్రం(కల్వకుంట్ల) ప్రధాన కార్యదర్శిగా తోటమీది చంద్రం (తిప్పనగుల్ల) ఉపాధ్యక్షులుగా మనుబోతు శ్రీనివాస్, ఎండి యాకోబ్, కార్యదర్శిగా మనుబోతు నరేష్ కోశాధికారిగా రాజు, కమిటీ సభ్యులుగా బ్యా గరి రాజు, శ్రీనివాస్, బాలరాజు, కిషన్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజాను

# స్వాధీనం చేసుకున్న పోలీసులు

## - మూడు కేజీల చైనా మాంజా బండల్స్

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 06, (తెలంగాణ పత్రిక):గజ్వేల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మహమ్మద్ గౌస్ తండ్రి షరీఫ్, తన కిరాణా షాప్ లో ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజా కలిగి ఉన్నాడని రహస్యంగా అమ్ముతున్నాడని నమ్మదగిన సమాచారంపై సోమవారం సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు తనిఖీలు చేసి మూడు కేజీల చైనా మాంజా బండల్స్ స్వాధీనం చేసుకుని గజ్వేల్ పోలీసులకు అప్పగించారు. గజ్వేల్ పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు, మాట్లాడుతూ గ్రామాలలో, పట్టణాలలో ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజాను ఎవరైనా ఇతరులకు అమ్మిన చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నైలాల్, సింథటిక్ దారాలతో తయారు చేసే ఈ చైనా మాంజాలతో మనుషులతో పాటు ఎగిరే పక్షులకు ప్రమాదకరం



రోడ్లపై మోటార్ సైకిల్ తో వెళ్లే వారికి అది చూడకుండా మెడకు కాళ్లకు తట్టుకొని చనిపోయిన సంఘటనలుజరిగాయని పేర్కొన్నారు. పర్యావరణానికి విపత్తుగా కావడంతో జాతీయ హరిత ట్రిబ్యూనల్ ఆదేశాలను మేరకుచైనా మాంజా విక్రయాలు, వినియో గంపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. ఏవరైన చైనా మాంజా విక్రయిస్తున్న, కలిగిఉన్న, సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 87126 67446, 871 2667447లకు సమాచారం అందించాలని సూచిం చారు. సమా చారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని అన్నారు.

# ప్రతి రైతులకు ఎకరానికి రూ.15 వేలు అమలు చేయాలి

## టిపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావును కలిసిన ఎండి సల్మాన్



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 06, (తెలంగాణ పత్రిక): గజ్వేల్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఎండి సల్మాన్ టిపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు జన్మదిన సందర్భంగా తన స్వగృహంలో కలిసి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, నిత్యం ప్రజల కోసం పనిచేసే నాయకులు టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు అని అన్నారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

## - గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 06, (తెలంగాణ పత్రిక):ప్రతి రైతుకు ఎకరానికి సంవత్సరానికి 15000 రూపాయలు రైతు భరోసా కింద అందజేయాలని గజ్వేల్ నియోజకవర్గం టిఆర్ఎస్ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం గడిచిన 13 మాసాలలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రజలకు చెప్పిన ప్రతి మాట అబద్ధం, మోసం, దగా చేశారని వంటేరు ప్రతాప్ రెడ్డి రేవంత్ రెడ్డిపై ఫైరయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టగానే ప్రతి ఎకరానికి 15 వేల రూపాయలు ఇస్తామని చెప్పి అది కూడా మూడు పంటలకు ఇస్తామని చెప్పి రైతులను నట్టేట ముంచిన రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. అంతేకాకుండా కౌలు రైతులకు ప్రతి ఎకరానికి 12 వేల రూపాయలు ఇస్తామని చెప్పి మోసం చేశారని తెలిపారు. గత యాసంగిలో రైతు బంధును ఎగ్గొట్టిన ఘనత రేవంత్ రెడ్డికి దక్కుతుందన్నారు, ఇప్పటికే రేవంత్ రెడ్డి ఒక ఎకరం ఉన్న రైతుకు 17,500, ఏడు ఎకరాల వరకు ఉన్న రైతుకు దాదాపు రైతుబంధు 1,22,500 సొమ్మును రైతులకు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ ఉందని తెలిపారు. వడ్లకు ప్రతి క్వింటాలుకు 500 రూపాయలు బోనస్ ఇస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ఇప్పటివరకు ఏ ఒక్క రైతు ఖాతాలో కూడా 500 రూపాయలను బోనస్ వేయలేదని తెలిపారు. కాంగ్రెస్ అంటేనే బోగస్ ప్రభుత్వం అని వంటేరు ప్రతాప్ రెడ్డి తెలిపారు. బోనస్ ను బోగస్గా మార్చిన ఘనత రేవంత్ రెడ్డికే దక్కుతుందని వంటేరు ప్రతాప్ రెడ్డి తెలిపారు. కేవలం 18 లక్షల మందికి మాత్రమే రుణమాఫీ చేశారని ఇంకా 29 వేల కోట్ల రూపాయలు రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ ఉందని ప్రతాప్ రెడ్డి తెలిపారు. పెళ్లి చేసుకున్న ప్రతి ఆడబిడ్డకు తులం బంగారం బాకీ ఉందని తెలిపారు. రైతులు కేసీఆర్ హయాంలో సంతోషంగా ఉన్నారన్నారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలపై బిఆర్ఎస్ అడుగడుగునా ప్రశ్నిస్తూ ఉంటే బిఆర్ఎస్ నేతలపై అక్రమంగా కేసులు బనాయిస్తూ బిఆర్ఎస్ నేతల గొంతు నొక్కే విధంగా కాంగ్రెస్ పార్టీ విధానాలు ఉన్నాయని వంటేరు ప్రతాపరెడ్డి తెలిపారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే తెలంగాణ రైతాంగానికి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం, ఢిల్లీలోని బీజేపీ నరేంద్ర మోడీ ప్రభుత్వం ఒక్కటై కేసీఆర్ కుటుంబాన్ని అప్రతిష్టపాలు చేయాలని పన్నాగం వేసుకున్నారని ప్రతాప్ రెడ్డి తెలిపారు. అందులో భాగంగానే కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్ పై కేసులు బనయిస్తున్నారని అన్నారు. మోడీ, రేవంత్ రెడ్డి, బడే బాయ్ చోటే బాయ్ కేసులకు తాటాకు చప్పులకు బిఆర్ఎస్ భయపడదని ప్రతాపరెడ్డి కాంగ్రెస్ ని బీజేపీని హెచ్చరించారు. ఉద్యమ కాలంలో ఇలాంటి ఎన్నో కేసులను ఎదుర్కొన్న మహా నాయకులు కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్ అని అన్నారు. దేశంలో చూస్తే నరేంద్ర మోడీ మార్క్ డెవలప్మెంట్ ఏమీ లేదన్నారు. రాష్ట్రంలో చూస్తే రేవంత్ రెడ్డి సర్కార్ మోసపు మాటలు తప్ప అభివృద్ధి సంక్షేమం గుండు సున్నా అని ప్రతాపరెడ్డి తెలిపారు. మల్లన్న, కొండపోచమ్మ సాగర్ రిజర్వాయర్ల నుండి నీటిని ఇప్పటికి రైతులకు విడుదల చేస్తలేరని ప్రతాప్ రెడ్డి తెలిపారు. వెంటనే రైతులకు కెనాల్ ద్వారా నీటి విడుదల చేపట్టాలని డిమాండ్ చేశారు. కొన్ని కాలువల పనులు పెండింగ్లో ఉన్నాయని వాటిని కూడా తొందరగా పూర్తి చేయాలని తెలిపారు. గజ్వేల్ నియోజకవర్గం లో త్వరలో కేసీఆర్, హరీష్ రావు ఆధ్వర్యంలో రైతు రుణమాఫీ కానీ రైతులతో కోట మైసమ్మ నుండి అంబేద్కర్ వరకు ర్యాలీ తీసి బహిరంగ సభను ఏర్పాటు చేసి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రుణమాఫీ పూర్తి చేసే వరకు పోరాటం చేస్తామని వంటేరు ప్రతాపరెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా, మండల పార్టీ అధ్యక్షుడు బెండ మధు, గజ్వేల్ మున్సిపల్ వైస్ చైర్మన్ జకీయొద్దీన్, గజ్వేల్ మాజీ జెడ్పిటిసి పంగా మల్లేశం, బొల్లారం ఎల్లయ్య, బి ఆర్ ఎస్ రాష్ట్ర మైనార్టీ నాయకులు ఖాజా విరాసత్ అలీ, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ఊడెం కృష్ణ రెడ్డి, కౌన్సిలర్లు మర్కంటి కనకయ్య, కిషన్ రెడ్డి, అత్తిలి శ్రీనివాస్, బొగ్గుల చందు, మల్లేశం, హజ్ కమిటీ మెంబర్ జాఫర్ ఖాన్, సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి, దయాకర్ రెడ్డి, నాయకులు ఆకుల దేవేందర్, మద్ది రాజిరెడ్డి, ఆర్కే శ్రీనివాస్, సుమో శ్రీను, పాల రమేష్ గౌడ్, స్వామి చారి, శ్రీనివాస్ రెడ్డి మద్ది నరేందర్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు గోస పడుతుంటే నిమ్మకు నీరెత్తినట్లు కాంగ్రెస్ ప్రభుత్వం

### - దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



దుబ్బాక ప్రతినిధి, జనవరి06(తెలంగాణ పత్రిక):రైతులను దగా చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంకు ప్రజలు బుద్ది చెప్పే సమయం ఆసన్నమైందని దుబ్బాక ఎమ్మెల్యే, సిద్దిపేట జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చనందుకు నిరసనగా ఎమ్మెల్యే ఆధ్వర్యంలో సోమవారం దుబ్బాక మండలంలోని హబ్సిపూర్ చౌరస్తా లో రైతు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ రైతు బంధు రెండు పంటలు కాదు మూడు పంటలకు ఇవ్వాలన్న రేవంత్ రెడ్డి సర్కార్ నేడు రెండు పంటలకు కూడా ఇవ్వడం లేదన్నారు.రైతు భరోసా ఇవ్వకున్నా కెసిఆర్ ఇచ్చిన రైతు బంధు కూడా బంద్ చేశాడని విమర్శించారు. కెసిఆర్ హయాంలో మల్లన్న సాగర్ నిర్మించుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం కాలువలు నిర్మించి రైతుల పొలాలకు నీళ్లు ఇవ్వాలని ఏడాది కాలంగా కోరుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వెంటనే కాలువలు పూర్తి చేసి దుబ్బాక నియోజక వర్గ రైతంగానికి నీళ్లు ఇవ్వాలని లేని పక్షంలో హైదరాబాద్ వెళ్లే మల్లన్న సాగర్ నీళ్లను అడ్డుకుంటామన్నారు.ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటీసీలు, జడ్పీటీసీలు, మండల నాయకులు, రైతులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జహీరాబాద్ నియోజకవర్గ అభివృద్ధి పై ప్రభుత్వ వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం





జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (జనవరి 6)జహీరాబాద్ పట్టణంలోని పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శెట్కార్ గారీ క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ అభివృద్ధి పై ప్రభుత్వ వివిధ శాఖల అధికారులతో జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శెట్కార్ తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి మాజీ టి జి ఐ డి సి చైర్మన్ మహమ్మద్ తన్వీర్ సమీక్షా సమావేశం నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో ఆర్డీవో మరియు వివిధ శాఖల అధికారులు యంపిడిఓలు ఎమ్మార్వో లు మున్సిపల్ కమిషనర్ మరియు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## గ్రామదేవతల ఆలయాలకు విరాళం అందజేత

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 6:మాచారెడ్డి మండలం చింతల్ (లక్ష్మిరావులపల్లి ) గ్రామంలో ప్రతిష్టించిన గ్రామ దేవతల ఆలయాలకు తన వంతు సాయంగా చుక్కాపూర్ మాజీ ఎంపీటీసీ సభ్యులు ఇందూరి ఎల్లగౌడ్ వారి కుమారులు దేవరాజ్ గౌడ్, రంజిత్ గౌడ్ లు పది వేల రూపాయలవిరాళం ప్రకటించి సోమవారం 5 వేలు గ్రామస్థులకు అందజేశారు. గ్రామస్థులు మాట్లాడుతూ గతంలో పెద్దమ్మ ఆలయం గోపురానికి అయిన ఖర్చులను ఎల్లగౌడ్ అందజేశారని గుర్తుచే శారు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



## సెహగల్ ఫౌండేషన్ కార్యక్రమాలు బేస్

### జిల్లా గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి

మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం 6 జనవరి తెలంగాణ పత్రిక:సెహగల్ ఫౌండేషన్ రైతుల కోసం చేస్తున్న కార్యక్రమాలు భీష్ అని జిల్లా గ్రంథాలయ శాఖ చైర్మన్ సుహాసిని రెడ్డి కొని ఆడారు ఆమె సోమవారం నాడు మండలంలోని మానేపల్లి గ్రామంలో ఆ సమస్త రైతుల కోసం నూతనంగా చెక్ డాం నిర్మాణం కోసం భూమి పూజ నిర్వహించారు అనంతరం ఆమె మాట్లాడుతూ సెహగల్ ఫౌండేషన్ సంస్థ అన్ని పనులు ప్రభుత్వమే చే యాలని లేదని తమ వంతు కృషిగా ఇలాంటి కార్యక్రమాలు చేయడం హర్షిని ఏమన్నారు ఈ చెక్ డాం ద్వారా 200 ఎకరాలకు భూగర్భ జలాలు తోడ్పడి రైతులకు సాగునీరు అందిస్తుంది అన్నారు జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నరేందర్ రెడ్డి మాట్లాడుతూ మానేపల్లి గ్రామంలో సెహగల్ ఫౌండేషన్ సంస్థ వారు చెక్ డాం నిర్మించడం కోసం మానేపల్లి ఎంచుకోవడం సంతోషంగా ఉందన్నారు 40 ఏళ్ల కల రైతులకు నెరవేరిందని ఈ చెక్ డాం వల్ల గ్రామంలో బోర్లు బావులు రీ జనరేటర్ వ్యవసాయానికి నీరు అందిస్తాయని ఆ సమస్యకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు సెహగల్ ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ దేశంలో 13 రాష్ట్రాల్లో సెహగల్ ఫౌండేషన్ సంస్థ ద్వారా 5 కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు ముఖ్యంగా వాటర్ మేనేజ్మెంట్ గ్రామాల అభివృద్ధి



పాఠశాలల అభివృద్ధి అందులో భాగంగానే మానేపల్లి గ్రామంలో రైతుల అభివృద్ధి దృష్టిలో పెట్టుకొని 48 లక్షల వ్యయంతో చెక్ డాం నిర్మాణం కోసం భూమి పూజ చేయడం జరిగిందన్నారు రెండు మూడు నెలల్లో చెక్ డాం నిర్మాణం పూర్తి చేస్తామని వారు తెలిపారు ఈ చెక్ డాం నిర్మాణం డీసీబీ బ్యాంక్ సహకారంతో చేయడం జరుగుతుందని ఈ చెడ్డడం వల్ల 5000 మంది రైతులకు ఉపయోగపడుతుందన్నారు ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, వెల్దుర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హౌస్ల మల్లేష్ చారి ,శేఖర్ గౌడ్, నంబూద్రి గుప్తా, పోతిరెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఘనంగా జన్మదినము వేడుకలు



నర్సంపేట జనవరి 6( తెలంగాణ పత్రిక ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ నర్సంపేటపట్టణ ప్రధాన కార్యదర్శులు కొంపెల్లి రాజేందర్, గూడూరు సందీప్ ఆధ్వర్యంలో ఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్న బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ఆపద అంటే నేను ఉన్న అంటూ, నమ్మిన సిద్ధాంతం కోసం అలుపెరుగని పోరాటం చేస్తూ, ఎన్నో అటుపోటులు ఎదుర్కొని కాషాయ సేనాలో పనిచేస్తూ, ఈ భారతమాతకు, పుట్టిన నా మాతృదేశానికి సేవ చేయాలనే దృఢసంకల్పంతో ఉన్న వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి జన్మదినము సందర్భంగా నర్సంపేట పట్టణ బిజెపి నాయకులు శుభాకాంక్షలు తెలియజేస్తూ. పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలను చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది .ఇట్టి కార్యక్రమం లో... నర్సంపేట పట్టణ 17వ వార్డు బోడ గోల్యా నాయక్ రూరల్ మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి రాము నర్సంపేట పట్టణ బీజేపీ ఉపాధ్యక్షులు మల్యాల సాంబమూర్తి, ఠాకూర్ విజయ్ సింగ్, కందికొండ శ్రీనివాస్, సీనియర్ నాయకులు పొదిళ్ల రామచందర్, నూనె రంజిత్, ఐటీ సోషల్ మీడియా ఇన్చార్జ్ కోమండ్ల సప్తగిరి బీజేవైఎం వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్ ఉపాధ్యక్షులు కొంకిసా విగ్నేష్ గౌడ్, కార్యదర్శి చిలువేరు అన్వేష్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు తౌటం నిశాంత్, ఎస్టి మోర్చా అధ్యక్షులు భానోత్ రాజేందర్ కిసాన్ మోర్చా అధ్యక్షులు కందికొండ ప్రభాకర్, యువ మోర్చా పట్టణ అధ్యక్షులు తప్పెట్ల సతీష్, బూత్ అధ్యక్షులు కాసుల నాగేంద్ర బాబు బూరుగు సాయిరాజ్, వేల్పుల విక్రం, వరగంటి రాజ్ కుమార్, చిన్నికృష్ణ, ముత్యల శ్రీనివాస్, ఉషా కిరణ్ వరంగల్ జిల్లా నాయకులు సీనియర్ కార్యకర్తలు, బూత్ అధ్యక్షులు మరియు బిజెపి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉద్యమ పితామహుడు మార్పు బాలకృష్ణమ్మ వర్ధంతి వేడుకలు

తెలంగాణ రాష్ట్రటీచర్స్ ఫెడరేషన్. (టిఆర్టిఎఫ్) రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్సిరిసిల్ల జనవరి 06 (తెలంగాణ పత్రిక)టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఉద్యమ పితామహుడు మార్పు బాలకృష్ణమ్మ గారి వర్ధంతి వేడుకలను జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ. మార్పు బాలకృష్ణమ్మ గారు 1930 జూన్ 13 న శ్రీకాకుళం జిల్లా జిల్లాలో జన్మించినారని, తన తండ్రి గారి నుండి కమ్యూనిస్ట్ భావాలను పుణికి పుచ్చుకొని, తుది శ్వాస విడిచేవరకు ఉద్యోగ, ఉపాధ్యాయసమస్యల పట్ల పోరాట పంథానే కొనసాగించారని అన్నారు. 1974 నుండి 1985 వరకు 11 సంవత్సరాలు శాసన మండలి సభ్యునిగా ఉన్నారని శాసన మండలిలో ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ కి నాయకుడుగా ఉండి శాసన మండలిని " "ఉపాధ్యాయ ఉద్యమ వేదిక""గా మార్చారన్నారు. 1987 నుండి 2008వరకు 30 సంవత్సరాలు ఏపీటీఎఫ్ 1938 అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిగా కొనసాగారు. ఉపాధ్యాయ ఉద్యమకర్తగా అనేక విజయాలు సాధించారన్నారు. ఉపాధ్యాయులకు చరిత్రాత్మకమైన రీగ్రూప్ఇన్ స్కేల్, అప్రయత్న పదోన్నతి సాధించి పెట్టారన్నారు.కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులతో పాటు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కూడా డి ఎ , గ్రాట్యుటీ, ఫించన్, మెరుగైన వేతనసవరణ సాధించడంలో కూడా ప్రధాన భూమిక నిర్వహించారన్నారు.



ఆయన 2013, జనవరి 6 న తుది శ్వాస విడిచే వరకు ఉద్యమ కర్తగా, ఉపాధ్యాయు లకు మార్గదర్శకుడిగా నిలిచారన్నారు.

ఆ మహనీయుని సేవలకు ఉద్యోగ ఉపాధ్యాయులందరూ ఘనమైన నివాళులర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బోయన్నగారి నారాయణ, రాష్ట్ర కౌన్సిలర్ గుగులోతు రమేష్ నాయక్, మామిడాల రమేష్ , ముస్తాబాద్ మండల అధ్యక్షుడు మహేశుని లక్ష్మీనారాయణ, సిరిసిల్ల మండల అధ్యక్షుడు పోతుగంటి రమేష్, తంగళ్ళపల్లి మండల అధ్యక్షుడు బూట్ల శ్రీనివాస్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి పత్రిక రంగం

### పత్రికల క్యాలెండర్ ను ఆవిష్కరించిన సిఐ చరమంద రాజు



తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జి జనవరి 06ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా మీడియా పనిచేస్తుందని హుజూర్నగర్ సిఐ చరమందా రాజు అన్నారుసోమవారం సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో తొలిసారి వివిధ పత్రికల నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.ప్రజలకు సమాజానికి ఉపయోగపడే వార్తలు పత్రికలు అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో పత్రికల ప్రతినిధి షేక్ నయీమ్ ఎండి అజీజ్ పాషా,గల్ల వెంకటేశ్వర్లు, కస్తాల శ్రవణ్ కుమార్, ఎంఏ అబ్దుల్ మజీద్ భాయ్, సమ్మెట సుబ్బరాజు, బొడ్డు గోవిందరావు,చింతిర్యాల నాగయ్య, మీసాల శరత్, మంద వెంకటేశ్వర్లు, షేక్ ముస్తఫా, క్రాంతి, షరీఫ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సింహాలా దాడిలో 20 మేకలు మృత్యువాత...



వెంకటాపురం (తెలంగాణ పత్రిక)జనవరి 6ములుగు జిల్లా వెంకటా పురం మండల కేంద్రంలో ని కుక్కల దాడిలో 20మేకలు, గొర్రెలు మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది.గొల్ల గూడెం గ్రామం లో ఈ రోజు నన్నే బోయిన తిరుపతి గొర్రెలు,మేకలు, దొడ్డిలో కట్టేసి ఉంచాడు. గదొడ్డి లో కట్టేసి ఉన్న గొర్రెలను, మేకలపై ఊర్లో కుక్కలు నాలుగు ఐదు కలిసి కట్టేసి ఉన్న గొర్రెలు, మేకలపై దాడి చేసి చంపేశాయి. వాటి విలువ సుమారు లక్ష పైన ఉంటుందని మేకల యజమాని తెలిపారు. ప్రభుత్వపరంగా తమకు ఏమైనా సహాయం చేయాలనీ కోరాడు. గ్రామా లలో కుక్కల బెడధతో ప్రజలు, రైతులు తీవ్ర భయందోళనకు గురవు తున్నారు. కుక్కల బారినుండి దూడలు, గొర్రెలు, మేకలను కాపాడాలని అధికారులను కోరుతున్నారు.

## జిల్లా డైరీ ఆవిష్కరణ

### బిరాష్ట్ర అధ్యక్షులు షేక్ హుస్సేన్



**తెలంగాణ పత్రిక : ఖమ్మం బ్యూరో (జనవరి 6)**

ఖమ్మం జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సంక్షేమ సంఘం అధ్యక్షులు షేక్. హుస్సేన్ ముఖ్య అతిధులుగా హాజరై జిల్లా డైరీ ని ఆవిష్కరించరు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సంక్షేమ పథకాలు అందేవిధంగా కృషి చేస్తారని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులువేమూలూరి నాగరాజు దేవర, ప్రధాన కార్యదర్శి మర్రెల నాగేశ్వరరావు, రాష్ట్ర గౌరవ సలహాదారులు వేముల నరసింహారావు రాష్ట్ర కార్యదర్శి చావా సంపత్ మారగాని వెంకట్,ఖమ్మం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు పలు మండల అధ్యక్షులు పాల్గొన్నారు

# ఎకరాకు రూ.12 వేల రైతు భరోసా

## సాదుల పవన్ కుమార్



నంగునూరు, జనవరి 6 (తెలంగాణ పత్రిక):రైతు భరోసా గత ప్రభుత్వం పది వేలు ఇస్తే కాంగ్రెస్ ప్రభుత్వం 12వేలు ఇస్తోందని సిద్దిపేట జిల్లా యువజన విభాగం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సాదులు పవన్ కుమార్ అన్నారు. సోమవారం సిద్దిపేట జిల్లా నంగునూర్ మండల కేంద్రంలో నంగునూర్ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఎండి ఇమ్రాన్, సిద్దిపేట జిల్లా యువజన విభాగం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సాదుల పవన్ కుమార్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ మాట్లాడుతూ రైతులకు పెట్టుబడి సహాయం కింద గత ప్రభుత్వం ఎకరానికి 10వేలు ఇస్తే .. కాంగ్రెస్ సర్కార్ ఎకరానికి 12వేలు చెల్లించబోతుందని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీని కాంగ్రెస్ పార్టీ నిలబెట్టుకున్నదని పేర్కొన్నారు. పదేండ్లు బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం సృష్టించిందన్నారు. సాదుల పవన్ కుమార్ మాట్లాడుతూ ఆర్థిక క్రమశిక్షణ లేకపోవడం వల్లనే రాష్ట్రం ఆర్థికంగా కుప్పకూలి పోయిందన్నారు. రాష్ట్రం రూ. 7లక్షల కోట్ల అప్పులతో ఉన్న సమయంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. అయినా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే విషయంలో ఎక్కడ వెనుకడగు వేయడం లేదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందన్నారు. అందులో భాగంగానే సన్నవడ్లకు క్వింటాల్ కు రూ. 500 బోనస్ చెల్లించి రైతులకు ఆదుకున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. అలాగే.. గత ప్రభుత్వం రైతు రుణమాఫీ 1లక్ష వరకు చేస్తామని చెప్పి 9 సంవత్సరాల్లో కొందరికి మాత్రమే వేసి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట ప్రకారం రూ. 2లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేసిన ఘతన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో బడే అశోక్, నవీన్, నగేష్, గోపి తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి

**- ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆముదాల రంజిత్ రెడ్డి, దాసరి ప్రశాంత్**

**- ఎస్ఎఫ్ఐ, సమగ్ర శిక్షణ ఉద్యోగులు తో సిద్దిపేట కలెక్టరేట్ ఎదురుగా ధర్నా**




కొండపాక, జనవరి 06, (తెలంగాణ పత్రిక):సమగ్ర శిక్షణ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అందాల రంజిత్ రెడ్డి దాదర్ ప్రశాంతలు డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన నియమాలను పరిష్కరించాలని కోరుతూ కొనసాగుతున్న సమ్మెకు సోమవారం వారు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అనేక రంగాలలో కేజీబీవీ ఇతర జిల్లా, మండల స్థాయి టెక్నికల్ వర్క్, అదే విధంగా అనేక రంగాలలో కాంట్రాక్టు పద్ధతి కింద పని చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి స్పెషల్ ఆఫీసర్లు, కాంట్రాక్టు రెసిడెంట్ టీచర్లు, బోధినేతర సిబ్బంది, అకౌంటెంట్ లు, జిల్లా, మండల స్థాయిలో డాటా ఎంట్రీ ఇలా అనేక రంగాలలో వెట్టి సాకిరి ఈ రాష్ట్ర ప్రభుత్వానికి చేస్తున్నా గానీ కనీస పనికి కనీస వేతనం కూడా లేని పరిస్థితి ఉందన్నారు. ఉద్యోగులకు ఆరోగ్య భద్రత లేని పరిస్థితి ఉందని, గతంలో ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి సమ్మె వద్దకు వచ్చి వారి సమస్యలు మేము అధికారంలోకి వస్తే పరిష్కరిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత కనీసం వారిని పట్టించుకున్న పరిస్థితి లేదని విమర్శించారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగ సమస్యలు అనేకంగా ఉన్నప్పటికీ ఈ ప్రభుత్వానికి కనీసమైన చిత్తశుద్ధి లేకుండా వ్యవహరిస్తున్నారని, కావున వెంటనే సమగ్ర శిక్ష ఉద్యోగులను పర్మినెంట్ చేసి వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇకనైనా వారితో చర్చించి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా నాయకులు తాడూరి భరత్ కుమార్, కోనేరు ప్రవీణ్ కుమార్, సిద్దిపేట పట్టణ కార్యదర్శి బత్తుల అభిషేక్ భాను, కార్తీక్, ప్రవీణ్ అజయ్ పండు వరుణ్ సమగ్ర శిక్షణ ఉద్యోగులు పాల్గొన్నారు.

# రజకులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జనవరి 6 (తెలంగాణ పత్రిక)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో రజక వృత్తిదాల సంఘం జిల్లా అధ్యక్షులు ముదిగొండ రాంబాబు అధ్యక్షతన భారీ ర్యాలీ నిర్వహించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షులు ముదిగొండ రాంబాబు చిటికెన ముసలయ్య పాల్గొని మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం 6 గ్యారటిలో పథకంలో భాగంగా ఇందిరమ్మ ఇల్లు సర్వే వేగవంతం చేసింది గతంలో బి,ఆర్,ఎస్ ప్రభుత్వ హయాంలో లక్ష రూపాయల పథకం ఇస్తామని చెప్పి ఎలిజిబుల్ లిస్టులో మీరు ఉన్నారని చెప్పి రజకులకు మొండి చెయ్యి చూపించడం జరిగింది అదే మాదిరిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రజకులకు ఈ ఇంద్రమ్మ ఉచిత పథకం కింధ మాకు నష్టం జరగొచ్చు అని ఉద్దేశంతో కలెక్టర్ కార్యాలయంలో దరఖాస్తులు చేస్తున్నామని మా రజక జనాభా దామాషా ప్రకారం ఇల్లు మంజూరు చేయాలని కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించడం జరుగుతుంది అన్నారు. జిల్లాలో నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇస్తానన్నారు మా రజక కులస్తుల కూడా వితంతువులు ఉన్నారు వికలాంగులు ఉన్నారు ఇంటి స్థలాలు కలిగిన వారు ఉన్నారు ఇంటి స్థలాలు లేని వారు ఉన్నారు కావున మా జనాభా దామాషా ప్రాతిపదిక మీద మాకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. మేము ఎవరి కోటాను అడగటం లేదు ఇటీవల బిసి కొలగనన జరిగింది దాని ఆధారంగా మా కోట మాకు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వ కార్యాలయాల్లో గవర్నమెంట్ హాస్పిటల్ పోలీస్ స్టేషన్లో గురుకుల పాఠశాలలో మెడికల్ కాలేజీలలో రజకులకు కేటాయించిన పని రజకులకే ఇవ్వాలని డిమాండ్ చేశారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రజకులు ఆర్థికంగా బలహీనంగా ఉంటానికికారణం గతంలో రజకులకు ఇచ్చిన ఇనాం భూములు అసైన్మెంట్ భూములు అగ్రకుల పెత్తనదారులు కబ్జా చేయడం జరిగిందని ఇటీవల సుప్రీంకోర్టు రజకుల అసైన్మెంట్ ల్యాండ్ గాని ఇనాం భూములు గాని కొన్న చల్లవని తీర్పునిచ్చింది కావున గౌరవ కలెక్టర్ వెంటనే మేము ఇచ్చిన దరఖాస్తులు వీటిని పరిశీలించి మా వారికి రావలసిన భూములు మా వారి కేటాయించి రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు అదేవిధంగా రాబోయే గ్రామపంచాయతీ మున్సిపాలిటీ ఎలక్షన్లలో బిసి క్యాటగిరి లో వచ్చిన కేటాయింపు రాజకీయ పదవులను ఏబిసిడి వర్గీకరణ చేసిన తర్వాతే అమలు చేయాలని డిమాండ్ చేశారు అదేవిధంగా 50 సంవత్సరాలు నిండినగౌడ సోదరులకు నేతన్న సోదరులకు ప్రభుత్వాలు పెన్షన్ విధానాన్ని అమలుపరుస్తున్నాయి ఆ పథకాన్ని రజక వృత్తిదారులకు కూడా అమలు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది అదేవిధంగా రజకులు వృత్తిలో భాగంగా ప్రమాదాలు జరిగి మరణిస్తే 5 లక్షలు ఎక్స్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల వెంకటేశ్వర్లు యాదగిరి కంచర్ల శ్రీనివాస్ సాలికొల శివకుమారి నాగయ్య పుల్లయ్య రోజా రాణి లక్ష్మణ్ వెంకటేశ్వర్లు స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు కి కృషిచేసిన ఎమ్మెల్యే కూనంనేని చిత్రపటానికి. రామవరంలో పాలాభిషేకం చేసి, బాణసంచా కాల్చిన సిపిఐ, ఏఐటియుసి నాయకులు.



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జనవరి 6 (తెలంగాణ పత్రిక)కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం మున్సిపాలిటీ ,పాల్వంచ మున్సిపాలిటీ, సుజాతనగర్ మండలంలోని ఏడు పంచాయతీల ను కలిపి కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ గా ఏర్పాటుకు ఎనలేని కృషి చేసిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చిత్రపటానికి పాలాభిషేకం చేసి అనంతరం రామవరం లో భారీగా బానసంచ కాల్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కంచర్ల జములయ్య, వంగ వెంకట్, మునిగడప పద్మ వెంకటేశ్వర్లు, భూక్య శ్రీనివాస్, ఎస్.కె ఫయూమ్, బరిగెల భూపేష్, ఎస్.కె ఖయ్యూం, కత్తెర రాములు, సంధబోయిన శ్రీనివాస్, ఏఐటియుసి సీనియర్ నాయకులు మాతాంగి లింగయ్య, మాటేటి గోపాల్,పేయ్యాల రంగారావు, పాటీ మోహన్,తూముల శ్రీనివాస్, ఎర్రబెల్లి శంకర్,మరి గోపికృష్ణ, దెబ్బడ గురుమూర్తి, కూరగాయల శ్రీనివాస్, సింగిరాల రమేష్, గుత్తుల శ్రీను, కొత్తూరి రవి, దిలీప్ గుప్తా,అనీఫ్, దళిత సంఘాల నాయకులు కొయ్యడ వెంకన్న, సామర్ల సమ్మయ్య, ఐ. శంకర్ , కొత్తూరు మదనయ్య, ఎస్. నర్సింగరావు, కొత్తూరు చుక్కయ్య పాల్గొన్నారు.

## సంచార చేపల అమ్మకం

# వాహనాన్ని ప్రారంభించిన కలెక్టర్



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 6:ఇందిరా మహిళా శక్తి (ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం) పథకం క్రింద మంజూరు అయిన యూనిట్ స్థాపించి ఆర్థికంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లో సంచార చేపల అమ్మకం వాహనం ను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరా మహిళా శక్తి పథకం క్రింద 10 లక్షల రూపాయల తో సంచార చేపల అమ్మకం వాహనం గాంధారి మండలం స్వయం సహాయక సంఘ సభ్యురాలు తేజావత్ లత కు మంజూరు చేయడం జరిగిందని, ఇందులో 4 లక్షలు సభ్యురాలు వాటా కాగా, 6 లక్షలు సబ్సిడీ మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.సంచార చేపల అమ్మకం వ్యాపారం నిమిత్తం నితం శిక్షణ లో 5 రోజుల పాటు సభ్యురాలికి శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ వ్యాపారంలో మంచి రుచి గల కొత్త వంటకాలు తయారు చేసి వ్యాపారం చేయాలని తెలిపారు. చేపల సరఫరాకోసం మత్స్య శాఖాధికారులు సహకారం పొందాలని, చేపల సరఫరా చేసే వారితో టై అప్ చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారురాలు తేజావాత్ లత మాట్లాడుతూ, ఇంటిలో తయారు చేసే వంటకాల మాదిరిగా రసాయనాలు లేని వంటకాలు తయారు చేసి అమ్మకాలు చేపడతామని తెలిపారు. ఇతర ప్రాంతాల్లో అమ్మకాలు జరుపెవిధంగా సంచార వాహనాలు ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు. వ్యాపారంలో రాణించి మరికొందరికి ఆదర్శంగా నిలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా మత్స్య శాఖాధికారి శ్రీపతి, అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి వృద్ధి అధికారి మురళీ కృష్ణ, గాంధారి మండల సమైఖ్య అధ్యక్షురాలు పుష్పరాణి, మహిళా సభ్యురాల్లు, ఎపిఎం, తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రియేంబర్స్ మెంట్ నిధుల విడుదలపై

# ఈ నెల 8న ఇందిరాపార్క్ చౌక్ లో ధర్నా

**- బీసీ విద్యార్థుల సమర శంఖారావం- గోడ పత్రికలను విద్యార్థులతో ఆవిష్కరిస్తున్న వరంగల్ జిల్లా నాయకులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్**



నర్సంపేట జనవరి 6( తెలంగాణ పత్రిక ప్రతినిధి) హైదరాబాద్ లోని ఇందిరాపార్కు ధర్నాచౌక్ వద్ద ఈనెల 8న బీసీ విద్యార్థుల సమర శంకరావం సభ గోడ పత్రికలను బీసీ సంక్షేమ సంఘం పట్టణ కార్యదర్శి గాండ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం రోజున నర్సంపేట పట్టణంలో నిర్వహించిన కార్యక్రమానికి బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ హాజరై విద్యార్థుల సమక్షంలో గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల ఫీజుమెంట్ ఫీజు రియేంబర్స్ మెంట్ బకాయిల విడుదల కోసం బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఇచ్చిన పిలుపుమేరకు నర్సంపేట పట్టణంలో విద్యార్థుల సమక్షంలో బీసీ విద్యార్థుల సమర శంఖారావం గోడ పత్రికలను ఆవిష్కరించడం జరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గత నాలుగు సంవత్సరాల నుండి ఇంటర్, డిగ్రీ, ఇంజనీరింగ్, వృత్తి విద్యా కోర్సులు చేస్తున్న 12 లక్షల మంది విద్యార్థిని విద్యార్థులకు ఫీజు రియేంబర్స్ మెంట్ స్కాలర్షిప్పులు విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల ఫీజుల బకాయిలు ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో విద్యార్థులు వార్షిక పరీక్షలు రాయలేక పోతున్నారని అంతేకాకుండా కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లు కళాశాలల యాజమాన్యం విద్యార్థులను ఫీజులు కడితేనే సర్టిఫికెట్లు ఇవ్వడం జరుగుతుందని వేధిస్తుండడంతో విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో బి ఆర్ ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో మూడు సంవత్సరాల పాటు విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేయకుండా విద్యార్థులను గోస పెట్టిందని బిఆర్ ఎస్ పార్టీ ప్రభుత్వాన్ని గద్దె దించి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి గెలిపించుకుంటే అధికారంలోకి వచ్చి ఏడాది కాలం గడిచిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే ధోరణి వ్యవహరిస్తూ పేద విద్యార్థులకు ఫీజు రియేంబర్స్ మెంట్ ఇవ్వకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతూ ఉన్నత విద్యకు దూరమవుతున్నారని అన్నారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం విద్యార్థుల బకాయిలు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ చెప్పినట్లు విద్యార్థుల బకాయిలు 4 వేల కోట్ల రూపాయలు విడుదల చేయాలని అదేవిధంగా బీసీ విద్యార్థుల మొత్తం ఫీజులు ప్రభుత్వమే భరించి విద్యా వైద్యాన్ని జాతీయం చేయడంతో పాటు ప్రైవేటు యూనివర్సిటీలలో సామాజిక రేషన్లు అమలు చేయాలని ప్రభుత్వానికి మరొక్కసారి గుర్తు చేయడం జరుగుతుందని డ్యాగల శ్రీనివాస్ తెలిపారు. ఉచిత విద్య రాజ్యాంగం కల్పించిన హక్కు ఫీజు రియంబర్స్మెంట్ బడుగు విద్యార్థుల హక్కు విద్యార్థి యువతరం మేలుకో ఫీజుల బకాయిలు ఇచ్చేవరకు పూర్తి ఫీజులు అమలు చేసే వరకు కాంగ్రెస్ సర్కార్ పై సమరభేరి మోగిద్దాం అనే నినాదంతో ఈనెల 8వ తేదీన చలో హైదరాబాద్ బీసీ విద్యార్థుల సమర శంఖారావం సభను జాతీయ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ఆదేశాల మేరకు వరంగల్ ఉమ్మడి జిల్లాతో పాటు నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా విద్యార్థులు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని డ్యాగల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు బొనగాని రవీందర్, మండల కార్యదర్శి బేతి భాస్కర్, పట్టణ కార్యదర్శి గాండ్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు మద్దెల శ్యాం కుమార్ యాదవ్, పట్టణ యూత్ కార్యదర్శి గోపగాని నాగరాజు, గుంటుక రాజ్ కుమార్, తరిగొప్పుల ప్రవీణ్ ప్రవీణ్, దాడి మధు, శివరాత్రి శ్రీనివాస్, నాగపురి రవీందర్ లతోపాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రయాణికులకు రోడ్డు భద్రతపై

# అవగాహన కోడిపల్లి ఎస్సై రంజిత్ రెడ్డి




నర్సాపూర్ ప్రతినిధి జనవరి:06( తెలంగాణ దినపత్రిక ) మెదక్ జిల్లా కౌడిపల్లి పోలీస్ స్టేషన్ ముందు స్థానిక ఎస్ఐ రంజిత్ రెడ్డి, ఆధ్వర్యంలో జనవరి 1, 2025 నుండి జనవరి 31, 2025 వరకు జరగనున్న రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా ట్రాఫిక్ రూల్స్ వారోత్సవాల్లో భాగంగా వాహ నదారులకు, అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్సై రంజిత్ రెడ్డి మాట్లాడుతూ... వాహనదారులు వాహనాలు నడిపేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వాహనదారులకు అవగాహన నిర్వహించడం జరిగింది. ప్రతి ఒక్కరూ రోడ్డు నియమ నిబంధనలను పాటించాలని, ప్రజలను రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత మనదేనని అన్నారు. వాహనాలు నడిపేటప్పుడు వాహనానికి సంబంధించిన పత్రాలు ఆర్ సి, లైసెన్స్, ఇన్సూరెన్స్, పొల్యూషన్, వాహనాలకు సంబంధించిన అన్ని రకాల పత్రాలయు వాహనాల టూల్ బాక్స్ లోభద్రపరుచుకోవాలని. అలాగే రోడ్ల పైన వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ రూల్స్ తప్పక పాటించాలని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారికి కఠిన చర్యలు తప్పవని అన్నారు. సరదా కోసం మైనర్ బాల బాలికలకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కఠిన చర్యలు తప్పవని అన్నారు. 6 ప్రధాన రహదారులపై నిత్యం జరుగుతున్న యాక్సిడెంట్లు జరగకుండా అరికట్టేందుకు వాహనదారులకు పూర్తిగా వివరించారు. రాంగ్ రూట్లో వెళ్లే వారికి, వాహనానికి సంబంధించిన సరైన పత్రాలు లేకుండా వాహనాలు నడిపే వారు,
డ్రంక్ అండ్ డ్రైవ్ చేసి వాహనాలు నడిపేవారు, పోలీసులకు దొరికితే వారిపై కఠిన చర్యలు తప్పవని అన్నారు. ప్రతి ఒక్క వాహనదారులు పోలీసులకు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై రంజిత్ రెడ్డి, తో పాటు ఎస్ఐ విట్టల్, కానిస్టేబుల్ రాకేష్, శ్రీకాంత్, హొంగార్డు శంకర్, లింగేష్,తదితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జనవరి 06 (తెలంగాణ పత్రిక):ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి సత్వరమే పరిష్కారానికి చర్యలు తీసుకోని రిపోర్ట్ ను కలెక్టర్ కార్యాలయంలో అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి వివిధ సమస్యల గురించి జిల్లా అదనపు కలెక్టర్ వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించి అట్టి నివేదికను కలెక్టర్ కార్యాలయంలో అందజేయాలని జిల్లా అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో పరిష్కారం కోసం విచ్చేసిన ప్రజల నుండి మొత్తం 96 దరఖాస్తులు తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగ రాజమ్మ, కలెక్టరేట్ ఏఓ అబ్దుల్ రహమాన్ మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 06ఎన్నికల్లో ఇచ్చిన రైతు భరోసా హామీ మేరకు రైతులకు 12000 రూపాయలు రైతు భరోసా,భూమిలేని పేదలకు 12000 రూపాయలు,ఇందిరమ్మ ఇండ్ల మంజూరు,రేషన్ కార్డుల మంజూరు ఈనెల 26 తేదీన చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన సందర్భంగా నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కేశ వేణు ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి,రత్నాకర్,జావేద్ అక్రమ్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్ గౌడ్,సేవాదళ్ సంతోష్,బొబ్బిలి రామకృష్ణ,ఈసా,అబ్దుల్ అజీజ్,అపర్ణ మరియు తదితరులు పాల్గొన్నారు.

## హార్ట్ ఎటాక్‌తో యువతి మృతి



తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోకవర్గ ఇన్చార్జి జనవరి 06 హుజూర్ నగర్ మున్సిపల్ పరిధి లోని 10 వార్డ్ కు చెందిన చికాకోళ్ళ సాత్విక (19) అనే యువతి సోమవారం షుగర్ లెవెల్స్ పెరిగి ఆ ప్రభావంతో హార్ట్, బ్రెయిన్ స్ట్రోక్ తో మృతి చెందారు. సాత్విక తండ్రి శ్రీనివాసాచారి తెలిపిన వివరాల మేరకు సాత్విక హైద్రాబాద్ నిజాం కళాశాలలో డిగ్రీ సెకండ్ ఇయర్ చూదువుతుందని, గత శనివారం ఫీవర్ వచ్చి బాగా నీరసం తోహుజూర్ నగర్ లో ఒక ప్రవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. ఒకరోజు వైద్యం చేసిన ఏ మాత్రం మార్పు లేకపోవడం తో హైద్రాబాద్ కు తరలించారు. అక్కడ వైద్య పరీక్షలు చేసిన వైద్యులు బాడిలో షుగర్ లెవెల్స్ 700 వరకు పెరిగాయని రిపోర్ట్ లో తేల్చారు. షుగర్ లెవెల్స్ పెరగడం ఆ ప్రభావం హార్ట్, కిడ్నీస్ పై పడటంతో చికిత్స పొందుతూ సాత్విక మృతి చెందారు.చిన్న వయసులోనే సాత్విక మృతి ఆ కుటుంబం లో తీవ్ర విషాదం నింపింది. ఒక ప్రవైట్ టీచర్ గా పనిచేస్తున్న శ్రీనివాసాచారి కూతురు సాత్విక అర్ధాంతరంగా మృతి చెందటం పట్ల సానుభూతి తెలిపి నివాళులు అర్పించారు. ఇట్టి కార్యక్రమం లో 10వార్డ్ కౌన్సిలర్ గుండా ఫణికుమారీ రాంరెడ్డి, జక్కుల నాగేశ్వరరావు, చిట్యాలఅమర్నాథ్ రెడ్డి, భాచిమంచి చంద్రం,దుగ్గి బ్రహ్మం, తాటి శేఖర్ రెడ్డి, పశ్య కోటిరెడ్డి, ధూళిపాళ శ్రీనివాస్, అరవింద్ రెడ్డి, ప్రవైట్ ఉపాధ్యాయ సంఘం నాయకులు నివాళులు అర్పించారు.

## గృహ నిర్మాణ శాఖ పై సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు దొంతి మాధవరెడ్డి




నర్సంపేట జనవరి 6( తెలంగాణ పత్రిక ప్రతినిధి)హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో హనుమకొండ,వరంగల్ జిల్లాలకు సంబంధించి గృహ నిర్మాణ శాఖ పై ఆ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అధ్యక్షతన నిర్వహించిన సమీక్ష సమావేశానికి మంత్రివర్యులు కొండా సురేఖ,పొన్నం ప్రభాకర్, ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు దొంతి మాధవరెడ్డి నాయిని రాజేందర్ రెడ్డి,రేవూరి ప్రకాష్ రెడ్డి,హనుమండ్లయశస్విని ఝాన్సీ రెడ్డి,కేఆర్ నాగరాజు పాల్గొన్నారు....ఈ కార్యక్రమంలో వరంగల్ మేయర్ గుండు సుధారాణి ,రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య ,,వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు , ఎర్రబెల్లి స్వర్ణ, మరియుజిల్లా కలెక్టర్ లు, పి.ప్రావీణ్య ,శ్రీమతి సత్యశారద అధికారులు,తదితరులు పాల్గొన్నారు...

## నర్సాపూర్ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో శవయాత్ర

నర్సాపూర్ ప్రతినిధి జనవరి:( తెలంగాణ దినపత్రిక )మెదక్ జిల్లా నర్సాపూరార్ కేంద్రంలో రైతుభరోసా పేరిట సీఎం రేవంత్ రెడ్డి అన్నదాతలకు చేసిన దగాపై నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునితాలక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నర్సాపూర్ చౌరస్తా లో బీఆర్ఎస్ శ్రేణులతో నిరసన చేయడం జరిగింది.ఏటా రూ.15 వేలు రైతు భరోసా ఇస్తామని ఏడాది పాటు ఊరించి ఊరించి చివరికి 12 వేలే ఇస్తామని ఉసురు తీసిన ముఖ్యమంత్రి మోసానికి నిరసనగా రైతు డిక్లరేషన్ కాపీకి, గ్యారెంటీ కార్డులకు గొయ్యి తీసి బొందపెట్టే కార్యక్రమంలో ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి తో పాటుగా బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు నియోజకవర్గ స్థాయి ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

**- రెండవ పిఆర్సీలో మున్సిపల్ కార్మికుల బేసిక్ సాలరీ పెంచాలి - కనీస వేతనం రూ.26 వేల వేతనాన్ని వెంటనే అమలు చేయాలి.- తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ - ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చొప్పరి రవికుమార్ డిమాండ్.**

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జనవరి 06 ?(తెలంగాణ పత్రిక):మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ.26వేల చెల్లించాలినీ తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చొప్పరి రవికుమార్ డిమాండ్ సోమవారం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం కలెక్టరేట్ ఏఓ రెహమాన్ కి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు, కార్మికులకు పిఆర్సిలలో నిర్ణయించిన బేసిక్-పేని కనీస వేతనంగా చెల్లిస్తున్న అనవాయితీ ఉందన్నారు. గత ప్రభుత్వం జీవో నెం. 60 ప్రకటించినప్పటికీ జీఓలో పేర్కొన్న కేటగిరీల వారీ వేతనాలను మున్సిపల్ కార్మికులకు చెల్లించలేదని అన్నారు. దీంతో 11వ పిఆర్సి నిర్ణయించిన మినిమమ్ బేసిక్ రూ.19,000 లు, రూ.22,900 లు, రూ.31,040 లను చొప్పున కేటగిరీల వారి వేతనాలు మున్సిపల్ కార్మికులకు అమలు కాలేదని అన్నారు. అనేక మున్సిపల్ కార్పొరేషన్లు మరియు మున్సిపాల్టీలలో 8 గంటల పని దినాలను అమలు చేయకుండా కార్మికులతో 12 గంటల పాటు పని చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇది సరైనది కాదని, పని భారాన్ని తగ్గించి... 8 గంటల పనిదినాలను




అమలు చేయాలని... డైలీ వేజ్ కార్మికులకు 60 జీవో ప్రకారం వేతనాలు ఇవ్వాల్సి ఉండగా రాష్ట్ర ప్రభుత్వం నుండి పర్మిషన్ లేదని వారికి కేవలం 12 వేల రూపాయలు మాత్రమే ఇవ్వడం సరికాదన్నారు. ఇప్పటికైనా వారికి గ్రూపులు ఏర్పాటు చేసి సిడిఎంఏ ఆఫీసు నుండి పర్మిషన్ ఇచ్చి జీతాలు పెంచి ఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కార్మికులను పర్మినెంట్ చేసి జీతాలు పెంచకపోతే రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు గుర్రం నరసింహులు, దొబ్బుట రాజయ్య, వినోద, నరసింహులు,సిద్ధులు, యాదయ్య, బాలయ్య, రాజు, రవి, విమల, విజయ, కవిత, నరసవ్వ, బాలవ్వ, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రవ్యాప్త రైతు నిరసన

**- తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చేసిన ద్రోహాన్ని ఎండగడుతూ**

**- రైతు నిరసనలో భాగంగా నెక్కొండ మండల కేంద్రంలో**

నర్సంపేట జనవరి 6( తెలంగాణ పత్రిక ప్రతినిధి) తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చేసిన ద్రోహాన్ని ఎండగడుతూ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రవ్యాప్త రైతు నిరసనలో భాగంగా నెక్కొండ మండల కేంద్రంలో పాల్గొన్నా నర్సంపేట నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి . ఈ సందర్భంగా మాట్లాడుతూ... పండగల ఉండే వ్యవసాయాన్ని నేను వారిని అడగాలని హనుమకొండ జిల్లాలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ పెట్టడం జరిగింది. ఈ విషయం పై మాట్లాడిన వెంటనే వందల మంది పోలీసులతో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని చుట్టుముట్టి మమ్మల్ని నిర్బంధించడం జరిగింది. ఈరోజు తీసుకుంటే పదివేలు కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే 15000 ఇస్తానని ఓట్లు




కష్టంలోకి నెడుతూ రైతులకు ఆశ చూపుతూ ఆర్థికంగా దెబ్బతీయడానికి కుట్ర చేస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం. మే 6 2022 సంవత్సరం నాడు రైతు డిక్లరేషన్ పేరుమీద రాహుల్ గాంధీని సోనియా గాంధీ ని మరియు ప్రియాంక గాంధీని ఈనాటి ముఖ్యమంత్రి హోదాలో ఉన్న ఆనాటి పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి , వరంగల్లోని ఆర్ట్స్ కాలేజీ మైదానంలో రైతు డిక్లరేషన్ పెట్టి రైతులకు ప్రతి ఎకరాకు రెండు పంటలకు గాను 15 వేల రూపాయలు సంవత్సరానికి ఇస్తానని చెప్పి ఓట్లు వేయించుకొని గద్దెనెక్కి నేడు సంవత్సరానికి 12,000 రూపాయలు మాత్రమే ఇస్తానని రైతులను మోసం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం.ఈ మోసాన్ని బిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తూ నేడు రైతు నిరసనచేపట్టడం జరిగింది.నిన్న తెలంగాణ ఉపముఖ్యమంత్రి వర్యులు వరంగల్ కి వస్తే ఈ విషయమై వేయించుకొని గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు తప్పించుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. నర్సంపేట నియోజకవర్గం లో ఎమ్మెల్యేగా గెలిచిన మాధవ రెడ్డి కాంగ్రెస్ వస్తేనే మార్పు వస్తుంది కాంగ్రెస్ వస్తేనే రైతు బంధు 15000 వస్తుందని చెప్పి గద్దెనెక్కి ఇప్పుడు రైతులకు కనబడకుండా తప్పించుకుని తిరుగుతున్నాడు. ఉపాధి హామీ గైడ్లైన్స్ ద్వారా ఐదు ఎకరాల వరకు భూమి ఉన్న ప్రతి రైతుకు జాబ్ కార్డును ఇష్యూ చేసింది కేంద్ర ప్రభుత్వం. జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్క రైతుకు 12 వేల రూపాయలు సంవత్సరానికి ఇవ్వాలి అదే విధంగా ఎలక్షన్స్ ముందు ఒప్పుకున్న ప్రకారం రైతు భరోసా 15 వేల రూపాయలు రెండు పంటలగాను ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాము. ఇచ్చిన మాట ప్రకారం రైతు భరోసా ఇవ్వకపోతే ప్రజాప్రతిని ధులందరూ హైదరాబాద్ కె పరిమితం కావలసి వస్తుంది.

# 47 ప్రాజెక్టులు.. రూ.934.35 కోట్లు

కరీంనగర్:దేశవ్యాప్తంగా వంద నగరాలను అత్యాధునికంగా అభివృద్ధి చేసే లక్ష్యంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన కరీంనగర్ స్మార్ట్‌సిటీ మిషన్ పనులు తుది దశలో నత్తనడకన సాగుతున్నాయి. ఈ ఏడాది జూన్ 30తో గడువు ముగియగా.. కేంద్ర పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వచ్చే ఏడాది మార్చి నెలాఖరు వరకు మరోసారి గడువు పెంచింది. ప్రారంభించిన పనులు, మిగిలిన పెండింగ్ పనులు పూర్తి చేసుకునే వీలు కలిగింది. రోడ్లు, డ్రైనేజీలు, ఫుట్‌పాత్‌లు, పార్కులు, అంబేద్కర్ స్టేడియంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్, వీధి దీపాలు, కూడళ్లు, సీసీ కెమెరాలు, ట్రాఫిక్ సిగ్నల్స్, స్మార్ట్ క్లాసులు, కమాండ్ కంట్రోల్, డిజిటల్ తెరలు, ఉచిత వైఫై తదితర పనులు అందుబాటులోకి వచ్చాయి. మిగతా ప్రాజెక్టులు కొనసాగుతుండగా.. ఎప్పటిలోగా ఇవి పూర్తవుతాయనే విషయాన్ని మాత్రం అధికారులు సైతం చెప్పలేకపోతున్నారు. కరీంనగర్ స్మార్ట్‌సిటీ పరిధిలో అయిదేళ్లలో నిర్దేశించిన పనులన్నీ పూర్తి కావాల్సి ఉంటుంది. మొత్తం 47 ప్రాజెక్టులను ఎంపిక చేసుకోగా రూ.934.35 కోట్లు కేటాయించారు. ఇందులో 25 ప్రాజెక్టులను రూ.647.66 కోట్లతో పూర్తి చేశారు. మిగతా 20 ప్రాజెక్టులను రూ.259.69 కోట్లతో చేపడుతున్నారు. రూ.27 కోట్లలో మిగతా రెండు ప్రాజెక్టుల్లో భాగంగా మున్సిపల్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌కు టెండర్ పిలవాల్సి ఉంది. బాలసదనం భవన నిర్మాణానికి రీ టెండర్ నిర్వహించాల్సి ఉంది. పనులు వేగంగా జరిగేలా పర్యవేక్షణ చేస్తామని ఇంజినీరింగ్ అధికారులు తెలిపారు. వరద కాలువ నిర్మాణ సమయంలో పనులు కొన్ని చోట్ల వదిలేశారు. శ్రీనగర్‌కాలనీ నుంచి గోదాంగడ్డ ఎస్‌బీహెచ్ ఫంక్షన్‌హాల్ వరకు వరదకాలువ నిర్మించాల్సి ఉండగా 400 మీటర్లు



ఆపేశారు. పది మీటర్ల వెడల్పు, ఎనిమిది మీటర్ల లోతులో ఉండటంతో నిలిపి వేసిన చోట నుంచి వరదనీరు వెనక్కి మళ్లీ ఇళ్లలోకి వస్తోంది. కట్టరాంపూర్‌లో ద్యాంకు వెళ్లే దారిలో రెండేళ్ల క్రితం డ్రైనేజీ కోసం తవ్వి వదిలేశారు. బెడ్, సలాక అల్లీ వదిలేయడంతో నీరంతా ఒక ఇంటి దగ్గర నిలిచి ప్రమాదకరంగా తయారైంది. గణేశ్‌నగర్ బైపాసు రోడ్డులో మాజీ ఎమ్మెల్సీ ఇంటికి ఎదురుగా వరద కాలువ ఆపేశారు. కొంతదూరం పనులు చేయకపోవడంతో పాత గోడ కూలుతోంది. కశ్మీర్‌గడ్డ సమీకృత మార్కెట్ పనులు మొదటి దశలో ఉన్నాయి. కందకం తవ్వి వదిలేశారు. టవర్ సర్కిల్‌లో ఆధునికీకరణ పనులు కొనసా..గుతున్నాయి. ఇంతకంటే అధ్వానమైన పనులు ఎక్కడా జరగలేదని స్థానికులు విమర్శలు గుప్పిస్తున్నారు. లైటింగ్స్ కోసం తవ్వుతున్నారు.. పూడ్చుతున్నారు.

# రూ.5 భోజనం మాకూ కావాలి

సిరిసిల్ల: మారుమూల గ్రామాల నుంచి నగరాలు, పట్టణాలకు సామాన్య ప్రజలు నిత్యం వివిధ పనుల నిమిత్తం వస్తుంటారు. స్కాన్ వారి సహకారంతో 'అన్నపూర్ణ' క్యాంటీన్‌లను ఏర్పాటు చేశారు. ఇవి ఉమ్మడి జిల్లాలో కరీంనగర్, సిరిసిల్ల, వేములవాడల్లో మాత్రమే ఉన్నాయి. పెద్దపల్లి, జగిత్యాల జిల్లాల్లో లేవు. కొన్ని జిల్లాలకే పరిమితమైన ఈ చౌక భోజన సేవలను మరిన్ని జిల్లాలకు విస్తరించేందుకు ప్రభుత్వం చొరవ చూపాల్సిన అవసరం ఉంది. రోజూ సగటున 2వేల మందికి రైతులు, చిరువ్యాపారులు, మహిళలు, వృద్ధులు, యువత, విద్యార్థులు వారి అవసరాలకు అనుగుణంగా రాకపోకలు సాగిస్తుంటారు. సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్లకు.. ప్రస్తుత పోటీ పరీక్షల నేపథ్యంలో నిరుద్యోగులు గ్రంథాలయా లకు వస్తుంటారు. వీరందరికి మధ్యాహ్నం వేళ చౌక ధరలో మంచి భోజనం అందించే రూ.5 భోజన కేంద్రాలు ఉండటం లేదు.

చాలామంది చాయ్, సమోసాలతో కడుపు నింపుకొంటున్నారు. హోటళ్లలో భోజనం చేస్తే కనీసం రూ.100 కావడంతో నిరుపేదలకు భారమవుతోంది. రాష్ట్రంలోనిపలు పట్టణాల్లో గత ప్రభుత్వ హయాంలోఇస్కాన్ వారి సహకారంతో 'అన్నపూర్ణ' క్యాంటీన్‌లను ఏర్పాటు చేశారు. ఇవి ఉమ్మడి జిల్లాలో కరీంనగర్, సిరిసిల్ల, వేములవాడల్లో మాత్రమే ఉన్నాయి.



పెద్దపల్లి, జగిత్యాల జిల్లాల్లో లేవు. కొన్ని జిల్లాలకే పరిమితమైన ఈ చౌక భోజన సేవలను మరిన్ని జిల్లాలకు విస్తరించేందుకు ప్రభుత్వం చొరవ చూపాల్సిన అవసరం ఉంది. రోజూ సగటున 2వేల మందికి ఉమ్మడి జిల్లాలో అన్నపూర్ణ క్యాం టీన్ ద్వారా భోజనం అందుతుంది. విద్యార్థులు వారి అవసరాలకు అనుగుణంగా రాకపోకలు సాగిస్తుంటారు. సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్లకు.. ప్రస్తుత పోటీ పరీక్షల నేపథ్యంలో నిరుద్యోగులు గ్రంథాలయా లకు వస్తుంటారు.

## ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ని కలిసిన జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొరివి పరమేష్,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్



నర్సంపేట జనవరి 6( తెలంగాణ పత్రిక ప్రతినిధి)నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డిని హన్మకొండలోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కోరివి పరమేష్ పటేల్, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తు మ్మలపెల్లి సందీప్ .ఈ కార్యక్రమంలో మాజీ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వేముల ఇంద్రదేవ్, నల్లబెల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పూరషోత్తం సురేష్, పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి జన్ను మురళీ, పట్టణ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మేడబోయిన కుమార్, మైదం రాకేష్, కమల్, రాజు, ఇస్మాయిల్, సందీప్, పాల్గొన్నారు..

## ఎస్.ఎస్.ఏ ఉద్యోగస్తుల సమస్యలను సత్వరం పరిష్కరించాలి



సిద్దిపేట, జనవరి06(తెలంగాణ పత్రిక):సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగస్తులు నెల రోజులుగా వారి సమస్యల పరిష్కారంకు సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట చేస్తున్న సమ్మెకు సోమవారం పి.డి.ఎస్.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగస్తులను క్రమబద్ధీకరించాలని, వారికి సమాన పనికి సమాన వేతనం,పే స్కేల్, జీవిత , ప్రమాద బీమా వర్తింపజేయా లని డిమాండ్ చేశారు.సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగస్తులు చేస్తున్న న్యాయమైన డిమాండ్లను పి.డి.ఎస్.యు బలపరుస్తుందన్నారు.ఈకార్యక్రమంలో పీడీఎస్ యు సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి గ్యార గణేష్, జిల్లా సహాయ కార్యదర్శి ఆనంద్, జిల్లా నాయకులు శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పల్లెకు బస్సు సౌకర్యాన్ని కల్పించాలి: సీపీఐ(ఎం)




అచ్చంపేట:కాంగ్రెస్ ప్రభుత్వం సరిపోను ఆర్టీసీ బస్సులను కల్పించాలని సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి మల్లేష్ డిమాండ్ చేశారు. ఆదివారం భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో అచ్చంపేట ఆర్టీసీ బస్టాండులో జెండాలు పట్టుకొని నిరసన చేశారు. సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం సోనియా గాంధీ పుట్టినరోజు నవంబర్ 9న రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించినారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు అన్ని డిపోలలో సరిపోయినన్ని బస్సులు లేక మహిళలు, పురుషులు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు.

బస్సులలో అందరూ నిలబడి పోవాల్సినటువంటి పరిస్థితి దాపురించిందన్నారు. డిపోలో ఉన్న 70,80 బస్సులు సరిపోవడం లేదు. ఏ బస్టాండులో చూసినా ప్రజలు బస్టాండు ఆవరణలో కిటకిటలాడుతున్న దృశ్యాన్ని చూస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రజల అవసరాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి డిపోలో బస్సుల సంఖ్యను పెంచాలని కోరారు. బస్సుల సంఖ్యను పెంచకపోతే సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో బస్సు భవన్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఐద్వా మహిళా సంఘం నాయకురాలు ఏ నిర్మల, కే రజిత, సైదమ్మ పార్వతమ్మ ,శివ లీల,సరస్వతి, ప్రయాణికులు పర్వతాలు, రజిత,ఉన్నారు.

## యువ క్రీడాకారుల్లో నైపుణ్యాలను వెలికితీయాలి



పాల్వంచ: జిల్లాలోని వివిధ క్రీడల్లో పాల్గొంటున్న యువ క్రీడాకారుల్లో నైపుణ్యాలు వెలికి తీయాలని ఐటీడీఏ పీవో రాహుల్ సూచించారు. వారిలోని ప్రతిభ పాటవాలను గుర్తించి వారికి నచ్చిన క్రీడల్లో ప్రోత్సాహించాలని ఆకాంక్షించారు. వారు జాతీయస్థాయి క్రీడల్లో పాల్గొని పతకాలు సాధించే విధంగా తోడ్పాటు అందించాలని సూచించారు. జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో పాల్వంచ మినీ స్టేడియంలో నిర్వహించిన అథ్లెటిక్స్, ఆర్చరీ క్రీడా పోటలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ.. ఈ నెల 29న ఒలింపిక్ హాకీ క్రీడాకారుడు, మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా ఈ క్రీడలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ క్రీడల్లో పాల్గొనే యువకులు మేజర్ ధ్యాన్‌చంద్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు, యువకులు చదువుతోపాటు వారు కోరుకున్న క్రీడలపైనా ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతిరోజూ సాధన చేస్తూ లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓడిపోయినంత మాత్రాన నిరుత్సాహ పడవద్దని, మరోసారి గెలవడానికి ప్రయత్నించాలని పేర్కొన్నారు.